ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 283, పేజీలు : 10+6 వెల : 8.00

ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ వ్యాప్తి

52 మంది ఓటర్ల కోసం ఎత్తైన పోలింగ్ కేంద్రం 5లో

# కేంద్రంతో మా బంధం రాజకీయాలకు అతీతం

## రాష్ట్ర ప్రయోజనాలే మా అజెండా

## విభజన హామీలు అమలు చేయాలని ప్రధాని మోడీని కోరిన సిఎం జగన్




శనివారం విశాఖ సభలో పిఎం మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం జగన్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విభజన గాయాల నుంచి ఆంధ్రప్రదేశ్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని కేంద్రం సహృదయంతో చేసే ప్రతి సాయం రాష్ట్ర పునర్‌నిర్మాణానికి ఉపయోగపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం విశాఖపట్నం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో అడుగుపెట్టిన ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలుకుతున్నామన్నారు. నేటి సభాస్థలి జనసంద్రాన్ని తలపిస్తోందని, జనకెరటం ఉవ్వెత్తున ఎగిసిపడుతోందన్నారు. కార్తీకపౌర్ణమి వేళ ఎగిసిపడుతున్న కెరటాల్లా ఉత్తరాంధ్ర జనం ప్రభంజనంమాదిరిగా కదిలివచ్చిందన్నారు. దాదాపు పదివేల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ≫2





శనివారం ఎయు ఇంజినీరింగ్ కాలేజ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ, హాజరైన అశేష జనసందోహం

# వికాస నగరం విశాఖి

## నాటి నుంచి నేటి దాకా దేశంలో ముఖ్యమైన వాణిజ్య కేంద్రం

## ప్రపంచవ్యాప్తంగా ప్రతిభను చాటుతున్న ఆంధ్రప్రజలు

## విశాఖసభలో ప్రధాని మోడీ

## రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** విశాఖపట్నం దేశానికే విశేష నగరమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొనిడాయారు. విశాఖ ఓడరేవు చారిత్రకమైందని, ఇక్కడి నుంచి రోమ్ వరకూ వ్యాపారం జరిగేదని వివరించారు. ఆరోజు నుంచి ఈనాటి వరకూ విశాఖపట్నం ప్రముఖ వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతోందన్నారు. రెండు రోజుల విశాఖ పర్యటనలో భాగంగా ప్రధాని శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. ప్రియమైన సోదరీ సోదరులారా..నమస్కారం అంటూ ప్రసంగించారు. కొన్ని నెలలక్రితం విప్లవయోధుడు అల్లూరి సీతా రామరాజు జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగిందని, దేశంలోనే విశాఖనగరానికి ఒక విశిష్ట గుర్తింపు ఉందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రా ప్రజలు తమప్రతిభను చాటుతున్నారని ప్రధాని కొనియాడారు.

> ప్రియమైన సోదరీ, సోదరులారా! అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని
>
> ప్రాచీన కాలం నుంచి విశాఖ పోర్టుకు ఘన చరిత్ర ఉందన్న మోడీ

ఏపీలోని విశాఖకు ఈరోజు మరపురాని రోజు. భారత్‌కు విశాఖ ప్రత్యేకమైన నగరం. ప్రాచీన భారతంలో విశాఖ ప్రముఖ ఓడరేవు, వ్యాపార కేంద్రంగా విశాఖ విరాజిల్లింది. ప్రాచీన కాలం నుంచి విశాఖ పోర్టుకు ఘనచరిత్ర ఉంది.ఎన్నో ఏళ్ళుగా ప్రముఖ వ్యాపార కేంద్రంగా విశాఖ విరాజిల్లుతోంది. వెయ్యేళ్ళక్రితమే పశ్చిమాసియా, రోమ్‌కు విశాఖ నుంచి వ్యాపారం జరిగేది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, విశాఖ మాజీ ఎంపి కంభంపాటి హరిబాబులు నన్ను కలిసినప్పుడల్లా ఏపీ అభివృద్ధి గురించే అడిగేవారు అన్నారు. వికసించిన భారత్ అనే అభివృద్ధి మంత్రంతో భారత్ ముందుకెళ్తోందన్నారు. సమ్మిళిత అభివృద్దే తమ ఆలోచన అన్నారు. మౌలిక సదుపాయాలతో ఆధునిక భారత్ ఆవిష్కరిస్తున్నామన్నారు. రైల్వే, పోర్టుల అభివృద్ధి విషయంలో ముందుంటామన్నారు. విశాఖరైల్వేస్టేషన్‌తోపాటు పోర్టును ఆధునీకీక ≫2

# ఇక కొత్త వ్యూహంతో 'కమలం'

## బలీయ శక్తిగా ఎదగడానికి కార్యాచరణ

## కేంద్రపథకాలపై రాష్ట్రంలో విస్తృత ప్రచారం

## ఎపిలోనూ ముందడుగు వేయాలని పార్టీ నేతలకు ప్రధాని సూచన



**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో ప్రధాని నరేంద్రమోడీ విశాఖ రాక అనంతరం రాజకీయ పరిణామాలు చోటు చేసుకోనున్నాయి.భారతీయ జనతా పార్టీ తన వ్యూహరచనను మార్చనున్నది. బిజెపి ఉనికిని ప్రజలల్లో గట్టిగా తీసుకుని వెళ్ళేదిశలో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం వ్యవహరించనున్నది. ఇకపై అధిష్టానంతో కూలంకషంగా చర్చించిన తరువాతనే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు విధానాలపై ప్రకటనలు చేయ నున్నారు.కేంద్ర ప్రభుత్వం ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కేటాయించిన నిధులు, అందిస్తున్న సహకారాన్ని ప్రజల్లో వివరించే దిశలో పార్టీ రాష్ట్ర నాయకత్వం,ప్రజా ప్రతినిధులు కలిసి సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు. రెండు రోజుల పాటు విశాఖ వచ్చిన సందర్భంలో ప్రధాని మోడీ నిన్న పార్టీ కోర్ కమిటీతో మాట్లాడారు. అనేకాంశాలపై ఆరా తీసారు.ఈ సందర్భంలో ఆయన కేవలం ప్రకటనలకు,హెచ్చరికలకు పరిమితం కాకుండా ఏపీలో అధికారంలో ఉన్న ప్రభుత్వ విధానాలు, వివిధ కేంద్ర పథకాల అమలులో వైఫల్యాలపై సమగ్ర సమాచారాన్ని తీసుకోవాలని ఆదేశించా రన్నారు. ఏపీ నుంచి పార్టీ నేతలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తున్నా అనుకూన్న ఫలితాలను ఎందుకు సాధించడం లేదని ప్రశ్నించారు.పార్టీ కంటూ ప్రత్యేక అస్తిత్వం అవసరమన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ,కర్నాటకల్లో పార్టీ అజేయమైన శక్తిగా ఎదుగుతున్నా ఎందుకు ఆంధ్రలో వెనుకబడుతున్నామో ఆలోచించాలన్నారు.పార్టీని అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలక స్థాయి నుంచి అన్ని సంక్షేమ కార్యక్రమాల అమలు వరకు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. యువకుల్లో, గ్రామీణ స్థాయిలో బలీయంగా రాష్ట్రంలో నిలపాలన్నారు.ఇందుకు తగినట్లు వ్యూహాలుండాలన్నారు.ఆటల పోటీల నుంచి ఉద్యమాల నిర్వహణ వరకు పార్టీ బలీయంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారన్నది వాస్తవమన్నారు. ఈ దశలో వారిలో బిజెపి పట్ల ఆసక్తి పెంచాలని ఆదేశించారు. కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలను ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. పాలనాంశాల్లో వ్యవహారాలను సాకుగా చూపించి పార్టీని బలీయం చేసే దిశలో అలసత్వం తగదన్నారు.మనకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉంది.దేశం మనల్ని నమ్ముతుంది,ఈ పరిస్థితుల్లో ఏపీలో ఎందుకు బలపడమో ఆలోచించాలన్నారు.పోలింగ్ బూత్‌ల దగ్గర నుంచి రాజకీయ అవగాహన ఉండాలన్నారు. పొత్తులు,ఇతర పార్టీలతో కలిసి ప్రయాణించడం వంటి విషయాలకన్నా, ఎంత లోతుగా పార్టీని, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు.ఒకరకంగా రాష్ట్రంలో నాయకుల వ్యవహార సరళీపై మోడీ అసహనం వ్యక్తం చేసారు.దీంతో పార్టీ రాష్ట్రపరిధిలోని నాయకులంతా సంఘటితంగా నూతన వ్యూహంతో రాష్ట్రంలో బలపడేదిశలో ముందడుగులు వేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ జాతీయ స్థాయి పదవుల్లో ఉన్న నేతలు,రాష్ట్ర నాయకత్వం ఇకపై పార్టీని గ్రామీణస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు సిద్ధపడుతుంది. సార్వత్రిక ఎన్నికలలోపుగా భారతీయ జనతాపార్టీని క్షేత్ర స్థాయినుంచి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో ≫2

# ఎంఎండిఆర్ పాలసీలో కొన్ని మార్పులు అవసరం

## నిర్మాణ రంగంలో ఇండియా సిమెంట్స్ కీలకం

## ఐసిఎల్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన

**కర్నూలు, నవంబర్, 12, ప్రభాతవార్త;** లైమ్ స్టోన్ , మైనింగ్ లీజ్‌లకు సంబంధించి కేంద్రం ఎంఎండీఆర్ పాలసీలో స్వల్ప మార్పులు చేపడితే మరింత పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూచించారు. తన సొంత జిల్లా కర్నూలులో మంత్రి బుగ్గన తాత సహ వ్యవస్థాపకులుగా 1956లో ప్రారంభమైన పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్ పరిశ్రమ కోసం ఆనాడు డెన్మార్క్, జర్మనీ నుంచి తెచ్చిన కీమ్ ఖనిజం గురించి ఆయన జ్ఞప్తి చేసుకున్నారు. ఇటీవల ఏపీలో రామ్ కో సిమెంట్ పరిశ్రమ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక విధానమని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ముఖ్యమంత్రి తానే స్వయంగా చెప్పి భరోసానిచ్చిన విధాన్ని మంత్రి ప్రస్తావించారు. ధృఢమైన భరత జాతి 'నిర్మాణం'లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్



ధోనీకి జ్ఞాపికను అందజేస్తున్న రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

కీలకంగా భాగస్వామ్యమైందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వివరించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సిమెంట్ పరిశ్రమ ఐసీఎల్ అని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖలో పర్యటిస్తుండడంవల్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని ఐసీఎల్ ప్లాటినం జూబ్లీ వేడుకల కార్యక్రమంలో మంత్రి పేర్కొన్నారు. శంకర్ లింగ్ అయ్యర్,నారాయణస్వామిల వ్యవస్థాపక అధ్యక్షులుగా 1946లో మొదలైన ఐసీఎల్ ప్రయాణం ≫2

# సాగులో సంస్కరణలు

**విజయవాడ నవంబరు12 , ప్రభాతవార్తప్రతినిధి :** వ్యవసాయరంగంలో కీలకమైన సంస్కరణలను తీసుకుని వచ్చే క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు వినూత్న చర్యలు తీసుకుంటుంది.అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరించాలన్న సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయశాఖ కార్యచరణ ప్రణాళికను చేట్టింది.గ్రామాల్లో ప్రతి రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది.ఈ కమ్యూనిటి హైరింగ్ కేంద్ర వ్యవస్థ ద్వారా ఆధునిక సేద్యపు పద్ధతులు అనుసరణకు వీలుగా అవసరమైన పనిముట్లు,యంత్రాలు రైతులకు అందజేస్తోంది.ఈ కేంద్రాల ద్వారా పంటకోత యంత్రాలను రైతులకు అందజేస్తోంది.ఇప్పటికే రైతులకు 1035 కోత యంత్రాల అందజేత లక్ష్యం కార్యచరణ చేపట్టిన ప్రభుత్వం వీటి సంఖ్యను మరింత పెంచుతుంది ఆర్ధిక వనరుగా వ్యవసాయాన్ని ప్రకటించారు.ఈ రంగాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు.రైతు భరోసా కేం ద్రాల పారదర్శక నిర్వాహణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. రైతుకు సాగు ప్రారంభించిన దగ్గర నుంచి పంట ఉత్పత్తులు వచ్చేంత వరకు ప్రభుత్వం క్రియాశీలక బాధ్యతను తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సూచించారు.పంటకు గిట్టుబాటు ధర లభించకుంటే ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తోందనే నమ్మకం మరింత కలిగించాలన్నారు..తీవ్ర సంక్షోభకర పరిస్థితుల్లో సైతం రైతుకు అన్ని విధాలుగా ప్రభుత్వం భరోసాగా ఉంటుందన్నారు.రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించే దిశలో వారి పంటలను అవసరమైతే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.రైతుల కోసం రూ.మూడు వేల కోట్ల ధరల స్ధిరీకరణ నిధిని, ప్రకృతి విపత్తుల సమయంలో అండగా నిలిచేందుకు వీలుగా రూ.2000కోట్లు నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీలో రైతు భరోసా కేంద్రాలు, ఉద్యానరంగాభివృద్ధి,ఆక్వా డెవలప్‌మెంట్, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ తదిత రంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంతరం అధికార వ్యవసాయ అధికారయంత్రాంగం ద్వారా ≫2

> రైతు భరోసా కేంద్రాలకు అనుబంధంగా హైరింగ్‌సెంటర్లు
>
> రైతుల కోసం రూ.3000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి: సిఎం జగన్



# త్వరలో ఎపికి 'వందేభారత్'

## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్‌లో అనేక మార్పులు వస్తున్నాయని, ఈ 8 ఏళ్ళ రైల్వే రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. శనివారం విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలోని రైళ్లు, ఫ్లాట్‌ఫాంలు, సౌకర్యాల కల్పన మరింత పెరిగిందన్నారు. రూ.446కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్‌ను ప్రపంచస్థాయి సౌకర్యాలతో ≫2

# పోటెత్తిన జనసంద్రం

**ప్రభాతవార్త-విశాఖపట్నం:** నగరంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రధాని మోడీ, సీఎం జగన్ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. బహిరంగ సభలో జనం పోటెత్తారు. విశాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలనే ఉద్దేశంతో.. ఏపీ ప్రభుత్వం జనసమీకరణ చేపట్టింది. కాగా... సభా వేదికపై నుంచి ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు ఏపీ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న వివిధ అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. సీఎం జగన్ మాత్రం రాష్ట్రాభివృద్ధికి అవసరమైన అంశాలను ప్రస్తావించడం ద్వారా.. రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్, ప్రత్యేక హోదా తదితర అంశాలను పిఎం మోడీ దృష్టికి తీసుకొనివచ్చే ప్రయత్నం చేశారు. ఇదిలావుండగా... ఈ సభకు కనివినీ ఎరుగని రీతిలో రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరయ్యారని అంచనా వేస్తున్నారు. విశాఖలో అన్ని దారులూ ఏయూ వైపే అన్నట్లు జనం తరలివచ్చారు. బస్సులు, రైళ్ళు, ప్రత్యేక వాహనాల్లో జనాలను సభకు తరలించారు. మరోవైపు సభకు హాజరయ్యే వాళ్ళకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. సభకు వచ్చిన దగ్గర నుంచి మళ్ళీ తిరిగి వెళ్లే వరకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి దాదాపు లక్షన్నర ఆహారపొట్లాలను పంపిణీచేశారు. మోడీ బహిరంగ సభ ప్రారంభించిన తరువాత కూడా భారీ సంఖ్యలో ప్రజలు ఈ సభలో పాల్గొనేందుకు జనం రావడం విశేషం. మద్దిలపాలెం, వాల్తేరు వైపువెళ్లే అన్ని మార్గాల్లోనూ వాహనాలను దారి మళ్లించగా.. నగరంలోకి ≫2

13-11Pg2exHMNWJQE:Layout 1 11/13/22 12:36 AM Page 1





శనివారం విశాఖసభలో ప్రధాని మోడీతో ముచ్చటిస్తున్న సిఎం జగన్

## కేంద్రంతో మా బంధం రాజకీయాలకు అతీతం

≫ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తు న్నందుకు ప్రధానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అభివృద్ధి, పరిపాలన వికేంద్రీకరణ, పారదర్శకత రాష్ట్రంలో తమ ప్రాధాన్యత అన్నారు. ఇంటింటా ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రతి రూపాయి సద్వినియోగం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మా అనుబంధం రాజకీయాలకు అతీతం అన్నారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరో అజెండా ఉండదు ఉండబోదన్నారు. పెద్ద మనస్సుతో మీరు చూపే ప్రేమ ప్రజలంతా గుర్తు పెట్టుకుంటారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నుంచి రైల్వే జోన్ వరకూ పలు అంశాలపై విజ్ఞప్తి చేశామన్నారు. ఏపీకి సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. పదివేల 747కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. ప్రతి కుటుంబం నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం తరపున మీ సహాయం అందించాలని కోరుతున్నానన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అన్యాయాల్ని గుర్తుంచుకుంటారన్నారు. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా విభజన హామీల్నించి పోలవరం నుంచి ప్రత్యేక హోదా వరకూ విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి రైల్వే జోన్ వరకూ చేసిన అన్ని విజ్ఞప్తుల్ని పరిగణలోకి తీసుకుని పరిష్కరిస్తారని కోరుకుంటున్నామన్నారు. ఈ విజ్ఞప్తుల్ని పెద్దలైన మీరు సహృదయంతో స్వీకరించి పరిష్కరిస్తారని, సదా మీ ఆశీస్సులు అందిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నానని అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

# వికాస నగరం విశాఖ

≫ రిస్తున్నామన్నారు. బహుముఖ రవాణా వ్యవస్థ దిశగా విశాఖ ముందడుగు వేసిందన్నారు. మిషన్ గతిశక్తి కింద ప్రాజెక్టుల్లో వేగం పెంచామన్నారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని, సామాన్యమానవుడి జీవితం మెరుగుపరచడమే మత ప్రధాన లక్ష్యమన్నారు. నేడు ప్రతి దేశం ఏదో ఒక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. సంక్షోభంలో ఉన్న ప్రతి దేశం నేడు భారత్ వైపు చూస్తోందని ఎప్పుడైతే పేదవాళ్ళ శక్తి పెరుగుతుందో, ఆధునిక సాంకేతికత వారికి అందుబాటులోకి వస్తుందో అప్పుడే వికసించిన భారత్ కల సాకారమవుతుం దన్నారు. సముద్ర తీరాలు మన సమృద్ధికి ముఖ్య ద్వారాలుగా మారాయన్నారు. భారత్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య భూమిక పోషిస్తుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనా యుడు, కంభంపాటి హరిబాబుల పేర్లను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్, వైజాగ్‌ల అభివృద్ధికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. ప్రస్తుతం చాలా దేశాలు వెనుకంజలో ఉన్నా యని, ఇటువంటి పరిస్థితుల్లో భారత్ అభివృ ద్ధిని సాధిస్తూ ప్రపంచంలో అగ్రగామిగా ఉందని అన్నారు. వికాస భారత్ దిశగా దూసుకుపోతోందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశమే అందరికీ ఆశావహ దృక్పథాన్ని కలిగిస్తోందని ఆయన చెప్పారు. మేధావులు, నిపుణులు భారత్ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారని ప్రధాని వివరించారు. రైతులకు ఏటా ఆరు వేల కోట్ల రూపాయల సాయం అందిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. వెనుకబడిన జిల్లాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. పేదల కోసం సంక్షేమ పథకాలకు మరింత విస్తృతం చేస్తూ వారిని పూర్తి స్థాయిలో ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అంతరిక్షం నుంచి సముద్రగర్భం వరకు ప్రతి అవకాశాన్ని వెతికి పట్టుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

ప్రతి నిర్ణయం సామాన్యుడి జీవితాన్ని మెరుగుపర్చడం కోసమే అని స్పష్టం చేశారు. దాదాపు రూ.15వేల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో మోదీ ప్రారంభించారు. ప్రసంగానికి ముందు ప్రధాని దాదాపు రూ.15వేల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను వర్చువల్ విధా నంలో శంకుస్థాపన, ప్రారంభించారు. రూ.2658 కోట్లతో 745 కిలోమీటర్ల పొడవైన శ్రీకాకుళం-అంగుల్ నేచురల్ గ్యాస్ పైపులైన్, రూ.3778 కోట్లతో రాయపూర్-విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రహదారి, విశాఖ ఎన్‌హెచ్-516సి పై కాన్వెంట్ జంక్షన్-షీలానగర్ జంక్షన్ వరకూ 6 లైన్లు, రూ. 566 కోట్లతో విశాఖ పోర్టు కనెక్టివిటీ కోసం అదనంగా 4లైన్ల డెడికేటెడ్ పోర్టు రోడ్డు, రూ.152కోట్లతో విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునీకీకరణ, రూ. 460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ-యుఫీల్డ్ ఆన్‌షాన్ సదుపాయాలు జాతికి అంకితం చేశారు.



శనివారం విశాఖ సభ సందర్భంగా ప్రజల మధ్య ఎంపి విజయసాయి రెడ్డి

## ఇక కొత్త వ్యూహంతో 'కమలం'

≫ అత్యంత శక్తివంతంగా రూపొందించేందుకు సిద్ధపడుతుంది. పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపించే ఇతరపార్టీల నేతలను ఆకర్షించేందుకు సన్నద్ధమవుతుంది. ప్రధానితో ఏపీ కోర్ కమిటీ సమావేశం అంశాలపై సోము వీర్రాజు మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రజలకు పార్టీని మరింత చేరువ చేయాలని సూచించినట్లు స్పష్టం చేసారు. పార్టీని ఏ విధంగా విస్తరించాలనే అంశంప దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. మోడీ సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు చెందిన నిధులను గత ప్రభుత్వం, ప్రస్తుతం ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసిన ఏపీ ప్రభుత్వానికి బిజెపి సీనియర్ నేత విష్ణుకుమార్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని, ముఖ్యమంత్రుల అనుబంధం రాజకీయాలకతీతంగా ఉంటుందనే విషయాన్ని సీఎం జగన్ ప్రస్తావించడాన్ని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరంలేదన్నారు. ఈ బంధం రాజకీయాలకతీతంగానే ఉంటుందన్నారు.

## త్వరలో ఎపికి 'వందేభారత్'

≫ ఆధునికీకరిస్తున్నామన్నారు. గత 8 ఉళ్లలో రైల్వే అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. అన్ని రైల్వే స్టేషన్లలో ప్రపంచస్థాయి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 2014కు ముందు ఏపీకి రూ.986 కోట్లే వచ్చాయన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రూ.7032 కోట్లు వచ్చాయన్నారు. మోదీ నాయకత్వంలో వందేభారత్ రైలు కల సాకారమైందన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు కూడా వందేభారత్ రైలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

## పోటెత్తిన జనసంద్రం

≫ భారీ వాహనాలు రాకుండా ఆంక్షలు విధించారు.

**పోటా పోటీగా జన సమీకరణ..** గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోడీ, సీఎం జగన్ సభకు జనాన్ని పోటా పోటీగా తరలించారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడంతో పాటు మోడీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముఖ్యంగా నగరం నుంచి పెద్ద ఎత్తున జనాన్ని తరలించే బాధ్యతను వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులూ తమ భుజాలపై వేసుకున్నారు. నగరంలో ఎక్కడ చూసినా బస్సులు, ఆటోలు, కార్లు, వ్యాన్లు అన్నీ ఏయూ వైపే వెళ్లాయి. జీవీఎంసీ అధికారులు కూడా డ్వాక్రా మహిళలు, ఆర్పీలు, వాలంటీర్లు, ప్రభుత్వ పథక లబ్దిదారులను సభకు పెద్ద ఎత్తున తరలించారు.

## తెలంగాణలో కొత్తగా 47 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్12:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 47 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,779పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 7828 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,03,214మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,369 మంది కోలుకోగా (99.48శాతం) శుక్రవారం 69 మంది కోలుకున్నారు.

## ఎంఎండిఆర్ పాలసీలో కొన్ని మార్పులు అవసరం

≫ నేటికీ విజయవంతంగా కొనసాగడం వారి విజన్ కి నిదర్శనమన్నారు. 1.3 మిలియన్ టన్నులతో మొదలై 6 మిలియన్ టన్నుల సామర్థ్యానికి చేరడం ఎన్.శ్రీనివాసన్ సారథ్యంలోని ఐసీఎల్ గ్రూప్ కృషి, అంకితభావానికి తార్కాణంగా మంత్రి తెలిపారు. టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ గోల్డెన్ జూబిలీ వేడుకల సందర్భంగా రూపొందించిన వాణిజ్య ప్రకటన గురించి మంత్రి బుగ్గన ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జెఎన్ టాటా లండన్ పర్యటించినపుడు బ్రిటీష్ రైల్వే అధ్యక్షుడితో టాటా మాట్లాడిన మాటలతో రూపొందించిన ఆ వాణిజ్య ప్రకటన ప్రత్యేకతను తెలిపారు. శంకర్ సిమెంట్స్, కోరమాండల్ సిమెంట్స్, రాశి సిమెంట్స్ , చెన్నై సూపర్ కింగ్స్, తమిళనాడు ప్రీమియర్ లీగ్ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాసన్ సాధించిన ఘన విజయాలుగా బుగ్గన అభిప్రాయం వ్యక్తం చేశారు. వేస్ట్ హీట్ రికవరీ సిస్టం, విండ్ పవర్ , కోల్ మైన్స్ వంటి రంగాలలోనూ సత్తా చాటుతుందన్నారు. 2047 పారిశ్రామికాభివృద్ధి లక్ష్యంతో ప్రధాని మోదీ నాయకత్వంలో స్వదేశీ ఉత్పత్తి రంగంలో చిరునామాగా నిలిచే లక్ష్యంగా భారత్ అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు.

రానున్న ఐదేళ్ల కాలంలో ప్రపంచంలోని నాలుగు అగ్రదేశాలలో భారత్ ఒకటిగా నిలుస్తుందన్నారు. రూ.లక్ష కోట్లు మౌలిక వసతుల కల్పన కోసం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుండడమే అందుకు నిదర్శనమన్నారు. అంతకుముందు భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనిని ఆర్థిక మంత్రి బుగ్గన మర్యాదపూర్వకంగా కలిశారు. సమయానికి తగు నిర్ణయాలు తీసుకోవడంలో తన శైలి ప్రత్యేకమని మంత్రి బుగ్గన ధోనిని ప్రశంసించారు. 'ఐసీఎల్' 75 సంవత్సరాల ప్రయాణంపై రూపొందించిన వీడియో ప్రత్యేకాకర్షణగా నిలిచింది. కార్యక్రమ ప్రారంభానికి ముందు ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎన్.శ్రీనివాసన్, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి ఎల్.మురుగన్ లతోనూ మంత్రి సమావేశమయ్యారు. చెన్నైలోని కలైవనార్ అరంగం వేదికగా జరిగిన ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ ప్లాటినం జూబిలీ వేడుకలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సహా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక సహాయ శాఖ మంత్రి ఎల్.మురుగన్, తమిళనాడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి తంగం తెన్నెరసు, గోవా ప్రభుత్వ జలవనరుల శాఖ మంత్రి సుభాష్ శిరోత్కర్ ఇండియా, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై, పార్లమెంట్ సభ్యులు, సిమెంట్స్ లిమిటెడ్ రూప గురునాథ్ తదితరులు హాజరయ్యారు.

# రాజీవ్ హత్య కేసు దోషుల విడుదల

**చెన్నై:** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న నళిని శ్రీహరన్‌సహా ఐదుగురు దోషులు శనివారం సాయంత్రం తమిళనాడులోని జైళ్ల నుంచి విడుదలయ్యారు. ఇప్పటికే పెరోల్‌పై ఉన్న నళిని తన తప్పనిసరి హాజరీ కోసం శనివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఆమెను వెల్లూరులోని మహిళా జైలుకు తీసుకెళ్లారు. అక్కడలాంఛనాలన్నీ పూర్తి చేసుకొని విడుదలయ్యారు. ఆ తర్వాత ఆమె చెన్నైలోని సెంట్రల్ జైలుకు వెళ్లారు. అక్కడ విడుదలైన ఆమె భర్త శ్రీహరన్ అలియాస్ మురుగన్, సంతన్‌లను కలుసుకున్నారు. శ్రీహరన్, సంతన్‌లు శ్రీలంక జాతీయులు కావడంతో వారిని పోలీస్ వాహనంలో తిరుచిరాపల్లిలోని శరణార్థి శిబిరానికి తరలించారు. మరోవైపు పుళన్ జైలు నుంచి రాబర్ట్ పయాస్, జయకుమార్‌లు విడుదలయ్యారు. శ్రీలంక జాతీయులు కావడంతో వీరినీ శరణార్థుల శిబిరానికే తరలించారు. నళిని తమిళనాడులో జన్మించిన వ్యక్తి కావడంతో ఆమెను శిబిరానికి తరలించలేదు. ఈ కేసులో మరో దోషి రవిచంద్రన్ కూడా త్వరలో విడుదల కానున్నారు. ఈ ఆరుగురినీ విడుదల చేయాలని సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. జీవితఖైదు పడిన వీరు ఇప్పటికే 31 ఏళ్ల జైలు జీవితం అనుభవించారు.

**నాకిది కొత్త జీవితం : నళిని శ్రీహరన్:** రాజీవ్ హత్య కేసు నుంచి విముక్తి పొందిన నళిని మీడియాతో మాట్లాడుతూ..ఇది తనకు కొత్త జీవితమని అన్నారు. అయితే, తాను రాజకీయాల్లోకి రావడంలేదని ఆమె అన్నారు. 30 ఏళ్లకుపైగా తనకు మద్దతు ఇచ్చిన తమిళులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. విడుదల తర్వాత తన కుమార్తెతో మాట్లాడానన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:12/11/22

| DAY - SINGAM SERIES Dr No:160 | DAY - KUIL SERIES Dr No:160 |
|---|---|
| 1st Prize Rs.100000/- 463175 | 1st Prize Rs.100000/- 336792 |
| 2nd Prize Rs.7000/- 29729 | 2nd Prize Rs.7000/- 47769 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00556 03976 13127 15727 15794 | 05370 08346 16184 34382 60400 |
| 17166 19502 40559 51817 71015 | 61694 75433 77240 82641 87616 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1967 2196 2701 3327 4400 5013 7650 | 4113 4616 4926 5404 5653 7011 7150 |
| 8027 8092 9358 | 8132 8724 9144 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0091 0688 1218 1783 2974 4664 5514 | 1157 1606 2116 4665 5636 6598 7219 |
| 8278 8388 8682 | 7306 7552 7718 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0117 1332 3196 4598 6002 7601 9393 | 0003 1631 3439 4560 5981 7600 9056 |
| 0119 1385 3234 4705 6069 7762 9438 | 0241 1793 3445 4657 6419 7744 9237 |
| 0122 1488 3278 4812 6131 7844 9463 | 0312 1974 3490 4723 6552 7954 9250 |
| 0192 1725 3300 5031 6203 8147 9507 | 0313 2100 3525 4780 6777 7955 9297 |
| 0224 1730 3353 5108 6253 8158 9571 | 0373 2379 3643 4923 6787 8039 9423 |
| 0348 1938 3406 5150 6469 8264 9606 | 0405 2420 3687 4951 6866 8076 9506 |
| 0351 2228 3670 5156 6478 8799 9778 | 0583 2483 3772 5088 6896 8131 9525 |
| 0404 2369 3770 5157 6495 8828 9789 | 1007 2486 3834 5150 6930 8145 9538 |
| 0454 2381 3882 5427 6567 8860 9893 | 1032 2808 3869 5208 6940 8280 9844 |
| 0511 2389 3895 5495 6638 8885 9971 | 1059 2854 3891 5344 7037 8392 9900 |
| 0588 2896 3904 5496 6659 9021 | 1094 2862 3919 5348 7062 8402 |
| 0602 2958 3939 5609 6782 9188 | 1300 3104 3941 5542 7082 8416 |
| 0625 3076 3988 5656 6786 9200 | 1555 3276 4010 5547 7397 8579 |
| 1111 3104 4020 5719 6998 9344 | 1627 3292 4169 5675 7400 8727 |
| 1283 3120 4366 5945 7351 9348 | 1628 3423 4305 5744 7452 8793 |

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:12/11/22

| DAY - ROSA SERIES Dr No:160 | DAY - DEER SERIES Dr No:160 |
|---|---|
| 1st Prize Rs.100000/- 297687 | 1st Prize Rs.100000/- 935428 |
| 2nd Prize Rs.7000/- 11336 | 2nd Prize Rs.7000/- 85553 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13271 27245 29899 33296 37038 | 04871 14590 26430 34800 35214 |
| 55272 62132 75493 97291 99042 | 57897 61217 63764 76129 92703 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2438 4488 5029 5052 5589 5799 6388 | 2975 3085 4197 5836 7143 7253 7263 |
| 7515 7972 9216 | 8356 8651 8657 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0702 1121 1338 2331 2554 5731 5854 | 0108 2266 3242 4138 4431 5711 5892 |
| 7655 7704 9437 | 8842 9765 9959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0179 1863 3091 5122 6246 7820 9270 | 0274 1580 3255 4268 6377 7783 9015 |
| 0180 1988 3299 5126 6438 7979 9444 | 0396 1690 3282 4389 6498 7933 9083 |
| 0374 2014 3470 5196 6829 8036 9458 | 0542 1792 3315 4406 6545 8082 9364 |
| 0660 2066 3742 5279 6944 8134 9500 | 0580 1801 3465 4409 6743 8083 9434 |
| 0876 2193 3746 5398 6986 8149 9528 | 0646 1940 3659 4688 6854 8187 9522 |
| 0921 2219 3828 5506 7072 8535 9760 | 0659 2111 3661 4796 7004 8248 9532 |
| 0985 2308 3861 5544 7113 8804 9769 | 0685 2171 3794 5079 7155 8420 9583 |
| 1137 2368 4006 5558 7152 8910 9806 | 0708 2286 3810 5270 7158 8445 9624 |
| 1201 2412 4259 5681 7166 8960 9919 | 0821 2409 3889 5555 7230 8632 9693 |
| 1210 2472 4436 5744 7206 8980 9963 | 0924 2436 3917 5602 7278 8642 9909 |
| 1232 2795 4645 5893 7504 9024 | 1239 2457 3942 5639 7369 8697 |
| 1303 2905 4924 5901 7591 9098 | 1276 2737 3957 5715 7396 8712 |
| 1355 3023 4962 5932 7619 9164 | 1280 2839 4055 5903 7453 8746 |
| 1414 3029 5067 6068 7710 9201 | 1310 2931 4102 6010 7478 8820 |
| 1840 3067 5121 6070 7748 9227 | 1313 3226 4109 6177 7719 8868 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:12/11/22

| DAY - THANGAM SERIES Dr No:160 | DAY - VAIRAM SERIES Dr No:19 |
|---|---|
| 1st Prize Rs.100000/- 741916 | 1st Prize Rs.50000/- 185843 |
| 2nd Prize Rs.7000/- 91675 | 2nd Prize Rs.7000/- 57120 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10838 21646 30324 36646 40991 | 01463 04799 33059 43977 72134 |
| 41014 51106 55230 63628 86956 | 76955 79996 87375 87871 92223 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0433 3447 3861 4824 6411 7914 8395 | 0035 0538 0905 1331 2179 3267 3271 |
| 8978 9177 9928 | 4280 4773 7824 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0164 3148 3538 3751 5938 5954 5980 | 1786 2848 3691 3894 4723 5219 5418 |
| 6267 8025 8766 | 6219 7859 9458 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1325 2828 4064 5462 7088 8852 | 0077 1007 2615 4640 6734 7945 9291 |
| 0186 1491 2856 4072 5500 7108 9042 | 0121 1162 2661 4676 6758 7955 9338 |
| 0222 1672 3023 4169 5517 7156 9167 | 0185 1303 2665 4746 6794 8269 9339 |
| 0353 1885 3114 4198 5687 7246 9213 | 0249 1309 3016 4850 7006 8347 9356 |
| 0386 1973 3146 4328 5719 7260 9374 | 0259 1324 3156 4897 7055 8448 9706 |
| 0494 1977 3189 4372 5768 7278 9431 | 0263 1643 3288 5168 7056 8489 9713 |
| 0523 2068 3228 4373 5943 7397 9569 | 0293 1797 3623 5557 7330 8739 9790 |
| 0544 2325 3418 4466 6290 7436 9594 | 0443 1816 3640 5571 7423 8836 9907 |
| 0547 2331 3662 4518 6332 7768 9743 | 0566 1831 3716 5611 7434 8888 9917 |
| 0565 2426 3664 4848 6471 7846 9754 | 0648 1888 3942 5641 7460 8917 9964 |
| 0709 2505 3672 4895 6564 7878 | 0729 2135 4021 5677 7582 9010 |
| 0819 2641 3677 4945 6808 7980 | 0779 2268 4110 5980 7748 9051 |
| 0824 2672 3722 5317 6842 8176 | 0888 2376 4123 6101 7797 9097 |
| 1118 2763 3732 5326 6918 8361 | 0906 2433 4282 6327 7814 9139 |
| 1223 2790 3880 5461 7033 8569 | 0954 2543 4424 6523 7873 9252 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:12/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:160 | DAY - MANI SERIES Dr No:19 |
|---|---|
| 1st Prize Rs.50000/- 633740 | 1st Prize Rs.50000/- 313654 |
| 2nd Prize Rs.7000/- 49531 | 2nd Prize Rs.7000/- 85545 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11128 12413 35668 36494 37268 | 00211 19567 27429 46794 48603 |
| 57848 65269 68614 79818 89880 | 60257 61465 61508 80012 99212 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1432 2315 3593 3646 5472 6386 7734 | 4690 5008 5781 6390 6483 6661 9153 |
| 7884 7886 9165 | 9273 9278 9738 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1037 3613 4010 4388 4973 6724 6817 | 0143 2112 2895 4334 5592 6328 7213 |
| 8303 8509 9081 | 7440 7922 8080 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0061 1131 3063 5387 6458 7817 9040 | 0339 1877 2577 3687 5427 7628 9012 |
| 0063 1313 3245 5405 6479 8010 9057 | 0448 1895 2679 3716 5511 7760 9033 |
| 0283 1376 3256 5442 6489 8019 9078 | 0690 1897 2716 3873 5622 7919 9152 |
| 0324 1530 3545 5497 6603 8108 9568 | 0724 1918 2788 3953 5788 8068 9281 |
| 0360 1711 3678 5678 6630 8130 9630 | 0976 1934 2973 4008 5807 8217 9521 |
| 0400 1718 3798 5783 6663 8179 9646 | 1078 1963 2980 4078 6112 8321 9574 |
| 0465 1729 4222 5820 6781 8294 9758 | 1138 1985 3050 4631 6384 8400 9602 |
| 0515 2043 4231 5851 6831 8391 9806 | 1214 2068 3137 4635 6484 8635 9718 |
| 0585 2118 4525 5881 7084 8409 9949 | 1254 2145 3275 4669 6705 8663 9926 |
| 0624 2145 4815 5986 7394 8482 9998 | 1393 2328 3330 4793 6708 8671 9948 |
| 0801 2194 4919 5997 7570 8507 | 1569 2335 3356 4800 6743 8676 |
| 0965 2338 5051 6092 7652 8747 | 1659 2360 3372 4977 7043 8754 |
| 1008 2387 5241 6106 7685 8826 | 1685 2497 3470 5099 7259 8773 |
| 1023 2553 5262 6178 7737 9009 | 1769 2527 3549 5109 7334 8890 |
| 1080 2753 5293 6293 7800 9011 | 1780 2557 3553 5349 7388 8908 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:12/11/22

| DAY - KUMARAN SERIES Dr No:160 | DAY - VISHNU SERIES Dr No:160 |
|---|---|
| 1st Prize Rs.50000/- 128306 | 1st Prize Rs.50000/- 332114 |
| 2nd Prize Rs.7000/- 84244 | 2nd Prize Rs.7000/- 57582 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22553 28537 33184 35876 62756 | 11423 14021 16668 38301 46829 |
| 80731 81234 86552 97744 99698 | 48289 60211 63602 90054 94512 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2010 2731 4235 4275 4932 5062 6183 | 0364 2263 2872 5746 5854 6979 8019 |
| 7515 8239 9127 | 8284 8864 9647 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0222 3137 4033 4425 4835 5392 6591 | 0789 0965 2901 4103 4627 4733 5654 |
| 7986 8652 9809 | 6756 8239 8969 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1685 3800 5909 6755 7687 9024 | 0017 1476 4117 5066 6853 7831 8846 |
| 0178 1886 3821 5912 6809 7727 9484 | 0177 1631 4161 5160 6870 7900 8853 |
| 0415 1963 3998 5979 6815 7743 9485 | 0294 1767 4165 5588 6940 7927 8986 |
| 0425 2056 4006 6023 6963 7747 9516 | 0398 1807 4226 5602 6968 8032 9098 |
| 0485 2127 4139 6028 7119 7826 9584 | 0403 1849 4361 5663 7044 8046 9430 |
| 0600 2302 4286 6060 7135 7844 9788 | 0472 2135 4371 5682 7068 8081 9448 |
| 0735 2591 4354 6223 7180 7904 9795 | 0561 2180 4374 5719 7217 8086 9463 |
| 0764 2813 4550 6228 7256 7944 9810 | 0918 2517 4557 5984 7235 8098 9870 |
| 0874 3323 4589 6366 7304 7959 9857 | 1023 2730 4704 6132 7303 8197 9871 |
| 0939 3511 4611 6369 7359 7981 9874 | 1034 2800 4711 6254 7306 8406 9950 |
| 1108 3678 4886 6386 7415 8158 | 1054 2925 4757 6291 7345 8466 |
| 1161 3748 5390 6411 7566 8275 | 1147 2950 4797 6320 7538 8492 |
| 1546 3757 5441 6574 7603 8402 | 1170 3112 4810 6360 7725 8757 |
| 1573 3780 5866 6631 7610 8619 | 1221 3138 4909 6594 7811 8762 |
| 1580 3791 5906 6690 7658 8810 | 1381 3618 4950 6788 7820 8820 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:12/11/22

| SWARNALAXMI SERIES Dr No:160 | DAY - LION SERIES Dr No:19 |
|---|---|
| 1st Prize Rs.50000/- 843407 | 1st Prize Rs.50000/- 742189 |
| 2nd Prize Rs.7000/- 54847 | 2nd Prize Rs.7000/- 75995 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19531 21211 21981 32742 43304 | 18999 29536 31814 42735 53803 |
| 54175 65543 76828 87225 98344 | 64343 75438 86515 97283 97528 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1695 4150 4308 5045 6016 7568 7716 | 1229 3253 4198 5001 5084 5468 6534 |
| 8763 9385 9758 | 7217 8664 9584 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0387 0396 0618 1213 1355 1783 3483 | 1711 1998 3588 4780 5382 5464 7074 |
| 4126 4538 4809 | 8441 8455 8532 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1041 2257 3875 5267 6614 8734 | 0016 1995 3380 5045 6201 7561 9059 |
| 0028 1078 2258 3914 5303 6644 8925 | 0061 2178 3471 5086 6324 7711 9060 |
| 0066 1129 2362 4208 5545 6714 9046 | 0199 2197 3563 5186 6381 7728 9098 |
| 0108 1241 2622 4408 5638 6720 9072 | 0756 2487 3643 5223 6580 7869 9114 |
| 0182 1337 2637 4449 5744 7046 9131 | 0940 2506 3815 5614 6592 8007 9246 |
| 0294 1444 2767 4605 5844 7148 9133 | 1181 2582 3842 5633 6751 8133 9394 |
| 0297 1470 2981 4680 5931 7239 9251 | 1275 2816 3896 5648 6827 8284 9473 |
| 0652 1690 2993 4730 6111 7332 9697 | 1308 2907 3976 5732 6886 8286 9586 |
| 0656 1762 3173 4737 6136 7512 9742 | 1345 2986 4408 5760 7050 8414 9826 |
| 0688 1780 3230 4776 6151 7562 9900 | 1454 3002 4423 5870 7196 8416 9853 |
| 0710 2089 3448 4831 6156 7589 | 1578 3096 4504 5956 7269 8494 |
| 0714 2112 3572 4836 6236 7655 | 1591 3101 4593 5974 7405 8702 |
| 0719 2129 3623 4880 6455 7733 | 1669 3115 4851 6016 7408 8889 |
| 0845 2144 3701 4980 6545 8234 | 1772 3129 4919 6141 7440 8905 |
| 1019 2154 3703 4991 6585 8317 | 1914 3356 4982 6194 7460 9056 |

# సాగులో సంస్కరణలు

≫ దృష్టిని పెడుతుంది. వ్యవసాయ విజ్ఞానకేంద్రాలుగాను, రూ.20వేల పరిధిలో రైతుబ్యాంకింగ్ చేసే సదుపాయం, ఈ- క్రాపింగ్, ధాన్యం, ఇతర పంటల కొనుగోలుకు సంబంధించిన అంశాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయం చేస్తున్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.. వ్యవసాయరంగంలో అభ్యుదయం కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి ఏపీ సమాచార, ప్రసారశాఖ అందించిన సంక్షిప్త సమాచారాన్ని అనుసరించి గ్రామీణ వికాసానికి చేపట్టిన విప్లవాత్మక సంస్కరణ రైతు భరోసా కేంద్ర వ్యవస్థ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్థిరలక్ష్యంతో ఉన్నారు. అందులో భాగంగానే వ్యవసాయరంగానికి బలమైన అండగా ఉండే దిశగా ఆర్బీకేలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆ క్రమంలో వేసిన మరో ముందడుగు ఆర్బీకె ఛానల్ అన్నారు. ఇది రైతాంగానికి సమగ్ర సమాచార దర్శినిగా ఉంటుందన్నారు. అంతే కాకుండా, వ్యవసాయరంగానికి సంబంధించి అత్యంత కీలకమైన మౌలిక సమాచారాన్ని రైతుకు నేరుగా అందిస్తోందన్నారు. రైతులకు ఏ సమయంలోనైనా అండగా నిలవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్థగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు. ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు వేసామన్నారు ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు. రైతులందరికి శాశ్వతంగా ఆర్డీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ ఖరీఫ్‌లో రెండు లక్షల ఎకరాల్లో పంట మార్పిడి జరిగింది. రైతు వద్దకే విత్తనాలను సరఫరా చేస్తున్నాం. రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)లో 9వేలకు పైగా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమిస్తున్నాం. ఆర్‌బికెలకు అనుసంధానంగా గోదాములను నిర్మిస్తున్నాం. వీటిల్లో రైతులు తమ పంటను అమ్ముకునే వరకు నిల్వ చేసుకోవచ్చు. ఆర్‌బికెలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ-క్రాప్ అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది" అని వివరించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ముందస్తు హెచ్చరికతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రక్షణకు ప్రభుత్వం సహకారం అందిస్తోంది.

# హిమాచల్‌లో 66% పోలింగ్

**సిమ్లా:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శనివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. మొత్తం 68మంది ఎమ్మెల్యేలను ఎన్నుకోవడానికి ఒకే విడతలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో పోలింగ్ ముగిసే సమయానికి సుమారు 66 శాతంమంది(65.92 శాతం) తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఓ పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు అధికారులు మిఠాయిలు పంపిణీ చేసి, శాలువాలతో సత్కరించారు. పోలింగ్ ముగియగానే ఇవిఎంలు, వివిప్యాట్‌లను ధర్మశాల, సిమ్లాలోని పోలింగ్ కేంద్రాలకు అధికారులు తరలిస్తున్నారు. ఓట్ల లెక్కింపు జరిగే వరకూ వాటికి పటిష్ట భద్రత కల్పించనున్నారు. డిసెంబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనున్నది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్న పోలింగ్ బూతుగా రికార్డు సృష్టించిన టషిగంగ్ బూతులో నూటికి నూరుశాతం ఓటింగ్ నమోదైంది. ఆ బూతులో రిజిస్టరైన ఓటర్ల సంఖ్య 52 కాగా, వారంతా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అక్కడ ఓటు వేయడానికి వెళ్లిన వయోవృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 68 సీట్లున్న హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీకి మొత్తం 412 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. మొత్తం 55 లక్షలమంది అర్హులైన ఓటర్లుండగా, 66 శాతంమంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 2017 ఎన్నికల్లో 44 స్థానాల్లో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకున్న బిజెపి రెండోసారి పీఠాన్ని దక్కించుకునేందుకు ఉధృతంగా ప్రచారం నిర్వహించింది. 2017లో 21స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్..ప్రభుత్వ వ్యతిరేక ఓటు ద్వారా నెగ్గుకురాగలమన్న ధీమాతో ఉంది.

## వారం - వర్జ్యం

13-11-2022 ఆదివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
పంచమి రా.09-37; ఆరుద్ర ఉ.08-25
వర్జ్యం రా.09-44 ల 11-30
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**వృషభం:** నూతన వ్యక్తులతో పరిచయం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. కుటుంబ బాధ్యతలు అధికం.

**కన్య:** శారీరక, మానసిక శ్రమకు లోనవుతారు. ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి అధికం.

**తుల:** వ్యాపారులకు స్వల్ప నష్ట సూచనలు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆరోగ్యం కుదుటపడుతుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.


**ధనుస్సు:** స్త్రీలకు శుభ యోగం. శుభ వార్తలు వింటారు. వృథా ఖర్చులు.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**కుంభం:** భూ వివాదాలు తీరుతాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

ప్రపంచంలో

మొత్తం బాధితులు 64కోట్లు

మరణాలు-66.14 లక్షలు

దేశంలో

తాజా కేసులు - 830

మరణాలు - 5

తెలంగాణలో

తాజా కేసులు- 47

మృతులు -0

13-11Pg3exHMNWJQE:Layout 1 11/13/22 11:50 PM Page 1



# ఉమ్మడి చిత్తూరుజిల్లాలో జోరువానలు!

## తిరుమలకొండపై కుండపోత



**తిరుమల/తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్త ప్రతినిధి:** సకాలంలో తోడైన ఈశాన్యరుతుపవనాలు, బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో జోరు వానలు కురుస్తున్నాయి. గతరెండు రోజులుగా మోస్తరుగా కురిసిన వర్షం శనివారం ఉదయంనుంచి జోరుగా పడుతతున్నాయి. గత రెండునెలలుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తోడు రెండురోజులు బలమైన వానలు కురుస్తుండటంతో జలాశయాలన్నీ వరద నీటితో కళకళలాడుతున్నాయి. శేషాచలం కొండల్లోని సప్తగిరులపై ఉన్న ఐదు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరు తోంది. తిరుపతికి సమీపంలోని చెరువులు, గుంటలు వరద నీటితో నిం డుతున్నాయి. ముఖ్యంగా రేణిగుంట సమీపంలోని మల్లిమడుగు ప్రాజెక్టు, శ్రీకాళహస్తి ప్రాంతంలో స్వర్ణముఖినది, చిత్తూరు వద్ద ఎన్టీఆర్ జలాశయం, ఫించా,పిచ్చాటూరు సమీపంలోని ఆరణియార్ జలాశయాలు నీటితో తొణికిసలాడుతున్నాయి. రుతుపవనాలు సకాలం లో కదలికలు రావడం, బంగాళాఖాతంలో అల్పపీడనంతో తిరుపతి, చిత్తూరుజిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా నిత్యం లక్షమంది భక్తులతో రద్దీగా ఉండే తిరుమలకొండపై ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే దాదాపు 2,300 అడుగుల వరకు నీరు చేరింది. గోగర్భండ్యామ్‌లో వున్న నీటితో తిరుమల అవసరాలకు నాలుగునెలలు సరిపడే నీరుచేరింది. పాపవినాశనం,ఆకాశగంగ జలాశయం, కుమార ధార, పసుపుధార తీర్థాలు కూడా వరదనీటితో నిండుకుంటున్నాయి. రెండు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు రెండు రోజులుగా జనజీవనం స్తంభిం చింది. అనేక ప్రాంతాల్లో వర్షంతో చిరువ్యాపారులు, రైతులు, ప్రజాజీవనానికి ఆటంకాలు ఏర్పడ్డాయి. మరో రెండురోజులు జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. ముందుజాగ్రత్తగా మత్స్య కారులు వేటకు వెళ్ళవద్దని,తిరుపతి జిల్లాలో తీర ప్రాంత మండలాలు తడ, సూళ్ళూరుపేట, వాకాడు. కోట, చిల్లకూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. ఓ వైపు రుతు పవనాల ప్రభావం మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తీవ్రంగా వర్షాలు కురిసే ప్రమాదం వుందని వాతావరణ శాఖ హెచ్చరిం చింది. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా యంత్రాం గం కూడా అన్ని చర్యలు తీసుకుంది. తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి 0877-2236004 నంబర్‌ను ప్రజలకు అందు బాటులో ఉంచింది. తిరుపతి జిల్లాలోనేగాక చిత్తూరుజిల్లాలోని పలు మండలాల్లో అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ హరిచందన్ రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపకశాఖ, రెస్క్యూటీమ్, ప్రత్యేక బలగాలను సిద్ధం చేసి అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా లోతట్లు ప్రాంతాల ప్రజలు, గ్రామీణ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు. తిరుమలకొండ పై కురుస్తున్న వర్షాలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జోరు వానలకు గదుల్లోంచి బయటకు రాలేక,ఆలయంలోపలకు తడుస్తూనే వెళుతున్నారు.

# ఎడతెరపిలేని వాన: వరదలా భక్తజనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తజనులతో కిట కిట లాడుతుంది. శుక్రవారం నుంచి ఆలయంలో తండోపతండా లుగా భక్తులు కదలి వస్తున్నారు.దాంతో పుణ్యక్షేత్రం శివ నామస్మరణతో పునీతమౌతుంది.శనివారం ఉదయం నుంచి ఎడతెరపి లేని వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఇక అభిషేకాలు 103 సాయంత్రం నిర్వహించే ఏకాదశ మహాన్యాసపూర్వక అభిషేకాలు 51 జరిగాయి అంటే వర్షాన్ని సైతం భక్తులు లెక్క చేయక పూజలకు హాజరయ్యారు.

**భక్తి భావం ముందు వర్షం దిగదుడుపు:** వర్షాలు, తుఫాన్లును సైతం లెక్క చేయక శివభక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. కార్తీక మాసం కావటంతో భక్తులు కదలి వస్తున్నారు. వర్షం పడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు.ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజలు,మరో వైపు అభిషేకాలు జరిపించుకుంటున్నారు.

శుక్రవారం సుమారు 30 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. ఓ వైపు వర్షం కురుస్తున్నా భక్తులు పట్టించుకోకుండా హాజరయ్యారు. రాహుకేతుదోష నివారణ పూజలు ఐదు వేలు జరగగా అభిషేకాలు ఏనిమిది పదులు వరకు జరిగాయి. అయితే ఉదయం నుంచి ఆలలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వతహాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. వరుస సెలవులతో భక్తుల తాకిడి పెరుగుతుంది. ఎటు చూసినా భక్త జనమే అన్నట్లు మారింది. సన్నిధివీధి అంతా జన మయంగా మారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 3వేలు వరకు జరిగినట్లు శ్రీకాళహస్తీ శ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది.

**ఐదు వేలు దాటిన రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 1916 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 2199 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2679 మంది, రూ.750 టిక్కెట్లతో 1247, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 407 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 291 మంది, రూ.5వేల టిక్కెట్లు 78 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 103 శనీశ్వరాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 51 శనీశ్వరాభిషేకాలు 61,నిత్యకళ్యాణ సేవల్లో 4 జరిగినట్లు సమాచారం అందించారు.

**విశేష సంఖ్యలో అభిషేకాలు:** శివయ్య అభిషేక ప్రియుడంటారు.శనివారం రోజు ఆలయంలో నిర్వహించే రుద్రాభిషేకాలకు భక్తులు కిటకిట లాడుతారు. ఉదయం రాహుకాల సమయంలో అభిషేకాలంటే భక్తుల సందడి చోటు చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రికార్డు స్థాయిలో 103 లు అభిషేక టిక్కెట్లు జారి చేసారు. ఇక సాయంత్రం సంధ్యా సమయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించే సంప్రదాయం ఈ ఆలయంలో ఉంది. దీనికి51 టిక్కెట్లు జారి చేసారు.కేవలం 10 మందిని అనుమతించాల్సిన చోట ఇంత మందిని అనుమతించటంతో అభిషేక దర్శనం కూడ లఘుదర్శనంగా మారింది.

## చంద్రబాబుపై రాయి దాడిఘటనలో
# భద్రతాధికారి వాంగ్మూలం

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు కాన్వాయ్‌పై రాయి దాడి సంఘటనల్లో గాయపడిన ప్రధాన భద్రతాధికారి మధుసూదనరావును నందిగామ పోలీసులు హైదరాబాద్ వెళ్లి విచారించారు. చంద్రబాబు ఇటీవల బాదుడే, బాదుడు కార్యక్రమంలో భాగంగా స్దానిక సీఎం రోడ్డులో రోడ్‌షో నిర్వహిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి దాడి విసిరారు.దాంతో ఆయన వెన్నంటి నడుస్తున్న మధుసూదనరావు గాయపడ్డారు. నెత్తుటి గాయమైన ఈ ఘటనపై హైదరాబాద్‌నుంచి పోలీసులకు ఫిర్యాదు పత్రం పంపారు. రాయి విసరడంతో తన గడ్డానికి రాయి తగిలినట్లుగా ఆయన ఆరోపించారు.దీనిపై నందిగామలో పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ ఘటనకు సంబంధించి మధుసూదనరావు దాడి జరిగినప్పుడు చంద్రబాబు వాహనానికి దిగువ వున్న తలకు తగిలిన గాయం నెత్తురు కారుతుండగా ఆయన వాహనం ఎక్కారనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. తరువాత ఆయన గడ్డానికి గాయమైనట్లు ప్రచారం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ నిర్వహిస్తున్న నేపథ్యంలో మధుసూదన రావు పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదని ఆ వర్గాల వాదన,ఆయనను విచారణకు పిలిచినా రాలేదని పోలీసులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చంద్రబాబుతో కలిసి హైదరాబాద్ వెళ్లిన మధుసూదన రావు భద్రతా సిబ్బందికి చెందిన కానిస్టేబుల్‌తో నందిగామ పోలీసులకు ఫిర్యాదును పంపించారు. ఈ క్రమంలో నందిగామ పోలీసులు హైదరాబాద్ వెళ్ళి మధుసూధనరావు వాంగ్మూలాన్ని నమోదు చేసారు. ఈ ఘటనకు సంబంధించి పూర్వపు నందిగామ ఎంపీపీ, తెలుగుదేశం నాయకుడు దివంగత పరిమి యాకోబు కుమారుడు పరిమి కిశోర్, కార్తీక్ అనే యువకులపై స్థానిక తెలుగుదేశం శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆరోపణలు చేసారు. ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకులు అధికార పార్టీలో ఉన్నారు.



# జనసేన నేత కిరణ్‌రాయల్‌కు బెయిల్

**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లో జనసేన పార్టీ ముఖ్యయువనేత, తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్‌కు ఎట్టకేలకు శనివారం ఉదయం నగరి కోర్టు బెయిల్ మంజూరుచేసింది. దీంతో నగరి పోలీసులు అరెసు చేసి తరలించిన ఉత్కంఠకు తెరపడింది. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు ముఖ్య అనుచరుడిగా, వీరాభిమానిగా కిరణ్‌రాయల్ నిలిచాడు. కిరణ్ రాయల్ కూడా రాజకీయంగా తనదైన శైలిలో అధికార వైసిపి నేతలపై,మంత్రులపై విరుచుకుపడుతున్నారు. తమ అధినేత పవన్‌కల్యాణ్‌పై నగరి వైసిపి ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా ఘాటైన విమర్శలు, వ్యాఖ్యలు చేసిన ప్రతి సందర్భంలోనూ కిరణ్‌రాయల్ ప్రతిగా స్పందిస్తూ ఆరోపణలు చేస్తూ వచ్చాడు. ఇటీవల చిత్తూరుజిల్లాకు చెందిన నగరి ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజాపై రాజకీయంగా వ్యాఖ్యలు చేశారు. దీంతో కిరణ్ పై నగరి పోలీసుస్టేషన్‌లో గతనెల 18న ఫిర్యాదు దాఖలైంది. ఈ కేసులో శుక్రవారం రాత్రి తిరుపతికి వచ్చిన నగరి పోలీసులు అదుపులోకి తీసుకుని శనివారం ఉదయం అరెస్టు చేశారు. భారీగా జనసేన చిత్తూరు, తిరుపతి జిల్లాల నేతలు నగరికి తరలివెళ్ళారు. అర్థరాత్రి నుంచి ముఖ్యనేతలు కూడా కిరణ్‌కు మద్దతుగా నిలవడంతో, శనివారం ఉదయం పోలీసులు అరెస్టుచేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచడంతో బెయిల్ మంజూరు చేశారు. అయితే ఇది రాజకీయకుట్రగా జనసేన నేతలు అభివర్ణించారు.

# భారీ వర్షాలతో నేడు వనభోజనం రద్దు

**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో తిరుమలలో టిటిడి చేపట్టే కార్తీకవనభోజనం భారీ వర్షాల కారణంగా మంగళవారంరద్దయ్యింది. ప్రతి ఏడాది కార్తీకమాసంలో గోగర్భండ్యామ్ సమీపంలోని పార్వేటమండపంలో ఉసిరిచెట్ల నీడన వనభోజనం ఏర్పాటుచేస్తారు. అయితే జోరుగా వానలు కురుస్తుండటంతో రద్దయ్యింది. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులకు జరిపించే స్నపనతిరు మంజనం శాస్త్రోక్తంగా యధావిధిగా ఆదివారం ఉదయం 10గంటల నుంచి 12గంటల మధ్య శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారికి వైభవోత్సవమండపంలో స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆలయంలో జరగాల్సిన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.



# కపిలేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన

**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర కార్తీకమాసవిశేషపూజల్లో భాగంగా తిరుపతిలోని టిటిడి అనుబంధశైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్షబిల్వార్చన శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో ఉదయం 3గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం, అలంకారం ,అర్చన నిర్వహించారు. ఉదయం6గంటల నుంచి మధ్యాహ్న 12గంటల వరకు లక్షబిల్వార్చన సేవ నిర్వహించారు. లక్ష బిల్వపత్రాలతో స్వామివారిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అర్చించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ పురవీధుల్లో ఊరేగించారు.కార్యక్రమంలో కపిలేశ్వరస్వామి ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు,ఎఇఓ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ భూపతి,ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.



# అబ్దుల్‌గఫూర్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**శ్రీకాళహస్తి, నవంబర్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆర్.అబ్దుల్‌గఫూర్ ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి ఉర్దూ అకాడమీ ఆంధ్రప్రదేశ్ సెలక్షన్స్ కమిటీ రాష్ట్ర స్థాయి ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ప్రకటించారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆర్.అబ్దుల్‌గఫూర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. జాతీయ విద్యాదినోత్సవంనాడు మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 11న గుంటూరులోని మైనార్టీ ఎడ్యుకేషన్ సెమినార్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, మైనార్టీ మంత్రి జనాబ్ అంజాద్‌బాషా, విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ హెచ్.నదీం అహ్మాద్, డైరెక్టర్ డైరెక్టర్ ఆయుబ్ హుస్సేన్, పలువురు మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు ఆధ్వ ర్యంలో అవార్డును అందించి ఆయన్ను దుశ్శాలువ సత్కరించి ప్రశం సాపత్రాన్ని అందించడంతో పాటు నగదును చెక్కురూపంలో అందించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయున్ని పలువురు అభినందించారు.



# స్వర్ణరథంపై విహారించిన విఘ్ననాథుడు

**కాణిపాకం, నవంబర్ 12 ప్రభాతవార్త:** కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో స్వామివారు శనివారం సాయంత్రం ఉభయదేవేరులతో కలసి స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు ఆలయంలో స్వామివారికి సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించగా సాయంత్రం స్వర్ణ రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి మిరమిట్లు గొలుపుతున్న స్వర్ణరథంపై వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ మాడా వీధుల్లో ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యా సాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణిలతో పాటు ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# 'రిషికొండ'ను సందర్శించిన పవన్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జనసేన అధినేత పవన్ విశాఖ పోలీసులకు జలక్ ఇచ్చారు. వేలాది మంది ప్రతిపక్ష నేతలను రిషికొండ ప్రాంతానికి అడుగుపెట్టనివ్వని విశాఖ పోలీసులకు పవన్‌కళ్యాణ్ దిమ్మదిరిగే షాక్ ఇచ్చారు. శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యేందుకు విశాఖ విచ్చేసిన ఆయన శుక్రవారం రాత్రి నొవోటెల్ హోటల్‌లో బస చేశారు. వేలాది మంది పోలీసులు ప్రధాని పర్యటన నేపధ్యంలో బందోబస్తులో తలమునకలై ఉన్నారు. ప్రధాని సభ సక్సెస్ కావడంతో అది తమ ప్రతాపమే అంటూ ప్రభుత్వ పెద్దలు ఆందోత్సవాల్లో మునిగి తేలారు. పోలీసు బలగాలు కూడా ప్రధాని పర్యటన సజావుగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు. రోజుల తరబడి వారు పడిన కష్టాన్ని నెమరువేసుకుంటూ సేదతీరుతున్న సమయంలో హఠాత్తుగా జనసేనాని తన మందీ మార్బలంతో వివాదస్పద ప్రాంతమైన రిషికొండ ప్రాంతాన్ని సందర్శించేందుకు శనివారం సాయంత్రం బయలు దేరి వెళ్ళారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ పోలీసు బలగాలు హుటాహుటిన రిషికొండ చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతున్నారంటూ ఇప్పటికే పవన్ పలు పర్యాయాలు ప్రభు త్వంపై విరుచుకుపడ్డారు. అయితే రిషికొండను సందర్శించేందుకు తెలుగుదేశం, వామపక్షాల అగ్రనేతలు విశ్వప్రయత్నాలు చేసినా ప్రభుత్వం ఉక్కుపాదం మోపి వారి యత్నాలను అడ్డుకుంది. చివరికి హైకోర్టు న్యాయవా దులను



సైతం రిషికొండ సందర్శనకు అనుమతి వ్వలేదు. అయితే అనూహ్యంగా శనివారం సాయంత్రం పవన్ రిషికొండ ప్రాంతాన్ని సందర్శించారు. అయితే కొండచుట్టూ ఎత్తైన బారికేడ్లు పెట్టి లోపల పనులు చేస్తుండడంతో బయట నుంచి కొండపై జరుగుతున్న పనులను పనవ్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం పవన్ రుషికొండ, రామానాయుడు స్టూడియో పరిసరాల్లోని బీచ్‌లో వాకింగ్‌చేసి కొంత సేపు సేదతీరారు. సమీ పంలోని మత్స్యకార గ్రామాన్ని సందర్శించారు. మత్స్యకారులతో సమావేశమైవారితో సమేకమయ్యారు.పవన్ వెంట జీవీఎంసీ కార్పొరే టర్ పీతల మూర్తియాదవ్, జనసేన రాజకీయాల విభాగం ఇన్‌చార్జి నాదేండ్ల మనోహార్, తదితరులు ఉన్నారు.

# చక్రం తిప్పిన వైసీపీ నేతలు, ఆఖర్లో మారిన వేదిక జాబితా

## ప్రధాని మోడీ సభావేదికపై నలుగురికే చోటు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** అనుకున్నంతా అయింది. చివరి నిముషంలో వైసీపీ నేతలు చక్రం తిప్పారు. చివరి నిముషంలో తమ పంతం నెగ్గించుకుని సత్తాచాటారు. శుక్రవారం రాత్రి వరకూ ప్రధాని పాల్గొనే బహిరంగ సభ వేదికపై ఆశీనులయే వారి పేర్లు మొత్తం తొమ్మిది మందిని ఖరారు చేస్తూ పీఎంవో కార్యాలయం శుక్రవారం పేర్కొంది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ మినహా వైసీపీ అగ్రనేతలు ఎవ్వరూ లేరు. బీజేపీకి చెందిన ఎంపీలు సిఎం రమేష్, జీవీఎల్ నరసింహారావు, ఎమ్మెల్సీలు వాకాటి నారాయణరెడ్డి, పీవీఎన్ మాధవ్ పేర్లు ఉన్నాయి. దీనిపై వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఢిల్లీ స్థాయిలో చర్చలు జరిపింది. బహిరంగ సభ సక్సెస్‌కు కొన్ని రోజులుగా రాత్రీ పగలూ కష్టపడి పనిచేసినా గుర్తింపు ఇవ్వకుండా సభా వేదికపై బీజేపీ నేతలకే అవకాశం ఇవ్వడం సరికాదని, తమకూ అవకాశం ఇవ్వాలని వత్తిడి తీసుకువచ్చినట్టు తెలిసింది. దీంతో ఎందుకొచ్చిన గొడవ అనుకుని నలుగురితో లిస్టు తయారు చేసి పంపినట్టు తెలిసింది. దీంతో శనివారం ఉదయం ప్రధాని సభా వేదికపై ప్రధానితోపాటు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిలు మాత్రమే ఆశీనులయ్యారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హిందీలో ప్రసంగించగా ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అచ్చ తెలుగులో మాట్లాడారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించి హిందీలో ప్రసంగాన్ని కొనసాగించారు. హిందీ ప్రసంగానికి ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ తెలుగులో అనువదించారు.ప్రధాని ప్రసంగిం చేటప్పుడు మాత్రమే మాధవ్ ట్రాన్స్‌లేటర్‌గా వేదికపైకి వచ్చారు.

# పవన్‌కల్యాణ్‌పై కేసు నమోదు

**తాడేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తాడేపల్లి పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ఇటీవల పవన్ కల్యాణ్ ఇప్పటం పర్యటన నేపథ్యంలో కారుటాప్ పై ప్రయాణిస్తూ జాతీయ రహదారి పై ప్రయాణికులకు అసౌకర్యం కలిగించేలా వ్యవహరించారని ఆరోపిస్తూ తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది.తెనాలి మారిస్‌పేటకు చెందిన శివ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పవన్‌కళ్యాణ్ మరియు కార్ డ్రైవర్‌పై తాడేపల్లిపోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.హైవేపై పవన్ కాన్వాయ్‌ని పలు వాహనాలు అనుసరించడం,పవన్ కారు డ్రైవర్ రాష్ డ్రైవింగ్,ఇప్పటం గ్రామం వెళ్ళేసమయంలో పవన్ కళ్యాణ్ కారుపై కూర్చొని వెళ్ళడంపై ఐపిసి 336,రెడివిత్ 177 ఎం.వి.యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

# మంత్రాలయంలోనూ శ్రీవారిసేవ తరహాలో 'గురుపాదసేవ'

## శ్రీవారి సేవకుల సేవలు అద్భుతం: తిరుమలలో మంత్రాలయ పీఠాధిపతి సుబుధేంద్రతీర్థస్వామి





**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ,పుణ్యక్షేత్రం తిరుమలలో లక్షమంది భక్తులకు తమవంతుగా అంకితభావ సేవలందిస్తున్న శ్రీవారిసేవకుల తరహాలో మంత్రాలయం గురురాఘవేంద్రస్వామి క్షేత్రంలో కూడా'గురుపాదసేవ' పేరుతో స్వచ్ఛందసేవను ప్రారంభించేందుకు చూస్తామని మఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తెలిపారు. వారితోటి యాత్రికులకు సేవలందించడానికి,వారి కుటుంబాలు స్నేహితులను విడచిపెట్టి వచ్చి సేవచేయడం అభినందనీయమన్నారు. ప్రతిరోజూ తిరుమలకు లక్షమంది భక్తులు వస్తుండగా, మంత్రాలయానికి 65వేలమంది వరకు భక్తులు వస్తున్నారని తెలిపారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తన శిష్యులతో కలసి శనివారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామి శ్రీవారి సేవకుల సేవాసదన్, అన్నప్రసాదం భవనం సందర్శించారు. అంకితభావంతోశ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. స్వచ్ఛందంగా సేవకులుగా పేర్లు నమోదు చేసుకుని 13లక్షలమంది సేవకులకు తమ నిష్కళంకమైన సేవలందించడం గొప్ప విషయమన్నారు. అన్నమయ్య,త్యాగయ్య, పురందరదాసు, వెంగమాంబ వంటి గొప్ప భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో మోక్షాన్ని పొందారని అన్నారు. తిరుమలలో శ్రీవారి సేవకు సేవకులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ, వసతి, శ్రీవారి సేవా వాలంటీర్లకు విధుల కేటాయింపును శిష్యులతో కలసి పరిశీలించారు. అన్నప్రసాదం భవనంలో భక్తులు స్వీకరించిన అన్నప్రసాదాలను స్వామి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సుబుదేంద్రతీర్థస్వామి శిష్యులతో కలసి అన్నప్రసాదాల తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజిఓ బాలిరెడ్డి, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, ఎఇఓ గోపీనాథ్, ఏపిఆర్ఓ నీలిమారావు, కోఆర్డినేటర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

13-11Pg4 :Layout 1 11/13/22 11:46 PM Page 1




"నిత్యకల్యాణం పచ్చతోరణం"గా విరాజిల్లుతున్న తిరుమల కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి తెల్లవారుజామున సుప్రభాత సేవ నుంచి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు జరిపించే సేవల్లో అవసరమైన ప్రసాదాల తయారీతోపాటు రోజూ మూడుపూటలా నివేదించే నైవేద్య ప్రసాదాల తయారీకి అవసరమైన ఆహారపదార్థాలు,పాలు,పెరుగు,నెయ్యితదితరవాటిని గో ఆధారిత వ్యవసాయంతో పండించినపంటల ఉత్పత్తులు, దేశవాళి గోవుల నుంచి సేకరించిన పాలు వినియోగిస్తున్నారు.ఇందుకు అవసరమైన దేశవాళి గోవులను టిటిడి గోశాలల్లో500వరకు తీసుకువచ్చేలా దాతలసహకారం కోరింది. ఇప్పటికే 200వరకు దేశవాళిగోవులు ఉత్తర భారత దేశంనుంచి కాంక్రీజ్,సాహివాల్, గిర్‌జాతులకు చెందినవి తిరుమల,తిరుపతిలోని టిటిడి గోశాలల్లో ఉన్నాయి.దేశవాళి గోవుల నుంచి సేకరించిన నాలుగువేలలీటర్ల స్వచ్ఛమైన ఆవుపాల ద్వారా సొంతంగా పెరుగు,దానినుంచి వెన్నసేకరించి నెయ్యిని తయారుచేసేలా చర్యలుచేపట్టారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3గంటలకు జరిగే సుప్రభాతసేవలోనూ నవనీతం ఈగోవుల నుంచి సేకరించిన పాలతోనే ఆలయ అర్చకులు శ్రీవారికి నివేదిస్తున్నారు. సాధారణంగానే దేశ విదేశాల నుంచి తిరుమల కొండపైకి వస్తున్న లక్షలాదిమంది భక్తులు తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటికొండపైకి చేరుకుంటే ఎక్కడనుంచి ఎటువెళ్ళాలోతెలియని ఆయోమయం ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు ఆధునిక సాంకేతికత అమలుచేస్తూ టిటిడి భక్తులకు సులువుగా శ్రీవారి ఆలయం,పద్మావతి విచారణకార్యాలయం,సిఆర్‌ఓ, రాంభగీచా అతిథిగృహాలు, వరాహస్వామి విశ్రాంతిభవనాలు, కల్యాణవేదిక తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు వీలుగా"మార్గదర్శిని" పేరుతో శ్రీవారిసేవకులు క్యూఆర్ యాప్‌ను సిద్ధంచేశారు. భక్తులు ఆండ్రాయిడ్ ఫోన్‌చేతిలో ఉంటే చాలు కొండపై ఎవరినీ అడగకుండా ఒక చోటనుంచిమరోచోటుకు సులువుగా చేరుకునేలా క్యూఆర్ కోడ్‌స్కాన్‌చేస్తే క్షణాల్లో మార్గం రూట్ కళ్లముందు ఉంటుంది.అలాగే దాదాపు40విభాగాల సమాచారం ఇందులో నిక్షిప్తం చేసింది.

# టిటిడిలో సంతృప్తికరమైన సంస్కరణలు

పావులూరు పద్మనాభమ్

సాక్షాత్తు అలవైకుంఠమ్‌లో శ్రీమహావిష్ణువే ఇల వైకుంఠమ్‌లో అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడుగా,ఏడుకొండల వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించాడని పురాణాల ఐతిహ్యం. కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్‌గా, ఇలవేల్పుగా కీర్తింపబడుతూ, కటి,వరదహస్తంతో తనను శరణుజొచ్చిన భక్తుల కోర్కెలు తీర్చుతూ వడ్డీకాసుల వెంకన్నగా ఖ్యాతిచెందాడు. ప్రపంచంలోని కోట్లాదిమంది భక్తులు అనాది కాలంనుంచి నేటికీ ఆ దివ్యమంగళవిగ్రహరూపాన్ని క్షణకాలం వీక్షించి తమ మొక్కులు తీర్చుకుందామని రోజుకు లక్షమంది వరకు ఏడుకొండలకు చేరుకుంటున్నారు. రోజురోజుకూ, ఏడాదికేడాది శ్రీవారి భక్తులసంఖ్య రెట్టింపవుతుండటంతో అదే రీతిలో సౌకర్యాలు, దర్శనం కల్పించడంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రణాళికలురూపొందించి అమలు చేస్తున్నారు. ఐదారు దశాబ్దాల క్రిందట రోజంతా వెయ్యి మంది నుంచి 2వేలమంది లోపు సామాన్యభక్తులు,రాజులు మూడు నామాల దేవుడ్ని దర్శనం చేసుకున్న సంఖ్య నుంచి నేడు లక్షమంది భక్తులకు దర్శనంచేయించే స్థాయికి టిటిడి చేరింది. టిటిడి గణాంకాలను బట్టి చూస్తే తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య ఏపాటిగా రెట్టింపవుతుందో అర్థమవుతుంది. మహంతుల పాలన నుంచి 1933లో టిటిడి పాలన అధికారుల పాలకమండలి చేతికి వచ్చింది. అప్పటి నుంచి క్రమేణా పెరుగుతున్నభక్తులకు తగ్గట్లు ఆ దేవదేవుని దర్శనం చేయిస్తున్నారు. 1951వ సంవత్సరంలో రోజుకు సరాసరి 619మంది భక్తులు వెంకన్నను దర్శనం చేసుకున్నారు. ఏడాదిలో 2.26 లక్షలమంది వరకు భక్తులు మాత్రమే సాఫీగా కులదైవాన్ని దర్శించుకునేవారు. ఆ తరూవాత 1961లో రోజుకు 3,197 మంది భక్తులు పెరిగారు.ఏడాదంతా 11.67లక్షలమంది భక్తులకు దర్శనం చేయించారు. ఇలా ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 1971లో రోజువారీగా 9,299మంది భక్తులకు దర్శనం చేయించగా సంవత్సరం పూర్తిగా 33.94 లక్షలమందికి మాత్రమే దర్శనం చేయించగలిగారు. 1981లో రోజుకు 21,786మంది లెక్కన ఏడాదిలో 79.52లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.ఇదే తరహాలో ఏరోజుకారోజు పెరుగుతున్న భక్తులు, ఏడాదిలో రెట్టింపయిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు 1991లో రోజుకు 32,332మంది భక్తులు లెక్కన ఏడాదిలో 1,18,01,000మందికి దర్శనం చేయిస్తూ వచ్చారు. 2001లో అనూహ్యంగా పెరిగిన సామాన్యభక్తుల రద్దీతో రోజుకు గోవిందుని దర్శనానికి 65వేలమంది భక్తులకు చేరారు. సంవత్సరమంతా 2,37,25,000మంది దర్శనం చేసుకోగలిగారు. ఈసంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ వస్తోంది. 2011లో రోజుకు సరాసరి 70వేలమంది భక్తులకు మహాలఘులోనే గోవిందుని దర్శనం చేయించేలా ప్రణాళికలు అమలు



చేసి ఏడాదిలో2,55,50,000మంది భక్తులు దర్శనం చేయించారు. 2019వ సంవత్సరానికి ఏడుకొండల వెంకన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. ఆ ఏడాది రోజుకు75వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా మార్పులుచేసి,ఏడాదిలో 2,75,08,084మందికి దర్శనం కల్పించారు.ఇలా ఏడాదికేడాది శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో టిటిడి కూడా తమవంతుసేవలను రెట్టింపు చేస్తూ మార్పులు చేర్పులకు శ్రీకారం చుడుతోంది. సాఫీగా,తోపులాటకు ఆస్కారం లేకుండా భక్తులు క్యూలైన్ల లోంచి కంపార్టుమెంట్లలోనికి చేరుకునేలా వందల సంఖ్యలో ఉద్యోగులు, సిబ్బంది సేవలందిస్తున్నారు.కొండపై 30వేల మంది భక్తులకు మించితే వసతి కూడా దుర్లభంగా మారింది. సామాన్యభక్తులు తిరుపతిలోనే వసతి సౌకర్యం పొందిబసచేసేలా వినూత్నంగా కార్యాచరణ అమలుచేస్తున్నారు. "ఏడుకొండలవాడా...వేంకటరమణా,ఆపదమొక్కులవాడా....అనాథరక్షకా గోవిందా,గోవింద"అంటూ తిరుమలకొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న సామాన్య భక్తులకు సత్వరదర్శనమ్ కల్పించే ఉన్నతాశయంతో తిరుమల తిరుపతి దేవస్థానమ్ తీసుకున్న సంస్కరణలతో సామాన్య భక్తుడు సంతృప్తి చెందుతున్నాడు. సాధారణ రోజుల్లోనేగాక వారాంతం,ప్రత్యేక పర్వదినాల్లో ఏడుకొండలకు చేరుకున్న భక్తులు గంటలతరబడి క్యూలైన్లలో, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచిఉండాల్సిన అవసరం లేకుండా సమయనిర్దేశిత సర్వదర్శన ఉచితటోకెన్ల జారీతో సామాన్య భక్తులు రెండుమూడుగంటల్లోపే ఇష్టదైవాన్ని దర్శించుకుని పులకించిపోతున్నారు. దాదాపు ఎనిమిదినెలల తరువాత టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి సుదీర్ఘ ఆలోచనలతో ,పక్కాప్రణాళికలతో అమలుచేసిన ఈ టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లతో తెలుగు రాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, ఒరిస్సా,ఢిల్లీ తదితర రాష్ట్రాలనుంచి భక్తులు తమ తిరుమల యాత్రను ముందుగానే రూపొందించుకుని చక్కగా ఆ దేవదేవుడి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతున్నారు. టైమ్‌స్లాట్ అమలుకాకముందు 30వేలమందికిపైగా భక్తులు సంఖ్య కొండపైకి చేరితే కంపార్టుమెంట్లు దాటి వెలుపల ఐదు కిలోమీటర్లు వరకు గోగర్భండ్యామ్,శిలాతోరణం వరకు భక్తులు అదనపు క్యూలైన్లలోనికి చేరుకోవాల్సిన పరిస్థితి ఉండేది. సామాన్య భక్తులకు కలియుగప్రత్యక్షదైవమ్ దివ్యమంగళ స్వరూప దర్శనాన్ని సకాలంలో, సత్వరం చేయించేందుకు టిటిడి పెద్దలువేసిన మరో అడుగులో ఉదయత్పూర్వం వేళ 5.15గంటల నుంచి 8గంటల వరకు అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో ప్రస్తుతం అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పూర్తిగా సంస్కరణలు తీసుకువస్తూ,డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజులపాటు ఉదయం 8గంటలకు బ్రేక్ సమయాన్ని అమలుచేసేలా సాంకేతికంగా సిద్ధమయ్యారు.ఈ మార్పుతో రద్దీరోజుల్లోనేగాక సాధారణ రోజుల్లోనూ వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో రాత్రిసమయంలో నిరీక్షించే భక్తులకు తెల్లవారుజామున 3.30గంటలకే వెంకన్న దర్శనభాగ్యం కలగనుంది. ఉదయం 8గంటల వరకు నిరంతరాయంగా సామాన్య భక్తుల సర్వదర్శనం అమలుచేసే అవకాశంకలిగింది. తిరుమల తిరుపతి దేవస్థానమ్ అమలుచేస్తున్న పలురకాల దర్శనాల్లో రోజువారీగా సరాసరి 80వేలమందికిపైగా భక్తులకు మహాలఘులో జయవిజయుల వరకే అనుమతించి గోవిందుని దర్శనం చేయిస్తున్నారు. ఇందులో ప్రస్తుతం అమలవుతున్న టైమ్ స్లాట్ సర్వదర్శన టోకెన్లు శని,ఆది,సోమ, బుధవారాల్లో రోజుకు 25వేల టోకెన్లు, మంగళ,గురు,శుక్రవారాల్లో రోజుకు 15వేల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేస్తుం డటంతో పొందిన భక్తులు అదేరోజు నిర్దేశిత సమయానికి గంటముందు కొండపైకి చేరుకుని సకాలంలో ఇష్టదైవాన్ని దర్శించుకో గలుగుతున్నారు.దీనివల్ల వసతి ఇబ్బందులు కూడా తగ్గాయి. చాలావరకు భక్తులు తిరుపతిలోనే వసతిపొందుతున్నారు. ఇక 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లద్వారా రోజుకు 30వేలమంది వరకు భక్తులు, విఐపి బ్రేక్, శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్, ఆర్జితసేవలు ,సుపథం ప్రవేశ మార్గందర్శనాలు మొత్తం కలిపి సుమారుగా ఆరువేల మంది భక్తులు వరకు తిరుమలకు చేరుకుంటున్నారనేది టిటిడివర్గాల అంచనా. ఎటువంటి టోకెన్లు,దర్శన టిక్కెట్లు లేని భక్తులు మరో 20వేలమందివరకు నేరుగా సప్తగిరులకు చేరుకుంటున్నారు. ఈ భక్తులు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రద్దీలేని రోజుల్లో నాలుగుగంటల్లో, రద్దీ పెరిగితే 20గంటల వరకుకూడా నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఇప్పటికే సామాన్యభక్తుల అంగప్రదక్షణ టోకెన్లు, వృద్ధులు, దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు పూర్తిస్థాయి లో ఆన్‌లైన్‌లోనే జారీచేసి సకాలంలో సేవలందుకునేలా చూస్తున్నారు. టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు అమలవుతున్న నవంబర్ 1నుంచి కొండపైకి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య గమనిస్తే నవంబర్ 1న 72,176మంది భక్తులు, 2న 68,995మంది, 3న 70,263మంది, 4వతేదీ 63,670మంది, 5వతేదీ 82,604మంది,6న 84,211భక్తులు, 7న 74,094మంది, 8న 22,423మంది(చంద్రగ్రహణంకారణంగా),9న 66,946 మంది, 10వతేదీ 61,304మంది, 11న శుక్రవారం రోజు 57,104మంది మహాలఘులో దర్శనం చేసుకున్నారు. ●

# మరో ఆధిక్య పోరు..

తమిళనాడు

ఎ.వి.వి ప్రసాద్

ఎవరు ఎక్కువ?అనే తూకం మొదలు పెడితే అది ఎన్ని తీవ్ర పరిణామాలకైనా దారితీయవచ్చని తమిళనాడు, కేరళ, తెలంగాణలో రాజకీయ వాతావరణం పరిశీలిస్తే అర్థమవుతుంది. గవర్నర్ రాష్ట్రానికి ప్రథమ పౌరుడు. అది రాజ్యాంగం ద్వారా ఆయనకు లభించిన ప్రత్యేకహోదా. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎన్నుకొన్న వ్యవస్థ.గవర్నర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు తలెత్తకూడదని అనలేం కానీ,తలెత్తితే మాత్రం అవాంఛనీయ పరిణామాలు రెండు వ్యవస్థలూ ఎదుర్కొనవలసి వస్తుందనీ, తద్వారా పాలనలో కొన్ని చిక్కులు తలెత్తుతాయనీ, అనిపిస్తుంది. గతవారం అటు కేరళలోను,ఇటు తమిళనాడులోను రెండు తీవ్ర పరిణామాలు సంభవించాయి. గవర్నర్‌గా ఉన్న ఆర్ఎన్ రవి తమకు వద్దంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రపతికి లేఖరాయడంతో ఆ ఉదంతం పెద్దసంచలనం సృష్టించింది. వెంటనే గవర్నర్‌ను మార్చాలంటూ రాష్ట్రపతికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గత బుధవారం (9,నవంబరు) పంపిన 9 పేజీల లేఖను స్టాలిన్ తరువాత మీడియాకు విడుదల చేస్తూ,వెంటనే ఆయన్ని వెనక్కి పిలవాలని రాష్ట్రపతిని కోరినట్లుగా తెలిపారు. డిఎంకె ఎంపీలతోపాటు రాజ్యసభ, లోక్‌సభలోని మరో 46మంది ఎంపిలు కూడా ఆ వినతి పత్రంపై సంతకాలు చేయడం గమనించవలసిన అంశం.ఆ వినతిపత్రం కాపీని కేంద్రహోంమంత్రి అయిన అమిత్ షాకు కూడా పంపించారు. అప్పటి నుంచి నాలుగైదు రోజులుగా ప్రభుత్వం, గవర్నర్ మధ్య రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. అటు కేరళలోనూ ఇదే పరిస్థితి. విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదా నుంచి గవర్నర్‌ను తప్పించే బిల్లును కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఆమోదిస్తూ,దానికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను జారీ చేయవలసిందిగా గవర్నర్‌నే కోరింది.అంటే గవర్నర్‌ను ఛాన్సలర్‌హోదా నుంచి తొలగించే బిల్లును ఆమోదించాలని ఆ గవర్నర్‌నే కోరిందన్నమాట. గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ ఆర్డినెన్స్ జారీ చేయకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తామంటూ పినరై విజయన్ ప్రభుత్వం ప్రకటించడంతో కేరళలో ఈ ఉదంతం కూడా పెనుసంచలనమే సృష్టిస్తోంది. ఇలా కేరళ,తమిళనాడులో గవర్నర్ల వ్యవస్థపై ఇంత తిరుగుబాటు జరుగుతున్న సమయంలోనే తెలంగాణలో కూడా గవర్నర్- రాష్ట్రప్రభుత్వం మధ్య గండి మరింత పెద్దదయింది. గవర్నర్ తమిళిసై మీడియా సమావేశం పెట్టి, తన ఫోన్‌ను ప్రభుత్వం ట్యాప్ చేయిస్తున్నదనే అనుమానం కలుగుతున్నట్లుగా చెప్పడంతో ఇప్పుడు అది కూడా పెనుదుమారమే రేపుతోంది. దక్షిణాది మూడు రాష్ట్రాలలో గవర్నర్లు-ప్రభుత్వాల మధ్య వివాదాలు విద్యావ్యవస్థకు చెందినవే కావడం, గమనించవలసిన మరో అంశం.విశ్వవిద్యాలయాలలో వైస్ ఛానలర్లు, ఇతర అధ్యాపక సిబ్బంది నియామకాలు ఎక్కువగా వివాదాస్పదమవుతున్నాయి. కేరళలో 10 విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లకు గవర్నర్ జారీచేసిన షోకాజ్ నోటీసు వివాదాస్పదం కాగా,తెలంగాణలోనూ వర్సిటీ నియామకాల వ్యవహారమే ఉభయుల మధ్య వివాదాలకు కారణమవుతోంది. తమిళనాడులోనూ ఇదేపరిస్థితి. ప్రభుత్వం పంపిన 20బిల్లులు గవర్నర్ వద్దపెండింగ్‌లో ఉండిపోయాయి. ఆరు నెలలు దాటుతున్నా గవర్నర్‌వాటికి ఆమోదముద్ర వేయడం లేదనీ, ఇలా అయితే పాలనసాగడం కష్టమనీ స్టాలిన్ ఆరోపణ. గవర్నర్ చేసే ప్రకటనలు రాష్ట్రంలో శాంతిభద్రతలను విచ్ఛిన్నం చేసేవిగా ఉన్నాయని కూడా ముఖ్యమంత్రి అభియోగం.ఎంపీలు కూడా గవర్నర్‌ను నిశితంగా విమర్శిస్తున్నారు. ఆ బిల్లులను పెండింగ్‌లో ఎందుకు ఉంచవలసి వచ్చిందో గవర్నర్ చెప్పకపోవడంకూడా అనేక అనుమానాలకు తావిస్తోంది. మద్య నిషేధం వంటి ప్రజ లకు పనికివచ్చే బిల్లులపై కూడా గవర్నర్ ఆమోదముద్ర పడడం లేదనీ, ఇలా అయితే పరిపాలన స్తంభిస్తుందనీ స్టాలిన్ అంటున్నారు. పెండింగ్‌లో ఉన్న 20బిల్లులలో కొన్ని ముఖ్యమైనవి ఉన్నాయనీ,వాటిలో నీట్‌కు సంబంధించిన బిల్లుకూడా ఉన్నదనీ ఆయన అంటున్నారు. ఇదిఆలోచించవలసిన విషయమే. గవర్నర్ కారణం ఏదైనా,ప్రజావసరాలకు సంబంధించిన అంశాలు వెంటవెంటనే పరిష్కారమైతేనే పరిస్థితులు అదుపులో ఉంటాయి. వైద్యకళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహిస్తున్న జాతీయ అర్హత ప్రవేశపరీక్ష (నీట్) నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని స్టాలిన్ ప్రభుత్వం కోరుతోంది. దానికోసం అసెంబ్లీలో రెండుసార్లు తీర్మానం చేశారు కూడా. ఆ తీర్మానం ప్రతిని రాష్ట్రపతికి ఆమోదానికి పంపకుండా గవర్నర్ రవి చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉంచడంతో అది ఇప్పుడు రాకీయంగా ప్రతికూల పరిస్థితిని సృష్టిస్తోంది. మూడువారాల క్రితం కోయంబత్తూరులో సంభవించినకారు పేలుడు కేసును ఎన్ఐఎకు అప్పగించకుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నదంటూ గవర్నర్ రవి ఆరోపిస్తున్నారు. ఈ కేసు ఆయనకు సంబంధించిన వ్యవహారం కాదనీ, అనవసరంగా గవర్నర్ జోక్యంచేసుకుంటూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారనీ స్టాలిన్ఆరోపిస్తున్నారు. ఇలా గవర్నర్, సిఎం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తుండడంతో రాజకీయాలలో ఉన్నవారందరికి మంచి కాలక్షేపం దొరికినట్లవుతోంది. మాజీ ఐపిఎస్ అధికారి అయిన గవర్నర్ రవి పాలనాయంత్రాంగం లొసుగులను బహిరంగంగానే విమర్శించడంతో అదికూడా వివాదాస్పద మవుతోంది. ఈ మూడు రాష్ట్రాలలోను నియామకాలే ఎక్కువగా విమర్శలను ఎదుర్కొంటున్నాయి.ఆ లొసుగులను గవర్నర్లు ప్రశ్నించడాన్ని ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి.ఎక్కడో అక్కడ వాటికి ఫుల్‌స్టాప్ పడకపోతే పాలన నిజంగానే స్తంభిస్తుంది. ప్రజాస్వామ్యవిధానంలో అది శ్రేయస్కరం కాదు గనుక సామరస్య ధోరణిలో గవర్నర్లు, ప్రభుత్వాలు పయనించడం చాలా అవసరం. ●



ఆర్.ఎన్.రవి

# బైడెన్‌కు చెక్‌పెడుతున్న మధ్యంతర ఎన్నికలు

అమెరికా

గన్ని మోహన్

ప్రపంచదేశాలను నిత్యం శాసిస్తూ ఆంక్షలు విధిస్తూ తన గుప్పిట్లోకి తీసుకునేందుకు శాయశక్తులా కృషిచేసే అమెరికాలో జరిగిన మధ్యంతర ఎన్నికలు ఇపుడు ప్రపంచదేశాల్లో ఆసక్తిని రేపుతున్నాయి. ఎన్నికైన అధ్యక్షుడు రెండేళ్లు పూర్తిచేసుకున్నతర్వాత సెనేట్, ప్రతినిధుల సభలకు ఈఎన్నికలు జరుగుతాయి. ఒకవిధంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షుల పనితీరుకు ఈఎన్నికలు రిఫరెండమ్ వంటివేనని చెప్పాలి. అమెరికాలోని ఉభయసభలకు జరిగే ఈ మధ్యంతర ఎన్నికలు ప్రస్తుత ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తాయి. వాస్తవానికి ఇపుడుజరిగిన మధ్యంతర ఎన్నికల్లో రెండేరెండుపార్టీలమధ్య పోటీ ఉంది. రెండు చట్టసభల్లోను రిపబ్లికన్లు,డెమొక్రాట్లమధ్యనే ఈ పోటీ ఎదురవుతోంది. ప్రస్తుతం ప్రతినిధులసభలో డెమొక్రాట్లకే స్వల్పమార్జిన్‌ఉంది. ఈ ఎన్నికలతో ఏ నిమిషంలో అయినా రిపబ్లికన్లు పైచేయి సాధించే ఛాన్స్ కూడా లేకపోలేదు. ఇక ప్రతినిధులసభలో చట్టాలుచేస్తే ఏచట్టాలపై ఓటువేయాలో ప్రతినిధులసభ నిర్ణయిస్తుంది. వాటిని ఆమోదించడం లేదా తిరస్కరించే హక్కు సెనేట్‌కు ఉంటుంది.అధ్యక్షుడు చేసిన నియామకాలను సెనేట్ నిర్ధారిస్తుంది.అత్యంత అరుదుగానే అధ్యక్షుడికి వ్యతిరేకంగా విచారణజరపవచ్చు. ప్రతి రాష్ట్రానికి ఇద్దరు సెనేటర్లు ఆరేళ్లపదవీకాలానికి ఎన్నికవుతారు. ప్రతినిధులసభకు రెండేళ్లపదవీకాలంతో చిన్నచిన్న జిల్లాలనుంచి ప్రతినిధులుగా ఎన్నికవుతుంటారు. ఈ నెలలోనే ప్రతినిధులసభ, సెనేట్‌లో మూడోవంతు స్థానాలు,ప్రధానరాష్ట్రాలకు గవర్నర్, స్థానిక అధికారుల సీట్లకు ఎన్నికలుజరుగుతాయి. ప్రస్తుతం 435 మంది ప్రనిధులసభలో డెమాక్రాట్లకే ఐదుసీట్లు ఎక్కువ ఉన్నాయి. 36మంది సెనేటర్లు గవర్నర్లను ఎంపిక చేస్తారు. ప్రస్తుతంఎన్నికల్లో డెమొక్రాట్లకు 44శాతం, రిపబ్లికన్లకు 40శాతం మద్దతు ఉంటుందని సర్వేల్లో తేలింది. ఎగ్జిట్‌పోల్స్‌లో చూస్తే రిపబ్లికన్లకే హవా ఉంటుందని తేలింది. పెన్సిల్వేనియా, కాలిఫోర్నియా, ఓహియో, నార్త్‌కరోలినా వంటిరాష్ట్రాలు ఇపుడు ఎన్నికల రేసులో కీలకంగా ఉన్నాయి. 30సీట్లకు ప్రతినిధులసభలో గట్టిపోటీ ఉంటుంది. సెనేట్‌లోని 35స్థానాల్లో నాలుగు సీట్లకుపోటీ ఎక్కువ ఉంటుంది. నెవాడా,ఆరిజోనా,జార్జియా, పెన్సిల్వేనియాస్థానాల్లోనే ఈ పోటీ ఉంటుందని అంచనా. ఈ మధ్యంతర ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత కీలకం అవుతుంది.సహజంగానే అధ్యక్షుడిపార్టీకి బలం తగ్గుతుంది. అదే ఇపుడు బైడెన్‌కు ఆందోళన కలిగించే అంశం. ఓటర్లమధ్య బైడెన్‌కు ఆమోదం రేటు 50శాతంకంటే తక్కువగానే ఉంది.ఎన్నికల్లో విజయం సాధిస్తే బైడెన్ తన పాలసీలు కొనసాగిస్తారు. హెల్త్ కేర్ కార్యక్రమాలు, వాతావరణ మార్పులు, అబార్షన్ హక్కులు పరిరక్షణ, గన్ కల్చర్‌ను అదుపుచేయడం వంటివి ముఖ్య బాధ్యతలుగా బైడెన్‌కు నిలుస్తాయి. ఇపుడు సెనేట్, ప్రతినిధుల సభ వేటిలో రిపబ్లికన్లు పెరిగినా బైడెన్‌కు చెక్‌పెట్టే వీలుంటుంది. దర్యాప్తు కమిటీలపై పట్టుపెంచుకోగలుగుతారు. దీనివల్ల అమెరికా క్యాపిటల్‌పై దాడి చేసిన కేసు ముగిసే అవకాశంకూడా లేకపోలేదు. రిపబ్లికన్లకు పట్టుపెరిగితే జోబైడెన్ చిన్నకొడుక్కి చైనా వ్యాపార సంబంధాలు, ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికా దళాలవిరమణ, బైడెన్ కొత్తనియామకాలు చేయడం కూడా కష్టం కావచ్చు. అలాగే బైడెన్ విదేశాంగ విధానాలకు కూడా ఆటంకాలు కలుగుతాయి. బైడెన్‌కు ఏకైకమార్గం వీటో హక్కు. ఈ హక్కును ఉపయోగించుకుని రిపబ్లికన్ల పట్టును వీగిపోయేలా చేసుకునే వీలుంటుంది. బైడెన్ పగ్గాలుచేపట్టిన తర్వాత వలసలు, నేరాలు, జీవన వ్యయం పెరుగుదల ప్రధాన అంశాలుగా రిపబ్లికన్లు ప్రచారం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, వలసలు హింసాత్మక నేరాలవైపు తిప్పేందుకు చేసేప్రయత్నాలు ఫలిస్తాయా అన్నది ఇపుడు వేచిచూడాల్సిందే. మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు మెజార్టీ సాధిస్తే బైడెన్ తన విధానాలతో ముందుకుపోతారు.ముఖ్యంగా ఉక్రెయిన్‌కు సాయం విషయంలో మరింత ముందడుగు ఉంటుంది.ఇటీవలి ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన ప్రతినిధులు కూడా మధ్యంతర ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారు.ఇది జోబైడెన్‌కు కలిసొచ్చేఅంశం. అధ్యక్ష ఎన్నికల్లోకూడా భారతీయులకు అత్యంతప్రాధాన్యం ఇచ్చిన బైడెన్ ప్రతివిభాగంలోను భారత మూలాలున్న వ్యక్తులకు ఉన్నతకొలువుల్లో ప్రాధాన్యంఇచ్చారు. భారతీయ మూలాలున్న ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ కావడం కూడా బైడెన్‌కు ప్రతి విభాగంలోను కలిసొచ్చింది. చైనాతో సంబంధాలు, తైవాన్‌పై చైనా సైనికచర్యకు ధీటుగా అమెరికా తైవాన్‌కుఇచ్చే వత్తాసు వంటివి కూడా కీలకంగా మారతాయి. బైడెన్ పాలనా పగ్గాలు చేపట్టి రెండేళ్లు పూర్తయినతర్వాత జరిగిన ఈ మధ్యంతర ఎన్నికలు రానున్న అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలకు దిక్సూచి వంటివి.రానున్న రెండేళ్లు పాలనలో అధికారపార్టీ మరింత అప్రమత్తంగా వ్యవహరించేందుకు ఈ ఎన్నికలు తోడ్పాటు నిస్తాయి. అందుకే ప్రస్తుత అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరింత రక్షణాత్మక వ్యూహంతో ముందుకుపోతుండాలి. ఉత్తరకొరియా, ఇరాన్, రష్యా, చైనా వంటి దేశాల పట్ల అనుసరించే వ్యూహాలు ప్రస్తుతం ఈ ఎన్నికల పైనా ప్రభావం చూపిస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ఆసియా, ఐరోపా దేశాలతో ఉన్న దౌత్య, వాణిజ్య సంబంధాలు కూడా ఇపుడు బైడెన్ సర్కారుకు కీలకం అవుతున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ ప్రాభవాన్ని కట్టడి చేయాలంటే అగ్రరాజ్యం అధ్యక్షుడు మరింత ముందుచూపుతో కొనసాగాల్సిన పరిస్థితులు అలుముకున్నాయి. మరీ ముఖ్యంగా చైనాతో ముదురుతున్న విభేదాలను పరిష్కరించుకోవడంలోనే ఇపుడు బైడెన్ పాలనా దక్షతకు గీటురాయి అవుతుంది.మొత్తంగాచూస్తే ఈ మధ్యంతర ఎన్నికలు జోబైడెన్ దార్శనికత,పాలన తీరుకు దర్పణం పడతాయని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ●



బైడెన్

# గగనతలాన్ని శాసిస్తున్న భారతీయ మహిళలు



యేచన్ చంద్రశేఖర్

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో మహిళల పురోగతి కోసం రాజారామ మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, జ్యోతిరావ్ పూలే, పెరియార్ ఇ.వి రామస్వామి లాంటి ప్రముఖులు చేసిన అవిరళ కృషి ఫలితంగా వివిధ రంగాల్లో భారతీయ మహిళలుతమ ప్రతిభను చాటుకుంటున్నారు.విమానయాన రంగంలో,ముఖ్యంగా 15శాతం మహిళా కమర్షియల్ పైలట్లతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు గల దేశాల జాబితాలో అభివృద్ధి చెందిన అమెరికా,ఇతర ఐరోపా దేశాలను తోసిరాజని ప్రథమ స్థానంలో ఉంది. కాగా ఇతర దేశాల్లో ఇది కేవలం ఐదు శాతం మాత్రమే కావడం గమనార్హం. కేవలం పౌరవిమాన రంగంలోనే కాక భారత వైమానిక దళంలో సైతం అత్యధిక మహిళా పైలట్లు గల దేశంగా భారత్ ముందువరుసలో ఉంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 146 దేశాల సూచీలో లింగ సమానత్వం ఆధారంగా 135వ స్థానంలో ఉన్న భారత్ విమానయాన రంగంలో మాత్రం ఈ గణాంకాలను తలకిందులు చేయడం ఒకింత ఆశ్చర్యం కలిగించక మానదు. గత రెండున్నర దశాబ్దాలలో దేశీయ విమానయాన రంగంలో పెను మార్పులు సంభవించాయి.కరోనా వైరస్‌ప్రభావం తగ్గి అంతర్జాతీయ సరిహద్దుల ఆంక్షలుసడలించడం, జెట్ ఎయిర్వేస్ ఈ యేడాది చివర్లో తిరిగి ప్రారంభం కానుండడంతోపాటు దేశంలోనే తక్కువఛార్జీలతో మధ్యాదాయ వర్గాలవారికి విమానయానం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏడు ఆగస్టు 2022న 'ఆకాశ ఎయిర్' తన సేవలను ప్రారంభించడంతో దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణీకుల సంఖ్య క్రమేపీ కరోనా ముందుస్థితికి చేరుకుంటోంది. దీంతో ఒక్కసారి కమర్షియల్ పైలట్లకు డిమాండ్ పెరిగిపోయింది. కాగా ప్రపంచంలోనే అత్యధిక శాతం మహిళా పైలట్లతో మనదేశం అగ్రస్థానంలోఉంది. ఫిబ్రవరి 2022లో లోక్‌సభలో పౌరవిమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ దేశంలోని మొత్తం కమర్షియల్ పైలట్లలో 15శాతం మంది మహిళలుకాగా ఇతర దేశాల్లో అది ఐదుశాతం మాత్రమే అని వివరించారు. ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఉమెన్ ఎయిర్లైన్ పైలట్స్2020 గణాంకాల ప్రకారం 29.9 శాతంతో భారత్ తరువాత రెండవస్థానంలో ఐర్లాండ్ 9.8 శాతంతో మూడవ స్థానంలో దక్షిణాఫ్రికా, 6.9 శాతంతో నాల్గవ స్థానంలో కెనడా, 6.9శాతంతో జర్మనీలు ఉన్నాయి. కాగా అమెరికాలో 5.4 శాతం, బ్రిటన్‌లో 4.7 శాతం మాత్రమే మహిళా పైలట్లు ఉన్నారు. భారత్‌లో సాధారణ చిన్నతరహా ప్రాంతీయ విమానయాన సంస్థలు అత్యధికంగా 13.9 శాతం ఎక్కువమంది మహిళా పైలట్లకు ఉపాధి కల్పిస్తుండగా కార్గో (సరుకు రవాణా) సంస్థలు మాత్రం 8.5 శాతం మంది మహిళా పైలట్లకు ఉపాధి కల్పిస్తున్నట్లు సర్వే వెల్లడించింది. మారుతున్న కాలమాన పరిస్థితుల ప్రకారం పౌర విమానయాన రంగం దేశ ఆర్థికవ్యవస్థలో కీలక ప్రధాన పోషిస్తోందన్నారు.దేశీయ అవసరాలకు తగ్గట్టుగా త్వరలోనే కమర్షియల్ పైలట్ల నియామక నిబంధనలలో అవసరమైన మార్పులు చేసి అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో లైసెన్స్ ప్రక్రియను సరళీకృతం చేస్తామన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం దేశంలో 33 దేశీయసరుకు రవాణా టెర్మినల్స్, 15 కొత్త పైలట్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు డ్రోన్లపై దృష్టిసారించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని తెలిపారు.ప్రభుత్వ అవిశ్రాంత కృషిఫలితంగా మహిళలు గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో తమ ఉనికిని చాటుకోవడమే కాక అత్యాధునిక యుద్ధవిమానం 'రఫేల్' కూడా అవలీలగానడుపుతూ కదనరంగంలో పురుషులతో సమానంగా శత్రువులతో తలపడుతున్నారు.2016 సంవత్సరంలో పౌర విమానయాన విధాన ప్రకటనతో భారతదేశ పౌర విమానయాన రంగం ముఖచిత్రం సమూలంగా మారడం ప్రారంభమయింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో విమానాశ్రయాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కొత్త పునాదిపడింది. నష్టాల్లో పూడుకుపోయి సిబ్బంది జీతభత్యాలుకూడా చెల్లించలేక ఖాయిలాపడిన ఎయిర్ ఇండియాలో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రైవేట్ భాగస్వామి నుంచి ప్రభుత్వానికి రూ.2,700 కోట్లు లభించింది. 2016 సంవత్సరంలో ప్రాంతీయ కనెక్టివిటీ పథకంద్వారా చిన్న నగరాల మధ్య విమాన రాకపోకలపై దృష్టిసారించడంతోపాటు 'ఉడాన్'



పథకం ద్వారా తక్కువ ధరలకు విమాన టికెట్లు అందుబాటులోకి తేవడంతో 2022జనవరి నాటికి కేవలం రూ.2500టికెట్ ఛార్జీలతో 87లక్షల మంది ప్రయాణికులు విమానాల్లో ప్రయాణించారు. ఈ చర్యల వల్ల యువతకు విమానయాన రంగంలో ఉపాధి అవకాశాలకు తలుపులు తెరుచుకున్నాయి. జనవరి 2021లో భారత మహిళా పైలట్ కెప్టెన్ జోయా అగర్వాల్ పూర్తి మహిళా సిబ్బందితో కూడిన విమానంలో ప్రధాన పైలట్‌గా ప్రపంచంలోనే అత్యధిక గగనతల దూరమైన శాన్‌ఫ్రాన్సిస్కో నుండి బెంగళూరుకు ఉత్తర ధృవం మీదుగా ఏకధాటిగా 16వేల కిలోమీటర్లు విమానం నడిపినందుకుగాను ప్రతిష్టాత్మక శాన్‌ఫ్రాన్సిస్కో మ్యూజియంలో చోటుదక్కించుకున్నారు.మ్యూజియంలోని 25 గ్యాలరీలలో ఏకైక మానవమాత్రురాలు కెప్టెన్ జోయా అగర్వాల్ కావడం గమనార్హం. ఆమె2013లో బోయింగ్ 777 విమానాన్ని నడిపిన అతిపిన్న వయస్కురాలిగా ప్రపంచ రికార్డు నెలకొల్పారు. కరోనా వైరస్ ప్రళయతాండవం సృష్టిస్తున్న వేళ 'వందే భారత్'మిషన్‌లో భాగంగా సరైన టెస్టింగ్, వ్యాక్సిన్ కూడా అందుబాటులో లేని సమయంలో తమ ప్రాణాలను పణంగాపెట్టి అమెరికా,ఇతర విదేశాలలో చిక్కుకున్న భారతీయులను తరలించే పనిలో నిమగ్నమయ్యారు.ఆగస్టు 2021లో అఫ్ఘనిస్థాన్ తన గగనతలంపై నుండి ప్రయాణించడానికి నిషేధం విధించడంతో భారత్ నుండి నేరుగా అమెరికా, కెనడాలకు విమానాలు నడపడానికి భారీగా జెట్ ఇంధనం ఖర్చవడంతోపాటు ఇతర నిర్వహణఖర్చులు పెరిగిపోయాయి.ఈ పరిస్థితిని అధిగమించడానికి భారత్‌నేరుగా ఢిల్లీ నుండి నెవార్క్, న్యూయార్క్, చికాగోలకు క్లిష్టమైన 'హిందూకుష్' పర్వతశ్రేణుల మీదుగావిమానాలు నడపిన సమయంలో ఆమె ఆ విమానాలకు సహచర పైలట్‌గా విధులు నిర్వహించారు. 1989లో ప్రపంచంలోనే అతిపిన్న వయసులో కమర్షియల్ ఎయిర్ లైన్ కెప్టెన్‌గా ఘనత సాధించిన మరో భారతీయ మహిళ నివేదిత భాసిన్ మాట్లాడుతూ తాను ఉద్యోగంలో చేరిన తొలినాళ్లను గుర్తుచేసుకుంటూ తాము ప్రయాణిస్తున్న విమానాన్ని ఒక మహిళా కెప్టెన్ నడుపుతున్నదన్న విషయం తెలిస్తే అభద్రతా భావంతో ప్రయాణికులు కంగారుపడతారని, వారికి కనపడకుండా కాక్‌పిట్‌లోకి వెళ్లమని సూచించేవారని అన్నారు. ఆమె కెప్టెన్‌గా ప్రస్థానాన్ని మొదలుపెట్టి విజయవంతంగా మూడు దశాబ్దాలు పూర్తికావడంతో ఇప్పుడు మనదేశంలో మహిళా పైలట్లు సర్వసాధారణ విషయంగా మారింది. కమర్షియల్ పైలట్‌గా ఇప్పటికే పరిశ్రమలో గుర్తింపు పొందిన భాసిన్ మాట్లాడుతూ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు చోటుచేసుకుంటున్న విధివిధానాలతో పాటు కుటుంబ సభ్యుల సహకారం కూడా ఈరంగంలో మహిళలు రాణించేందుకు దోహ దమవుతున్నట్లు అభిప్రాయపడ్డారు. 1948లో భారత రక్షణ మంత్రిత్వశాఖ సౌజన్యంతో ఏర్పాటైన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఎందరో మహిళలకు విమానయాన రంగాన్ని తమవృత్తిగా ఎంచుకోవడానికి ప్రేరణ కలిగిస్తోంది. ఎన్‌సిసిలోని వాయు విభాగం విద్యార్థులకు తేలికపాటి విమానాలు నడపడంలో శిక్షణ ఇస్తుంది. ఖరీదైన కమర్షియల్ పైలట్ శిక్షణను ఔత్సాహిక మహిళలకు అందించేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు కల్పిస్తుండగా హోండా మోటార్ లాంటి కంపెనీలు కొన్ని 18నెలలపాటు భారత విమానయాన శిక్షణాకేంద్రాలలో ఉచిత శిక్షణ ఇప్పించడంతోపాటు ఉద్యోగావకాశాలు కూడా కల్పిస్తున్నాయి. ఫ్లోరిడిలోని ఎంబ్రీరిడిల్ ఏరోనాటికల్ యూనివర్సిటీ వైవిధ్య కార్యక్రమాల బోధనా నిపుణుడు ప్రొఫెసర్ మిషెల్ హాల్లేరన్ మాట్లాడుతూ భారత్‌లో దశాబ్దాల క్రితమే సైన్స్,టెక్నాలజీ, ఇంజినీరింగ్, మాథమెటిక్స్ రంగాలలో మహిళలకు ప్రాతినిథ్యం కల్పిస్తుండగా అమెరికాలో మాత్రం పైలట్లు ఇతర సాంకేతిక నిపుణులకు ఏర్పడుతున్న తీవ్ర కొరత కారణంగా ఇప్పుడిప్పుడే విమానయానరంగంలో వైవిధ్య కార్యక్రమాల కోసం నియామకాలు ప్రారంభమయిందన్నారు. కాగా భారత వైమానిక దళం 1990లోనే హెలికాప్టర్లు, సరుకురవాణా విమానాలకోసం మహిళలను నియమించడం ప్రారంభించింది. ఇండిగో సంస్థ గర్భవతులుగాఉన్న సమయంలో మహిళాపైలట్లు, ఇతర సిబ్బందికి అన్నివిధాలా రక్షణ కల్పించిగ్రౌండ్ విధులు నిర్వహించేలా,చట్టప్రకారం 26వారాలపాటు పూర్తి వేతనంతో కూడిన ప్రసూతి సెలవు ఇవ్వడమే కాక శిశువు సంరక్షణ కోసం క్రెచ్ సదుపాయం కూడా కల్పిస్తుంది. సమాన అవకాశాలు లభిస్తే భారత మహిళలు కేవలం ఇంటినే కాదు సుసంపన్నమైన, గర్వించదగ్గ దేశాన్ని సైతం నిర్మించగలరన్న విషయాన్ని భారత పౌర విమానయాన రంగంలో భారత వాయుసేనా దళంలో తమ ప్రతిభను చాటుకుంటూ చరిత్ర సృష్టిస్తున్నారు. ●

(రచయిత: మాజీ రాష్ట్ర కార్యదర్శి)

# అగ్రవర్ణపేదల రిజర్వేషన్ల తీర్పుపై రివ్యూపిటిషన్

## తమిళనాడులో అఖిలపక్ష సమావేశంలో తీర్మానం

**చెన్నై,నవంబరు 12:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ దాఖలుచేయాలని తమిళనాడులోని అఖిలపక్ష పార్టీల సమావేశంలోనిర్ణయించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆధ్వర్యంలో శనివారం అన్ని శాసనసభా పక్ష పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో 103వ రాజ్యాంగసవరణను వ్యతిరేకిస్తూ అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తీర్మానం ప్రకారం రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూపిటిషన్ వేయాలని నిర్ణయించారు. ఎఐఎడిఎంకె, బిజెపిలు సమావేశం నుంచి బాయ్‌కాట్‌చేసారు. మాజీ సిఎం ఓ పన్నీర్‌సెల్వం విభాగం కూడా ఈ సమావేశంలో పాల్గొనలేదు. కాంగ్రెస్, పిఎంకె, ఎండిఎంకె, విసికె, సిపిఎం, సిపిఐ, మణితనేయ మక్కల్ కట్చి, తమిళగవల్‌వురిమై కట్చి, కొంగునాడు మక్కల దేశీయ కట్చిలు ఈ సమావేశంలోపాల్గొన్నాయి.



సామాజిక న్యాయం అనే ప్రాథమిక సూత్రానికి ఈ రిజర్వేషన్లనిర్ణయం ఉందని, తమిళనాడు ప్రభుత్వం ఈ వాదనను బలంగా వినిపించాలని సమావేశంలో సిఎం స్టాలిన్‌ను కోరారు. 142వ రాజ్యాంగసవరణ సామాజిక న్యాయసూత్రాలను విచ్ఛిన్నంచేస్తుందని నేతలుపేర్కొన్నారు. ఈసవరణను ఆమోదించినట్లుయితే సామాజిక న్యాయం కొరవడుతుందన్నారు. సామాజికంగాను, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు ఇపుడు ఆర్థికంగా కూడా వెనుకబడినవారేనని ఆదిశగా చర్యలుచేపట్టాలన్నారు. 1992లోనే తొమ్మిది మందిసభ్యులున్న రాజ్యాంగ ధర్మాసనం ఆర్థికప్రాతిపదికన రిజర్వేషన్లు చెల్లనేరవని కొట్టివేసిందని స్టాలిన్ చెప్పారు. గతంలోకూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై అనేక పర్యాయాలు ఇదే ప్రస్తావించిందని తెలిపారు. ఏడాదికి ఎనిమిది లక్షల ఆదాయపరిమితి ఉన్నవారిని ఆర్థికంగా వెనుకబడిన కోటాలో చేర్చారని, అంటే నెలకు 66,6000 సంపాదిస్తున్నవారుకూడా ఆర్థికంగా నిరుపేదలేనా రోజుకు 2222 సంపాదించేవారు పేదలు ఎలా అవుతారని, బిజెపి ప్రభుత్వం ఇపుడు రెండులక్షలు సంపాదించేవారు ఆదాయపుపన్ను చెల్లించనవసరంలేదని చెపుతోందని, ఇపుడు ఎనిమిది లక్షలు సాలీనా ఆదాయం ఉన్నవారు ఎలా నిరుపేదలవుతారని ముఖ్యమంత్రి తెలిపారు. ఇది నిరుపేదల రిజర్వేషన్ కాదని, కేవలం అగ్రకులాలకు రిజర్వేషన్ మాత్రమేనని ఆయన అన్నారు. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ఈ సదస్సు తీర్మానానికి మద్దతునిచ్చింది. జాతీయ స్థాయిలో సుప్రీంకోర్టు తీర్పును పార్టీ స్వాగతిస్తే తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కెఎస్ అళగిరి సైతం తీర్పును స్వాగతించారు. అయితే సదస్సుకు హాజరయిన కాంగ్రెస్ రివ్యూపిటిషన్ వేయాలన్న తీర్మానానికి మద్దతిచ్చింది.

# మోడీ స్టేడియం పేరును మారుస్తాం




## గుజరాత్‌లో కాంగ్రెస్ కుమ్మరించిన ఎన్నికల హామీలు

**అహ్మదాబాద్, నవంబరు 12:** గుజరాత్‌లో తాము అధికారంలోకి వస్తే అహ్మదాబాద్‌లో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ స్టేడియం పేరును మారుస్తానని కాంగ్రెస్ హామీ ఇస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ రాబోయే అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేస్తూ అందులో సుమారు 10 లక్షల ఉద్యోగాలుకల్పిస్తామని, ముఖ్యంగా మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. అంతేకాకుండా అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియం పేరును సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంగా మారుస్తానని చెప్పింది. ఈ మేరకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అధికారికంగా అమలు చేసే ప్రయత్నం చేస్తాం అని నొక్కి చెప్పారు. అలాగే మహిళలు, వితంతువులు, వృద్ధులకు నెలకు రూ.2వేలు చొప్పున మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సుమారు 3 వేల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని, పైగా బాలికలకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ఉచిత విద్యను అందిస్తామని పార్టీ తెలిపింది. అంతేకాకుంగా దాదాపు రూ.3లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, 300 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి నిరుద్యోగ యువకుడికి నెలవారీ రూ.3వేల జీవన భృతి, 500రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇస్తాం అంటూ మ్యానిఫెస్టోని విడుదల చేశారు. గుజరాత్‌లోని ప్రస్తుతం బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం అవినీతికి బాధ్యత వహిస్తోందంటూ విమర్శలు గుప్పించారు. అదే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గత 27 యేళ్లలో అవినీతికి సంబంధించిన అన్ని ఫిర్యాదులను సేకరించి దోషులపై కేసులు నమోదు చేస్తామని గెహ్లాట్ చెప్పారు. అయితే గుజరాత్‌లో డిసెంబర్ 1, 5 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ గుజరాత్ఎన్నికలకు సీనియర్ పరిశీలకులుగా ఉన్నారు. అహ్మదాబాద్‌లోని రాష్ట్రపార్టీ కార్యాలయంలో ఆయన మేనిఫెస్టోను విడుదలచేసారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీచైర్మన్ దీపక్ బబారియా మాట్లాడుతూ పార్టీ మేనిఫెస్టోరూపకల్పనకు రాష్ట్రంలోని 65 లక్షలమందిప్రజలనుంచి అభిప్రాయాలుసేకరించిందని చెప్పారు. పార్టీనేత రాహుల్‌గాంధీసూచించినట్లుగా మేనిఫెస్టో రాబోయే ప్రభుత్వ రాజపత్రంగా ఉండాలన్న రీతిలోరూపొందించినట్లు తెలిపారు. అధికారంలోకి రాగానే మేనిఫెస్టో తమ పార్టీ పవిత్ర పత్రంగా భావిస్తామని రాజస్థాన్ సీఎం కూడా ఈసందర్భంగా వెల్లడించారు. కొత్త పింఛన్ విధానాన్ని రద్దుచేసి గుజరాత్‌లో పాత పింఛన్ పద్ధతినే ప్రవేశపెడతామని గెహ్లోత్‌చెప్పారు. ఖాళీగా ఉన్న పదిలక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామని చెప్పారు. రూ.పదిలక్షలవరకూ ఉచిత వైద్యచికిత్స ఖర్చులు ప్రభుత్వపరిధిలోని ఆసుపత్రుల్లో అందిస్తామని, అవసరమైన విద్యార్థులకు రూ.20వేలవరకూ ఉపకారవేతనాలు, ప్రస్తుతం వసూలుచేస్తున్న ఫీజుల్లో 25శాతం కోత విధిస్తామని చెప్పారు. వేతనజీవులు, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారికి వృత్తిపన్నునుంచి రాయితీ కల్పిస్తున్నట్లు బబారియా వెల్లడించారు. గోసంరక్షణ, గోశాలల నిర్మాణంకోసం వెయ్యికోట్లతో నిధి ఏర్పాటుచేస్తామని, పార్టీ మత్స్యకారులకు మూడులక్షలవరకూ రుణాలను మాఫీచేస్తుందని తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 830, ఐదుగురు మృతి
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,65,643

**హైదరాబాద్,నవంబర్12:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 830 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,65,643కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41, 22,562మంది కోలుకోగా 12,553 మంది దేశంలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30, 528కు చేరినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారి నపడి కోలు కుంటున్న వారి(రికవరీ రేటు) 98. 78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81, 34,150కి చేరగా,79,84,581మంది కోలుకున్నారు.

## 52 మంది ఓటర్ల కోసం ప్రపంచంలోనే ఎత్తైన పోలింగ్ కేంద్రం




**సిమ్లా, నవంబరు 12:** ప్రపంచంలోనే ఎంతో ప్రత్యేకత కలిగిన పోలింగ్‌స్టేషన్ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉంది. అత్యంత ఎత్తయిన ప్రాంతంలో ఈ స్టేషన్ ఉంది. రాష్ట్రంలోని తాషిగ్యాంగ్, స్పిటిలో ఆ స్టేషన్ ఏర్పాటుచేసారు. ఆ పోలింగ్ స్టేషన్ 15,266 అడుగుల ఎత్తులో ఉంది. అంత ఎత్తులో ఒక పోలింగ్‌బూత్‌ప్రపంచంలో ఎక్కడా లేదు. శనివారం జరగనున్న హిమాచల్ ఎన్నికలకోసం ఈకేంద్రం ఏర్పాటుచేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 7884 కేంద్రాలున్నాయి. కొండప్రాంతాల వారికోసం ప్రత్యేక బూత్‌లు ఏర్పడ్డాయి. కేవలం 52 మందికోసం అత్యంత ఎత్తులో తాషిగ్యాంగ్‌పోలింగ్‌బూత్ ఏర్పాటుచేసారు. దివ్యాంగ, సీనియర్ సిటిజన్ ఓటర్లకోసం ఆబూత్‌ను మోడల్ పోలింగ్ స్టేషన్‌గా మార్చారు. ఇక్కడ వందకు వందశాతంపోలింగ్‌జరిగేలా చేయాలని అధికారులు ధీమాగా ఉన్నారు. మొత్తం 68 నియోజకవర్గాలకు ఒకే విడతపోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటలు దాటేసమయానికి 49శాతం పోలింగ్‌జరిగింది. బరిలో ఉన్న 412 మంది అభ్యర్థులు తమతమ విజయావకాశాలను పోలింగ్ సరళిని బట్టి బేరీజువేసుకుంటున్నారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ వ్యాప్తి

## 64 కోట్లకు చేరిన కరోనా బాధితులు - 66.14 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. వైరస్ వ్యాప్తి చిన్నదేశాల్లో విస్తారంగా ఉంది. ప్రతి పదిలక్షల జనాభాలో 82,113 మందికి వైరస్ సోకి 849 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.14 లక్షలమందిచనిపోయారు. మరో 35,745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.51 లక్షలమంది చనిపోయారు. మరో 7648 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 22.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.57 లక్షలమందిచనిపోయారు. మరో 7832 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 11.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 29.91 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.57 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 14.92 లక్షలమందిచనిపోయారు. మరో 9203 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 58.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.46 కోట్లమందికి కరోనా సోకి 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,105 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,44,282 మందిపరిస్థితి మరింత విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,967 మంది చనిపోయారు.

రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.19 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చేరి వైరస్‌తో బాధపడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 21,832మందిచనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా 2,07,631 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.



## సిడ్నీ తీరంలో కలకలం.. క్రూయిజ్ నౌకలో 800 కరోనా కేసులు !

**కాన్‌బెర్రా, నవంబరు 12:** ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ అదుపులోకి వచ్చినట్లే కనిపించినా, మనం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు వెల్లడిస్తున్నారు. తాజాగా దాదాపు 800 మంది కరోనా బాధితులతో ఉన్న ఒక క్రూజ్ నౌక ఆస్ట్రేలియాలోని సిడ్నీ తీరంలో నిలిపివేయాల్సి వచ్చింది. అందులో 4,600 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. న్యూజిలాండ్ నుంచి బయలుదేరిన ఈ నౌక పేరు మేజెస్టిక్ ప్రిన్సెస్ క్రూజ్ షిప్.

12 రోజుల సముద్రయానంలో భాగంగా సగం ప్రయాణంలో భారీ ఎత్తున కేసులు వెలుగుచూడడం ప్రారంభమైందని క్రూజ్ ఆపరేటర్ కార్నివాల్ ఆస్ట్రేలియా వెల్లడించింది. వైరస్ బారినపడిన కొందరిలో లక్షణాలు కనిపించడం లేదు. మరికొందరిలో వ్యాధి తీవ్రత స్వల్పస్థాయిలో ఉందని తెలిపింది.

# భారత్ - ఏసియన్ స్మారక శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో

## ఉక్రెయిన్ విదేశాంగమంత్రి కులెబాతో జైశంకర్ భేటీ

**నామ్‌పెన్హ్, నవంబరు 12:** ఉక్రెయిన్ విదేశాంగమంత్రి డిమిట్రోకులెబాతో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ శనివారం భేటీ అయా ్యరు. వీరిద్దరు ఇటీవల సంభవించిన పరిణామాలతోపాటు అణ్వాయుధ ఆందోళనలు, ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధానికి ముగింపుపలికే అవకాశాలపై చర్చించారు. కాంబోడియా రాజధాని నామ్‌పెన్హ్‌లో జరుగుతున్న భారత్-ఏసియన్ సదస్సు నేపథ్యంలో విదేశాంగమంత్రి జైశంకర్.. ఉ క్రెయిన్ విదేశాంగమంత్రి డిమిట్రోకులేబాను కలుసుకున్నారు. భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తో తాను భేటీ అయ్యానని, తమ ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సహకార సంబంధాలతోపాటు ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న యుద్ధానికి ముగింపు పలికే సానుకూల వాతావరణానికి గల అవకాశాలపై చర్చలు జరిపామని డిమిట్రో కులెబా అన్నారు. అలాగే తమ దేశంపై రష్యా కొనసాగిస్తున్న ఘోరమైన దాడులను తక్షణమే ఆపివేయాలని, ఉక్రెయిన్ నుంచి అన్ని రకాల సైనిక దళాలను ఉపసంహరించుకోవాలని, అంతేకాకుండా శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉండాలని తాను ఈ చర్చల సందర్భంగా స్పష్టం చేశానని ఆయన అన్నారు. తమ చర్చల్లో అంతర్జాతీయ ఆహార భద్రతపైకూడా దృష్టి కేంద్రీకరించామని అన్నారు. ఇకపోతే.. ఉక్రెయిన్ విదేశాంగమం త్రి కులేబాను కలవడం చాలా ఆనందకరమని భారత విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు. తమ ఇరువురి భేటీ సందర్భంగా అణ్వాయుధ ఆందోళనలు, ధాన్యం సేకరణపై చొరవ చూపడం, ప్రస్తుత సంఘర్షణ సమయంలో ఇటీవల నెలకొన్న అన్ని పరిణమాలు చర్చకు వచ్చాయని జైశంకర్ ట్వీట్ చేశారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య రోజురోజుకూ శత్రుత్వాలు పెరిగిపోతుండడంపై అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో భారత విదేశాంగమంత్రి జైశంకర్ రష్యాలో రెండు రోజులపాటు పర్యటించిన తర్వాత ఉక్రెయిన్ విదేశాంగమంత్రి కులెబాతో జైశంకర్ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకున్నది. గత ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగిన తర్వాత రష్యాలో జైశంకర్ పర్యటించడం ఇదే తొలిసారి. కాంబోడియా రాజధాని నామ్‌పెన్హ్‌లో జరుగుతున్న 17వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం, ఆసియా-ఇండియా స్మారక శిఖరాగ్ర సమావేశానికి వచ్చిన ప్రతినిధి బృందానికి భారత్ ఉపాధ్యక్షుడు జగ్‌దీప్‌ధన్‌ఖండ్‌తోపాటు విదేశాంగమంత్రి జైశంకర్ కూడా ఉన్నారు.




ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన యుద్ధాన్ని ఇంతవరకు భారత్ ఖండించలేదు. దౌత్యసంబంధాల ద్వారా, ఉభయ దేశాలు పరస్పర చర్చలు జరపడం ద్వారానే ప్రస్తుత సంక్షోభానికి తెరపడు తుంది. ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌లో ఘర్షణలు మొదలై నప్పటి నుంచే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటు రష్యా అధ్యక్షుడు పుతిన్, అటు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీలో చాలాసార్లు ఫోన్‌లో మాట్లాడారు. అలాగే అక్టోబరులో ఉజ్బెక్ నగరం సమర్‌ఖండ్‌లో జరిగిన షాంఘై సహకారం సంఘం సమావేశాల నేపథ్యంలోనూ ద్వైపాక్షి చర్చల సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భారత్ ప్రధాని మోడీ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పలకాలని నొక్కి చెప్పారు.

ప్రస్తుత యుగం యుద్ధాల యుగం కాదని ప్రధాని మోడీ అంటూ అంతర్జాతీయంగా నెలకొన్న ఆహార ధ్యానాలు, ఇంధన సంక్షోభాల నుంచి గట్టెక్కేందుకు పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన అవసరముందన్నారు. అలాగే గత అక్టోబరు 4న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ ఫోన్‌తో మాట్లాడిన సందర్భంగా సైన్యంతో అన్ని పరిష్కారాలు సాధ్యం కావని, రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన అంతానికి, యుద్ధం ముగింపునకు అవసరమైన శాంతి ప్రయత్నాలకు సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.



## జిఎస్‌టి ఎగవేత దారులపై దాడులు
### ఏకకాలంలో 150 ప్రాంతాల్లో సోదాలు

**అహ్మదాబాద్, నవంబరు 12:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ నోట్ల కట్టలు గుట్టలు గుట్టలుగా దాడుల్లో పట్టుబడుతున్నాయి. ఎన్నికల కరెన్సీ సంగతి అటుంచితే జిఎస్‌టి ఎగవేస్తున్న సంస్థలను భారీ ఎత్తున గుర్తించారు. గుజరాత్ జిఎస్‌టి సాయంతో రాష్ట్ర ఎటిఎస్ అధికారులు సంయుక్తంగా పన్నులు ఎగవేతకు పాల్పడుతున్న పలుసంస్థలపై దాడులుచేసారు. మొత్తం రాష్ట్రంలో 150 ప్రాంతాల్లో ఈ దాడులు సోదాలుజరిపారు. యాంటి టెర్రిజం స్క్వాడ్ సాయంతోనిర్వహించిన ఈ దాడుల్లో భారీ ఎత్తున నగదు పట్టుకోవడంతోపాటు పన్నుల ఎగవేత కూడా తీవ్రస్థాయిలోనే ఉంది. సూరత్ అహ్మదాబాద్, జామ్‌నగర్; భారుచ్, భావ్‌నగర్ ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో పన్నుల ఎగవేత ఎక్కువ ఉన్నట్లు తేలింది. అంతర్జాతీయ రూట్లలో సొమ్ములు బదలాయిస్తున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు గతనెల 22వ తేదీన గుజరాత్ ఎటిఎస్ ఒక బోగస్ అంతర్జాతీయ రాకెట్‌ను ఛేదించి నలుగురు వ్యక్తులను అరెస్టుచేసింది. అహ్మదాబాద్‌లోని న్యూ నరోడా ప్రాంతంలో ఈ నలుగురు నకిలీపాస్‌పోర్టులు,వీసాలు జారీ చేస్తున్నారు.

# బాబా రామ్‌దేవ్‌కు మరో షాక్ !
## పతంజలికి చెందిన 5 మందులపై నిషేధం

**న్యూఢిల్లీ, నవంబరు 12:** యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు మరోమారు షాక్ తగిలినంతపనైంది. బాబా రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి కంపెనీ తయారు చేస్తున్న 5 రకాల మందులపై నిషేధం విధిస్తూ ఉత్తరాఖండ్ ఆయుర్వేద, యునాని సర్వీసెస్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దివ్య మధుకృతి, దివ్య ఇగ్రిడ్ గోల్డ్, దివ్య థైరోగ్రిడ్, దివ్య బిబిగ్రిడ్, దివ్య లిడిమ్ అనే 5 ఔషధాల ఉత్పత్తిని వెంటనే నిలిపి వేయాలని ఉత్తరాఖండ్ ఆయుర్వేద మరియు యునాని సర్వీసెస్ అథారిటీ అక్రడిటింగ్ అధికారి డాక్టర్ జిసిఎస్ జంగ్‌బంకి పతంజలిని ఆదేశించారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్‌కు విరుద్ధంగా ఉన్నందున ఈ మందులను నిషేధించినట్లు ఉత్తరాఖండ్ ఆయుర్వేదిక్ మెడిసిన్స్ కంట్రోల్ అథారిటీ తెలిపింది. ఈ 5 మందులు మధుమేహం, కంటి దెబ్బతినడం, థైరాయిడ్, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ కోసం అందిస్తున్నారు. దివ్య మధుకృతి, దివ్య ఇగ్రిడ్ గోల్డ్, దివ్య థైరోగ్రిడ్, దివ్య పిపిగ్రిడ్, దివ్య లిడిమ్ అనే 5 ఔషధాల కూర్పుపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించామని ఉత్త



రాఖండ్ ఆయుర్వేద, యునాని సర్వీసెస్ అథారిటీ అక్రిడిటేషన్ అధికారి డాక్టర్ జిసిఎస్ జంగ్‌బాంగి తెలిపారు. ఒక వారంలో తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ 5 ఔషధాల ఉత్పత్తిని ప్రారంభించవద్దని పతంజలి కంపెనీని ఆదేశించినట్లుగా ఆయన వివరించారు. కేరళకు చెందిన వైద్యుడు కెవి బాబు చేసిన ఫిర్యాదు మేరకు ఉత్తరాఖండ్ ఆయుర్వేద, యునాని సర్వీసెస్ అథారిటీ అక్రిడిటేషన్ అధికారి డాక్టర్ జిసిఎస్ జంగ్‌బాంగి తెలిపారు. ఒక వారంలో తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ 5 ఔషధాల ఉత్పత్తిని ప్రారంభించవద్దని పతంజలి కంపెనీని ఆదేశించినట్లుగా ఆయన వివరించారు. కేరళకు చెందిన వైద్యుడు కెవి బాబు చేసిన ఫిర్యాదు మేరకు ఉత్తరాఖండ్ ఆయుర్వేద, యునాని సర్వీసెస్ కమిషన్ చర్యలు చేపట్టింది. తన ఫిర్యాదులో, పతంజలి కంపెనీ ఇచ్చిన ప్రకటనలో తమ ఉత్పత్తి ఐ డ్రాప్స్ గ్లాకోమా, క్యాటరాక్ట్‌లతో సహా వివిధ వ్యాధులను నయం చేస్తుందని పేర్కొంది. ఈ వ్యాధులకు ఈ ఔషధాన్ని ఉపయోగిస్తే, అది దృష్టిని కోల్పోవచ్చు. ఇలాంటి ప్రకటనలు మానవ జీవితానికి ప్రమాదకరమని ఆయన అన్నారు. కానీ పతంజలి కంపెనీ ఇచ్చిన సమాధానంలో, దివ్య ఫార్మసీ ద్వారా తయారు చేయబడిన అన్ని మందులు ప్రభుత్వం అందించిన నాణ్యత, నాణ్యత నియంత్రణతో తయారు చేయబడ్డాయని వివరించారు.


వైద్య ప్రపం చంలో గందరగోళం, భయంతో వ్యాపారం చేసే వారు తమపై ఇలాం టి ఆరోపణలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆయుర్వేద మందులకు వ్యతిరేకంగా మాఫియా ముఠా అని చేస్తున్నట్లు స్పష్టమ వుతోందన్నారు. ఈ కుట్రను బట్టబయలు చేస్తామని నాథ్ అన్నారు.

## మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్, బైడెన్ పోటాపోటీ

**వాషింగ్టన్, నవంబరు 12:** మెరికాలో జరుగుతున్న మధ్యంతర ఎన్నికలు రిపబ్లికన్లు, డెమొక్రాట్లమధ్య పోటాపోటీగా ఉన్నాయి. అమెరికా సెనేట్‌పై పట్టుసాధించే దిశగా జోబైడెన్ డెమొక్రాట్లు దూసుకుపోతున్నారు. అదేతరహాలో రిపబ్లికన్ల ప్రతినిధి డొనాల్డ్‌ట్రంప్ 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలకు పోటీచేయాలన్న నిర్ణయాన్ని ప్రకటించేందుకు సిద్ధం అవుతున్నాడు. డెమొక్రాటిక్ సెనేటర్ మార్క్ కెల్లీ ఆరిజోనానుంచి మళ్లీ ఎన్నికయ్యారు. దీనితో సెనెట్‌లో డెమొక్రాట్లకు 49 స్థానాలున్నాయి. నెవాడా, జార్జియా స్థానాల్లో పోటీ మరింత క్లిష్టంగా ఉంది. ఆరిజోనాలో కెల్లీ ప్రత్యర్థి బ్లేక్ మాస్టర్స్ ఓటమిని అంగీకరించలేదు. ఈ ఫలితాలు ఓట్ల మోసం, కుంభకోణంతో కూడుకున్నదని ప్రకటించారు. అయితే అధ్యక్షుడు జోబైడెన్ మాత్రం కెల్లీకి ఫోన్‌చేసి అభినందించారు. ఇదిలా ఉంటే ట్రంప్‌వద్ద సుదీర్ఘ కాలం సలహాదారుగాపనిచేసిన జాసన్ మిల్లర్ మాట్లాడుతూ ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతున్నారని తెలిపారు. మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ల తరపున ప్రచారంచేస్తూనే రానున్న సార్వత్రిక ఎన్నికలకు బాటలు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది. వచ్చే మంగళ వారమే రిపబ్లిక్ ప్రతినిది ట్రంప్ తాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి రెడీ అని ప్రకటిస్తారని మిల్లర్ తెలిపారు. 2020 లోనే బైడెన్ చేతిలో ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే.

## ఒక్కరోజులోనే హరించుకుపోయిన యువబిలియనీర్ సంపద
### విధిలేక దివాలా దరఖాస్తుచేసుకున్న 30 ఏళ్ల క్రిప్టో సిఇఒ


**వాషింగ్టన్, నవంబరు 12:** ఒకప్పుడు బ్లూంబర్గ్ బిలియనీర్స్ సూచీలో టాపర్‌గా ఉన్న యువ బిలియనీర్ ఆస్తులు ఒక్కరోజులోనే హరించుకుపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. 30 ఏళ్ల యువ బిలియనీర్ ఎఫ్‌టిఎక్స్ సహవ్యవస్థాపకుడు శామ్ బ్యాంక్‌మాన్‌ఫ్రీడ్‌కు 26 బిలియన్ డాలర్ల సంపద ఉండేది. తన క్రిప్టోసామ్రాజ్యం పతనం కావడంతో శుక్రవారం ఆయన సిఇఒగా రాజీనామాచేయడంతోపాటు దివాలా పిటిషన్‌కూడా దాఖలుచేసాడు. ఒకప్పుడు ఆయన ఆస్తులు 26 బిలియన్ డాలర్లకుపెరిగాయి. క్రిప్టోపతనంతో ఇపుడు సంపద 16 బిలియన్ డాలర్లకు చేరింది. డాలర్‌వన్ క్రిప్టోలో 70శాతం వాటాతో ఫ్రీడ్‌మాన్ కొనసాగాడు. జనవరిలోన 8 బిలియన్ డాలర్ల ట్రేడింగ్ తర్వాత బ్యాంక్‌మాన్ వాటా రాబిన్‌హుడ్ మార్కెట్స్ ఇంక్‌లో 500 మిలియన్ డాలర్లుగా అంచనావేసారు. అంతా కేవలం క్రిప్టోపతనంతోనేదివాలాదశకు చేరాడు. కంపెనీ ఎఫ్‌టిఎక్స్ దివాలా పిటిషన్‌లో సిఇఒగా ఫ్రీడ్‌మాన్ రాజీనామాచేసారని, ఆయన స్థానంలో జాన్ జె రే త్రీ నియమితులయినట్లు వెల్లడించింది. దివాలా పరంగా కంపెనీ ఉద్యోగులురేకు తమ సహకారం అందిస్తున్నారని వెల్లడించింది. నగదు లభ్యత సంక్లిష్టం కావడంతో బ్యాంక్‌మాన్ ఫ్రీడ్ సామ్రాజ్యం మొత్తం కూలిపోయింది. యుఎస్ ఎక్ఛేంజి ఎఫ్‌టిఎక్స్‌డాట్‌యుఎస్‌లో ప్రకటనచేస్తూ కస్టమర్లు తమతమ పొజిషన్లను వెంటనే ముగించుకోవాలని కూడా సందేశాలు పంపించారు. ట్రేడింగ్ కొన్నిరోజులపాటు నిలిపివేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. బహామాస్‌లో ఎఫ్‌టిఎక్స్ డాట్‌కామ్‌పరంగా అధికారులు స్థానిక ట్రేడింగ్ అనుబంధ సంస్థల లావాదేవీలను స్తంభింపచేసారు.



# గుజరాత్ అసెంబ్లీ పోరు - పటీదార్లపైనే ఆప్ ఆశలన్నీ

## బిజెపి బలాన్ని దెబ్బకొట్టే యత్నం

**గాంధీనగర్, నవంబరు 12:** గుజరాత్ అసెంబ్లీ పోరు రసవత్తరంగా సాగుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వ్యతిరేకంగా ఓవైపు కాంగ్రెస్, మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ పోరాడుతున్నాయి. దీంతో ఇరుపార్టీల్ని ఎదుర్కొనేందుకు అపసోపాలు పడుతున్న బిజెపి, చివరికి వీరి మధ్య ఓట్ల చీలికతో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తోంది. అయితే అదే సమయంలో బిజెపికి మద్దతుదారులుగా ఉన్న పటీదార్లను ఈ సారి తమవైపు తిప్పుకునేందుకు ఆప్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బిజెపికి పోటీగా పటీదార్లకు అత్యధిక సీట్లు కేటాయిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ గతంలో రిజర్వేషన్ల పోరు సందర్భంగా బిజెపి వ్యవహరించిన తీరును ఓటర్లకు గుర్తు చేస్తోంది. గత




ఎన్నికల్లో పటీదార్ల ఉద్యమం సందర్భంగా వారికి రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన బిజెపి దాన్ని నెరవేర్చలేదు. దీంతో పాటు పటీదార్ల ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది యువత ఇప్పటికీ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఈ పరిస్థితిని సొమ్ము చేసుకునేందుకు ఆప్ గట్టిగా ప్రయత్నిస్తోంది. 2015లో పటీదార్ ఉద్యమం సందర్భంగా గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వం వారిని అణగదొక్కేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఇది హింసాత్మకంగా మారడంతో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి పటీదార్లు బిజెపికి దూర మవుతూ వస్తున్నారు. ఆ సమయంలోనే ఈ ఉద్యమాన్ని నడిపించిన హార్ధిక్ పటేల్ కూడా కాంగ్రెస్‌లోకి వెళ్లారు. అయితే ఆ తర్వాత కాంగ్రెస్ కంటే బిజెపియే నయమని భావించింది.

# నెల్లూరులో విద్యార్థినిపై స్కూల్ పిఆర్ఓ అసభ్య ప్రవర్తన

## పాఠశాలపై తల్లిదండ్రుల దాడి - విద్యాసంఘాల ఆందోళన - నిందితునికి దేహశుద్ధి, పోలీసులకు అప్పగింత

## ఫాక్టో, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు - రిమాండ్‌కు తరలింపు

**నెల్లూరురూరల్, నవంబరు12 ప్రభాతవార్త:** చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని మంచి మార్గాన తీర్చిదిద్ది భవిష్యత్తుకు బంగారు బాట వేయాల్సిన కొన్ని ప్రాథమిక విద్యాలయాలు ప్రస్తుతం అందుకు భిన్నంగా నడుస్తున్నాయి.


స్కూల్ యాజమాన్యంతో మాట్లాడుతున్న విద్యాసంఘాలు

విద్యాలయమే సభ్యసమాజం తలదించుకునేలా కీచక నిలయం కావడం సర్వత్రా చర్చనీయాంశమయింది. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని రూరల్ పరిధిలోని కొత్తూరు స్థానిక విజయలక్ష్మినగర్‌లో నెలకొన్న స్కూల్‌లో శనివారం వెలుగులోకి వచ్చిన చిన్నారిపై స్కూల్ పిఆర్వో అసభ్య ప్రవర్తన సంఘటన సంచలనానికి కేంద్రబిందువయింది. బాల్య విద్యాభ్యాసానికి సంబంధించి అటు తల్లిదండ్రులు, ఇటు సభ్యసమాజాన్ని ఈసంఘటన ఆలోచింపజేసింది. పోలీసులు, తల్లిదండ్రుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి...స్థానిక స్కూల్‌లో బ్రహ్మానందనాయుడు అనే వ్యక్తి పిఆర్ఓగా పనిచేస్తున్నారు. ఆయన స్థానిక పాఠశాల్లో నాలుగో తరగతి చదువుతోన్న మైనర్ బాలికపై కన్నేశారు. గత రెండు నెలలుగా ఆచిన్నారిని వేధించడం మొదలుపెట్టారు. ఈమేరకు విద్యార్థిని తల్లిదండ్రులు సమస్యను స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళారు. విచారించి, న్యాయం చేయడంలో స్కూల్ యాజమాన్యం ఘోరంగా విఫలమయింది. ఆచిన్నారి గత రెండ్రోజులుగా బడికి వెళ్ళక పోయినా విద్యార్థిని ఎందుకు రావడం లేదన్న అంశాన్ని యాజమాన్యం క ా ల ం క ం ష ం గా విచారించలేకపోయింది. ఈనేపథ్యంలో శనివారం విద్యార్థిని తల్లిదండ్రులు స్కూలు వద్ద ఆందోళన వ్యక్తం చేయగా సహచర విద్యార్థుల కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు స్పందించారు. యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు. నిందితునికి దేహశుద్ధి చేశారు. పోలీసులకు అప్పగించారు. పాఠశాలపై దాడి చేశారు. అద్దాలు తదితరాలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు రంగప్రవేశం చేశాయి. స్కూలు గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు రాస్తారోకో చేశారు. అయిదో నగర పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈమేరకు విద్యార్థి సంఘాల నాయకులు, పోలీసులకు మధ్య తోపులాటలు జరిగాయి. ఆందోళన కారులను తొలగించేందుకు పోలీసులు ప్రయత్నించారు. సంఘటనకు కారణమయిన పాఠశాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

**ఫ్యాక్టో చట్టం కింద కేసు నమోదు: సిఐ** ప్రయివేటు పాఠశాల్లో జరిగిన సంఘటనకు సంబంధించి ఫ్యాక్టో చట్టం కింద కేసు నమోదు చేశామని అయిదవ నగర సిఐ నరసింహారావు ప్రకటించారు. నిందితునిపై ఎస్సీ, ఎస్టీ కేసులూ పెట్టామన్నారు. నిందితుణ్ని జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించామని, పూర్తిస్థాయిలో విచారించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

**విద్యాశాఖకు నివేదిక: ఎంఇఓ** ఘటనకు సంబంధించిన పూర్తి విచారణను చేపట్టామని నెల్లూరు మండల ఇన్‌చార్జ్ విద్యాశాఖాధికారి తిరుపాలు తెలిపారు. ఈమేరకు విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి పంపుతామన్నారు. ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. సోమవారం స్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాల్సిందేనన్నారు. అలాకాని పక్షంలో వారి గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు.


నేపాల్‌లో జరుగనున్న అంతర్జాతీయ ఈతల పోటీలకు సన్నద్ధమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు

# అంతర్జాతీయ ఈతల పోటీలకు సన్నద్ధమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, నవంబర్ 12, ప్రభాతవార్త :** ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఈతల పోటీల్లో ప్రతిభను ప్రదర్శిస్తూ రికార్డు సృష్టిస్తూ పతకాలు సాధించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు ఈసారి అంతర్జాతీయ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సన్నద్ధమయ్యారు. నేపాల్‌లోని పోఖ్రాలో ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగనున్న 7వ ఎస్‌బికెఎఫ్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు 11 మంది తరలివెళ్తున్నారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్ ఆధ్వర్యంలో నలుగురు మహిళలు, ఏడుగురు పురుషుల ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఐఎం విభాగాలను వయో కేటగిరుల్లో పోటీపడుతున్నారు. కోచ్ దంపతులు పాండురంగారావు-లక్ష్మి, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, పరిణం రమాదేవి, ఏనుగుల సీతరావమ్మ, రాయపూడి నీహారిక, తుమ్మడపు తిరుపతిరావు, చిట్యాల మోహనరావు, యండ్రాతి రామారావు, కె రామకేశవరావు, ఎన్ శ్రీనివాస్ ఈతల పోటీలకు తరలివెళ్తున్నట్లు అధ్యక్షులు శ్రీనివాసరావు, కోచ్ పాండురంగారావు వివరించారు. ఈటోర్నమెంట్స్‌కు టీమ్ కో-ఆర్డినేటర్‌గా అన్నంనేడి కళ్యాణ్ వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. స్విమ్మర్లకు ముక్త్యాల కెసిపి సిమెంట్స్ యాజమాన్యం, ప్రభుత్వవిప్-జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సహాయ సహకారాలు అందించినట్లు తెలుపుతూ వారికి కృతజ్ఞతలు వ్యక్తంచేశారు. ఈనెల 14వ తేదీన తెల్లవారుఝామున ఖమ్మం నుండి రైలు ప్రయాణంలో స్విమ్మర్లు బయలుదేరనున్నట్లు పేర్కొన్నారు. కాగా మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిన్నెల్లి పాండురంగారావు, కార్యదర్శి తేజావత్ కోటేశ్వరరావు, కోశాధికారి చింతలచెరువు హుస్సేన్, మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభినందనలు తెలియజేశారు.

# మహిళను మోసగించి రూ.7 వేలు కాజేసిన అపరిచితుడు

**జగ్గయ్యపేట, నవంబర్ 12, ప్రభాతవార్త :** అక్షరజ్ఞానం లేని ఒక కార్మిక మహిళ సహాయం కోరితే గుర్తుతెలియని ఒక అపరిచిత అగంతకుడు ఆమెను మోసగించి రూ.7 వేలు కాజేశాడు. అప్పటికే ఏటిఎం కేంద్రంలో తాను డబ్బులు డ్రాచేస్తున్నట్లు నటిస్తున్న అగంతకుడు మాటువేసి ఉన్నాడన్న విషయం ఆమె గమనించలేకపోయింది. జగ్గయ్యపేట పట్టణంలో జరిగిన ఈసంఘటన ఘరానా మోసగాళ్ళ వైనాన్ని తెలియజేస్తోంది. జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఒక మహిళ డబ్బు డ్రా చేసేందుకు వచ్చి సహాయం చెయ్యమని ఏటిఎం మిషన్ వద్దవున్న అగంతకుడిని కోరగా తన వద్దవున్న వేరే ఏటిఎం కార్డును ఆమెకు ఇచ్చి బ్యాంక్‌లో నగదు లేదంటూ పంపివేశాడు. ఎటిఎం నుండి బయటకు వచ్చిన మహిళకు కొద్ది క్షణాల్లోనే ఖాతాలోవున్న రూ.7 వేలు డ్రాచేసినట్లు మెసేజ్ రావటంతో కంగారుపడి పక్కనేగల బ్యాంకు లోనికి వెళ్ళి ఫిర్యాదుచేసింది. ఏటిఎం కార్డును పరిశీలించిన బ్యాంకు సిబ్బంది ఇది ఆమెది కాదని, వత్సవాయి అడ్రస్ చూపిస్తుందని చెప్పటంతో అగంతకుడు మోసంచేసినట్లు స్పష్టమైంది. కూలిపనులు చేసుకునే తనకు బ్యాంకు ఖాతాలో జీతం వేశారని, అవికాస్తా దుండగుడు లూటీచేశాడని వాపోయింది. ఆమె తండ్రికి జరిగిన సంఘటన సమచారం తెలియజేసింది. అయితే పోలీసులకు ఫిర్యాదుచేసి వారిచుట్టూ తిరిగేపరిస్థితి వద్దంటూ వారించటంతో ఆమె పోలీసులకు ఫిర్యాదుచేయకుండానే బాధ పడుతూగ్రామం వెళ్ళిపోయింది. సంఘటన వీడియో సిసి కెమేరాలో రికార్డు కావటంతో సమాజిక మాధ్య మాల్లో ఈనేర వీడియో వైరల్ అయ్యింది. ఫిర్యాదు అందరాలేదని పోలీసులు చెపుతుండటంతో ఈసంఘటన విచారణ లేకుండానే ముగిసింది మరి !

# సీమలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలక మండళ్లకు త్వరలో ఎన్నికలు

## ఎన్నికల ప్రక్రియ ప్రారంభం - కొత్త కమిటీలు ఏర్పడే వరకు ఆపద్ధర్మ మేనేజింగ్ కమిటీలే

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 12 ప్రభాతవార్త** దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ప్రస్తుతం కాలవ్యవధి దాటిన రైల్వే ఇన్స్‌ట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు నిర్వహించాలని సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. డివిజన్‌పరిధిలో కర్ణాటకలోనిరాయచూరు రైల్వే ఇన్స్‌ట్యూట్ పాలక మండలికి 2011 సెప్టెంబర్ నాటికి నిర్ణీత రెండేళ్ల కాల వ్యవధి పూర్తైందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, అనంతపురంజిల్లా గుంతకల్లు రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2019 ఆగస్టు నాటికి, గుత్తి రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2020 జూన్ నాటికి, కర్నూలు జిల్లా డోన్ రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2021 ఫిబ్రవరి నాటికి, కడప రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2021జూన్‌నాటికి, చిత్తూరు జిల్లా రేణిగుంట రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2019 సెప్టెంబర్ నాటికి, పాకాల రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2020 ఏప్రిల్ నాటికి, పాలక మండలిల నిర్ణీత కాల వ్యవధి పూర్తైనప్పటికి, ప్రాణాంతక కోవిడ్-19 కారణంగా ఎన్నికలు నిర్వహించనందున ఈ రైల్వే ఇన్స్‌ట్యూట్‌లకు త్వరలో తదుపరి ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించాలని, నిర్ణయించామని, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయినందున ప్రస్తుతం కాలవ్యవధి పూర్తైన పాలక మండలిలు, ఎన్నికలు పూర్తయి, కొత్త పాలక మండలిలు ఏర్పడే వరకు అపధర్మ మేనేజింగ్ కమిటీలుగా పనిచేస్తాయని పేర్కొంటూ, ఆర్థిక పరమైన విషయాల్లో ఎలాంటి జోక్యం చేసుకోరాదని, ఈ నెల 30లోగ విద్యుత్, నీటి సరఫరాకు సంబంధించిన బిల్లులు చెల్లించి నో డ్యూస్ సర్టిఫికెట్లను, 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచిప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ వరకు అడిట్ నివేదికలను, ఎలాంటి జాప్యం వహించకుండాఎన్నికలు జరిగే రైల్వే ఇన్స్‌ట్యూట్‌లకు ఓటర్ల జాబితాను ప్రదర్శించి ఎన్నికల నిర్వహణ కార్యాలయంలో అంద జేయాలని కార్యదర్శిలకు ఆయన ఈ మేరకు ఆదేశించారు.

# కొత్తగా వెయ్యి మత్స్యకార సంఘాల ఏర్పాటు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా వెయ్యి మత్స్యకార సహకార సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు తెలిపారు. అర్హులైన ప్రతీ మత్స్యకారుడికి సభ్యత్వం కల్పించేందుకు కొత్తగా సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ ఎంసిహెచ్‌ఆర్‌డిలో శనివారం మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసే 650 సంఘాల్లో సభ్యులకు నైపుణ్య పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. మరో 334 సంఘాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తియిందని చెప్పారు. 18 ఏళ్లు నిండిన మత్స్యకారులకు మూడు నెలల్లో సభ్యత్వం కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలన్నారు. వీరందరూ ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని వివరించారు. కాళేశ్వరం నీటితో ప్రతీ చెర్వు కళకళాడుతున్నాయని, వీటిల చేపల పెంపకం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఎకరం నీటి వనరుకు ఒకరిని సభ్యునిగా ఎంపిక చేస్తామని చెప్పారు. కొత్త సంఘాలతో సభ్యులకు బీమా, రుణాలు, సబ్సిడీ తదితర పథకాలు అందుతాయని తెలిపారు.

33 జిల్లాల్లో సంఘాల ఏర్పాటును పూర్తి చేయాలని ఆదేశించారు. మత్స్యకారుల అభివృద్ధికి అవసరమైన పథకాల గూర్చి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. కాగా ముదిరాజ్, యాదవ, కురుమ సంఘ భవన నిర్మాణాలు రెండు నెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# ఐపిఎస్‌ల బదలీలపై ఐదేళ్లుగా సర్కారు తాత్సారం

- లాక్‌డౌన్ నుంచి నాన్చుడు ధోరణే
- పలుచోట్ల సుదీర్ఘకాలంగా తిష్టవేసిన సీనియర్లు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో ఐపిఎస్ అధికారుల బదలీలపై ఐదేళ్లుగా సర్కారు ఎటూ తేల్చలేక పోవడంతో పోలీసు శాఖలో భిన్నంగా చర్చించుకుంటున్నారు. 2018 డిసెంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే ఐపిఎస్‌ల బదిలీలు ఉంటాయని భావించినా అప్పట్లో అనేక కారణాలతో ఆగిపోగా ఆ తరువాత 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల తరువాతైనా బదిలీలు జరుగుతాయని వార్తలు వచ్చా యి. అసెంబ్లీ ఎన్నికలు జరిగి నాలుగేళ్లు కావస్తుండగా పార్లమెంటు ఎన్నికలు మూడున్నరేళ్లు దాటింది. ఇదే సమయంలో చాలా మంది ఐపిఎస్‌లకు పదోన్నతులు వచ్చి ఏళ్లు గడిచినా వారికి కొత్త పోస్టింగులు లభించక పోవడంతో ఇదివరకెన్నడూ లేని విధంగా ఉన్న స్థానాలలోనే వారు సుదీర్ఘ కాలంగా పనిచేయసాగారు. ఈ క్రమంలో ఎస్పిల స్థానాల్లో డిఐజిలు, డిఐజిల స్థా నాల్లో ఐజిలు, ఐజిల స్థానాల్లో అదనపు డిజిలు విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరున సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ పదవీ విరమణ చేయనుండగా డిసెంబర్ నెలాఖ రున డిజిపి మహేందర్ రెడ్డి రిటైర్ కానున్నారు. గడచిన నాలుగేళ్ల కాలంలో పలువురు ఐపిఎస్‌లు పదవీ విరమణ చేయగా ఇందులో ఒకరు ఓఎస్‌డిగా కొనసాగుతున్నా రు. మిగతా వారి స్థానాల్లో కొందరిని పూర్తి స్థాయిలో నియమించి మిగతా స్థానాల్లో వేరే వారికి ఇంఛార్జిలుగా బాధ్యతలు అప్పగించారు. రాచకొండ కమిషనరేట్ సహా పలు పోస్టుల్లో సీనియర్ ఐపిఎస్‌లు ఐదు అంతకు ఎక్కువ ఏళ్లుగా కొనసాగుతుండడం దేశంలోనే ఇదే తొలిసారిగా చెప్పుకుంటున్నారు.

రాష్ట్రంలో బ్యూరోక్రాట్లలో రెండవ సర్వోన్నత క్యాడర్ అయిన ఐపిఎస్‌ల బదిలీలపై సర్కారు ఏళ్ల తరబడి తాత్కాలిక సర్దుబాటుతో కాలం వెళ్లబుచ్చుతుండడంపై రాజకీయ నేతల మధ్య భిన్న వాదనలు వినిపిస్తుం డడంతోపాటు పోలీసు శాఖలో కూడా భిన్నంగా చర్చించుకుం టున్నారు. ఐపిఎస్ అధికారుల బదలీ అనేది సాధారణ విషయనేది అందరికి తెలిసిందే. కీలక విభాగాల్లో వున్న వారిని హఠాత్తుగా బదిలీ చేయడం లేదా, పదోన్నతులు అందుకున్న వారికి కొత్తచోట పోస్టింగులు ఇవ్వడం, అ భియో గాలు వచ్చిన వారిని విఆర్‌లో పంపడం, లేదా సస్పెండ్ చేయడం వంటి అంశాలు తప్పించి ఇతర వ్యవహారాలన్నీ సాధారణంగా జరిగిపోతుంటాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు మూడు సందర్భాలు మినహాయించి చాలాసార్లు ఒకరిద్దరు లేదా నలుగురు ఐదుగురు ఐపిఎస్‌ల బదలీలు లేదా తాత్కాలిక పోస్టింగులతో సర్కారు సర్దుబాటు చేస్తూ వస్తుండడంపై పలువురు ఉన్నతాధికారులు తీవ్ర అసంతృప్తితో వున్నారని సమాచారం. రాష్ట్రం ఏర్పాటైన తరువాత భారీగా జిల్లా లను, కమిషనరేట్లను సర్కారు ఏర్పాటు చేయగా ఇందులో మెజారిటీ స్థానాల్లో ఎస్‌పి స్థాయి అధికారులనే బాస్‌లుగా నియమించారు. ఇందులో పలువురు ఎస్‌ఐ నుంచి పదోన్నతుల ద్వారా నాన్ కేడర్ ఎస్‌పి వరకు ఎదిగిన కొందరు అధికారులు కూడా జిల్లాల బాస్‌లు లేదా కమిషనరేట్ల పరిధుల్లో డిసిపిలుగా నియమితులయ్యారు. అయి తే ఏడాది తరువాత పలువురిపై ఉన్నపళంగా వేటు చేశారు. దీనిపై వాట్సాప్ సందేశాలు మినహా అధికారిక ఉత్తర్వులు కూడా వెలువడలేదు. 2017లో పూర్వపు ఆది లాబాద్ జిల్లా ఉట్నూరులో ఆదివాసీలు, గిరిజన తెగల మధ్య జరిగిన గొడవలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో కొందరు ఐపిఎస్‌లపై వేటు వేశారు. వీరి స్థానాల్లో కొందరిని నియమించడం మినహాయించి దీనిపై పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడంలో సర్కారు విఫలమైందనే విమర్శలు వున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలో కీలక విభాగాల్లో కొందరు చాలా కాలంగా పనిచేస్తున్నారు. ఇదే సమయంలో నాలుగేళ్లుగా ఏడాదికి కొందరికి చొప్పున పదోన్నతులు లభించినా నిబంధనల మేరకు వీరికి కొత్త పోస్టింగులు ఇవ్వాల్సి వున్నా ఈ విషయంలో సర్కారు ఎటూ తేల్చలేదు. దీంతో పదోన్నతులందుకున్న వారు ఇదివరకెన్నడూ లేని విధంగా నాలుగైదేళ్లుగా కింది స్థాయి పోస్టింగుల్లోనే కొనసాగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

పలువురు సీనియర్ ఐపిఎస్‌లు ఎస్‌పి హోదా నుంచి డిఐజి హోదా పదోన్నతులు పొందగా, ఇంకొందరు డిఐజి హోదా నుంచి ఐజి హోదాకు, ఇంకొందరు ఐజి హోదా నుంచి అదనపు డిజి హోదాకు పదోన్నతులు పొందారు.

అయితే ఇందులో కొందరికి మినహా చాలా మం దికి సర్కారు కొత్త పోస్టింగులు ఇవ్వక పోవడంతో వారంతా పాత పోస్టుల్లోనే కొనసాగుతున్నారు.

ఇదే సమయంలో కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్‌పై వెళ్లి తిరిగి వచ్చిన పలువురు ఐపిఎస్‌లకు పోస్టింగులు ఇవ్వక పోగా నెలల తరబడి అటాచ్‌మెంట్లలో సరిపుచ్చుతున్నారు. డిఐజిలు, ఐజిలు, అదనపు డిజిలు అనేక మంది ఏడాది, రెండేళ్ల నుంచి అటాచ్‌మెంట్లతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఇదే పరిస్థితి ఇతర పోలీసు విభాగాల్లోనూ వుంది.

రాష్ట్ర పోలీసు శాఖలో పలు కీలక విభాగాల్లో వున్న పలువురు ఉన్నతస్థాయి పదోన్నతులు అందుకున్నా ఇదివరకటి పోస్టింగుల్లోనే వున్నారు. ఇదే సమయంలో పలువురు ఐపిఎస్‌లు పదవీ విరమణ చేసి ఏడాది దాటినా వారి స్థానాల్లో కొత్త వారిని నియమించక పోగా అక్కడ వారికి డిప్యూటీలుగా వున్న వారే బాస్‌లుగా వున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే హైదరాబాద్ రేంజి డిఐజి పోస్టు సుమారు ఐ దేళ్లకు పైగా ఖాళీగా వుండగా తాత్కాలిక పోస్టింగ్‌తో సర్కారు సర్దుబాటు చేసింది. ఇతర రేంజిల పరిస్తితి కూడా ఇలాగే వుండడం గమనార్హం. దీంతో పాటు మరి కొన్ని కీలక పోస్టులు చాలా కాలంగా ఖాళీగా వున్నా కొత్త వారి నియామకం జరగడం లేదు. ఇక మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి కొత్త పోస్టింగుల్లో నియమించడం కూడా సాధారణంగా జరిగేదే అయినా పోలీసు విభాగంలో దీనికి భిన్నంగా జరుగుతున్న తీరు అటు సచివాలయంలోనూ ఇటు పోలీసు శాఖలోనూ పలురకాలుగా చర్చించు కుంటున్నారు.

**డిజిపి మహేందర్‌రెడ్డి పదవీవిరమణలోగా బదలీల ప్రక్రియ జరిగేనా?**

ఇదిలా వుండగా ఈ నెలాఖరున సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ తరువాత డిసెంబర్‌లో డిజిపి మహేందర్‌రెడ్డి రిటైర్ కానున్నారు. డిజిపి స్థానంలో ఎవరో ఒకరిని సర్కారు నియమించే అవకాశం వున్నా సిఐడి చీఫ్‌గా తాత్కాలిక సర్దుబాటుతోనే సరిపుచ్చే వీలుంది. గత ఏడాది జైళ్ల శాఖ డిజి రాజీవ్ త్రివేది పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్‌కు ఇంఛార్జిగా నియమించారు. ఇలాంటివి పోలీసు శాఖలో అనేకం వున్నాయ ని చెప్పాలి.

సిటీ కొత్వాల్ అంజనీ కుమార్‌ను గత ఏడాది డిసెంబర్ నెలలో బదిలీ చేసిన సమయంలో కొత్త కొత్వాల్‌గా ఆనంద్‌ను, ఆయనతో పాటు మరో నలుగురు ఐపిఎస్‌లను సర్కారు బదిలీ చేసింది. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఉమ్మడి ఎపిలో వున్న డిఐజి రేంజిలు ఐజి రేంజిలే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. జిల్లాలను భారీగా పెంచగా ఇదే సమయంలో నాలుగు డిఐజి రేంజిలు, రెండు ఐజి రేంజిలను పెంచేందుకు ఉన్నతాధికారులు కసరత్తులు చేసినా అది కార్యరూపం దాల్చలేదు. డిఐజిల రేంజిలను నాలుగు నుంచి ఎనిమిదికి, ఐజిల రేంజిలను రెండు నుంచి నాలుగు లేదా ఐదుకు పెంచాలని ఉన్నతాధి కారులు గతంలో నివేదిక కూడా సిద్ధం చేసినా ఆచరణలో అమలు కాలేదు. డిజిపి మహేందర్‌రెడ్డి పదవీవిరమణ చేసేలోపున ఐపిఎస్‌ల బదలీల ప్రక్రియను సర్కారు చేబడుతుందో? లేదో? చూడాల్సి వుంది.

# హైదరాబాద్‌లో బీహార్ గంజాయి స్మగ్లర్ అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** బీహార్‌కు చెందిన గంజాయి స్మగ్లర్ హైదరాబాద్‌లో అరెస్టయిన ఉదంతం ఇది. బిహార్‌లోని మదుబని జిల్లా రుద్రాపూర్‌కు చెందిన శివకుమార్ యాదవ్ (20) కొంత కాలంగా సంజీవరెడ్డి నగర్‌లోని వెంగళరావు నగర్‌లో వుంటూ గంజాయి స్మగ్లింగ్ చేయసాగాడు. తనకు తెలిసిన బడా స్మగ్లర్ నుంచి పెద్ద మొత్తంలో గంజాయి కొని దానిని చిన్న ప్యాకెట్లుగా మార్చి బస్తీలలో తిరుగుతూ నమ్మకంగా వుండే వారికి విక్రయిస్తున్నాడు. దీనిపై సమాచారం అందుకు న్న ఎసిపి హరీష్ కౌశిక్ నేతృత్వంలోని సిసిఎస్ ఉత్తర మండల పోలీసులు నిఘా వుంచగా శనివారం మధ్యాహ్నం వెంగళరావు నగర్‌లో పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద 92 చిన్నపాటి ప్యాకెట్లలో వున్న కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. కాగా ఈ కేసులో శివకుమార్‌తో పరిచయం వున్న గంజాయి స్మగ్లర్లతో పాటు ఇతని వద్ద నుంచి గంజాయి కొంటున్న వారి కోసం సిసిఎస్ పోలీసులు విచారిస్తున్నారు.

# సిఎం కెసిఆర్‌కు ప్రోటోకాల్ పాటించే పద్ధతి తెలియదా?

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్‌పై బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రులను పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ముందు నిలబడడానికి సిఎం కెసిఆర్ ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. ప్రధానిని విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని కాంగ్రెస్ హ యాంలో పూర్తిచేస్తే ఇప్పటివరకు ఎందుకు ప్రారంభించ లేదన్నారు. ఇప్పుడు బిజెపి నిర్వహిస్తున్నది ఎన్నికల సభ కాదని హామీలు ఇచ్చేందుకు ఇంకా చాలా సమయం ఉందన్నారు. మరోవైపు మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని వస్తుంటే స్వాగతం పలుకాలనే విషయం తెలియదా అన్నారు. నగరంలో మోడి గో బ్యాక్ అంటూ వెలిసిన ఫెక్సీలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలి పారు. రైతుల కోసం రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజలకు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కేంద్ర ప్రభుత్వ సాయంతోనే చేస్తున్నామన్నారు.

## తెలంగాణ పర్యటన సక్సెస్‌తో మోడీ ఫిదా

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** ప్రధానిమంత్రి నరేంద్రమోడి తెలంగాణ పర్యటన విజయవంతం కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బేగంపేటలో అడుగుపెట్టింది మొదలు,రామగుండం ఎరువలు కర్మాగారం సందర్శన, జాతీయ రహదారుల జాతికి అంకితం, బహిరంగ సబ వరకు జరిగిన ఏర్పాట్లు బాగున్నాయని బండి సంజయ్‌కు కితాబిచ్చారు. తొలుత బేగం పేట స్వాగత సభ సమావేశంలో నేనొక కార్యకర్తను. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశిస్తే మీ వద్దకు వచ్చాను అని చెప్పిన నరేంద్రమోడీ, ఆ సభలో ఉత్సాహ, ఉద్వేగ భరిత ప్రసంగం చేశారు. అదే సమయంలో టిఆర్ఎస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి తీరుపై మండిపడ్డారు. అక్కడి నుంచి రామగుండం రావడంతో హెలిప్యాడ్ వద్ద స్వాగతం చెప్పేందుకు వచ్చిన సంజయ్‌ను దగ్గరకు తీసుకుని సంజయ్ బండిజీ శెభాస్ అంటూ భుజం తట్టారు.









# గ్రాండ్ సక్సెస్

## ప్రధాని మోడీ, సీఎం జగన్ బహిరంగ సభ..

### పోటెత్తిన జనసంద్రం
### దారులన్నీ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ వైపే

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

నగరంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రధాని మోడీ, సీఎం జగన్ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. బహిరంగ సభలో జనం పోటెత్తారు. విశాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలనే ఉద్దేశంతో.. ఏపీ ప్రభుత్వం జనసమీకరణ చేపట్టింది. కాగా... సభా వేదికపై నుంచి ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు ఏపీ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న వివిధ అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. సీఎం జగన్ మాత్రం రాష్ట్రాభివృద్ధికి అవసరమైన అంశాలను ప్రస్తావించడం ద్వారా.. రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్, ప్రత్యేక హోదా తదితర అంశాలను పిఎం మోడీ దృష్టికి తీసుకొనివచ్చే ప్రయత్నం చేశారు. ఇదిలావుండగా... ఈ సభకు కనివినీ ఎరుగని రీతిలో రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరయ్యారని అంచనా వేస్తున్నారు. విశాఖలో అన్ని దారులూ ఏయూ వైపే అన్నట్టు జనం తరలివచ్చారు. బస్సులు, రైళ్ళు, ప్రత్యేక వాహనాల్లో జనాలను సభకు తరలించారు. మరోవైపు మిగతా11లో



## వాణిజ్యానికి కేంద్ర బిందువు విశాఖ

**బహుముఖ రవాణా వ్యవస్థ దిశగా విశాఖ- సభలో భారత ప్రధాని నరేంద్ర మోదీ**

**రూ.15వేల కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖపట్నం దేశానికే విశేష నగరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. విశాఖ ఓడరేవు చారిత్రకమైందని, ఇక్కడి నుంచి రోమ్ వరకూ వ్యాపారం జరిగేదని వివరించారు. ఆరోజు నుంచి ఈనాటి వరకూ విశాఖపట్నం ప్రముఖ వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతోందన్నారు. రెండు రోజుల విశాఖ పర్యటనలో భాగంగా ప్రధాని శనివారం ఉదయం ఏయూ మిగతా 9లో

## కేంద్రంతో మా బంధం.. రాజకీయాలకు అతీతం

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి**

ప్రభాతవార్త, విశాఖపట్నం

విభజన గాయాల నుంచి ఆంధ్రప్రదేశ్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని కేంద్రం సహృదయంతో చేసే ప్రతి సాయం రాష్ట్ర పునర్‌నిర్మాణానికి ఉపయోగపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం విశాఖపట్నం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలుకుతున్నామన్నారు. నేటి సభాస్థలి జనసంద్రాన్ని తలపిస్తోందని, జన కెరటం ఉవ్వెత్తున ఎగిసిపడుతోందన్నారు. కార్తీకపౌర్ణమి వేళ ఎగిసిపడుతున్న కెరటాల్లా ఉత్తరాంధ్ర జనం ప్రభంజనం మాదిరిగా కదిలివచ్చిందన్నారు. దాదాపు పది వేల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తున్నందుకు ప్రధానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అభివృద్ధి, పరిపాలన వికేంద్రీకరణ, పారదర్శకత రాష్ట్రంలో తమ ప్రాధాన్యత అన్నారు. ఇంటింటా ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రతి రూపాయి సద్వినియోగం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మా అనుబంధం రాజకీయాలకు అతీతం అన్నారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరో అజెండా ఉండదు ఉండబోదన్నారు.. పెద్ద మనస్సుతో మీరు చూపే ప్రేమ ప్రజలంతా గుర్తు పెట్టుకుంటారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నుంచి రైల్వే జోన్ వరకూ పలు అంశాలపై విజ్ఞప్తి చేశామన్నారు. ఏపీకి సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి మిగతా11లో

## త్వరలో ఏపీకి వందేభారత్

**కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్**

ప్రభాతవార్త, విశాఖపట్నం

భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్‌లో అనేక మార్పులు వస్తున్నాయని, ఈ 8 ఏళ్ళ రైల్వే రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారని మిగతా11లో

## పీఎం, సీఎం సభ గ్రాండ్ సక్సెస్

**జనంతో కిక్కిరిసిన ఏయూ గ్రౌండ్స్**

**హుందాగా సీఎం జగన్ ప్రసంగం : రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి**



విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త

ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సభ గ్రాండ్ సక్సెస్ అయిందని, తాను రాజకీయాల్లోకి వచ్చిన 15 సంవత్సరాల్లో ఇంతటి భారీ బహిరం గసభ ఈ ప్రాంతంలో చూడలేదని రాష్ట్ర పరిశ్ర మల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నా రు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సభకు మిగతా11లో

## దటీజ్ పవన్..

**'రిషికొండ'ను సందర్శించిన పవన్**





ప్రభాతవార్త, విశాఖపట్నం

జనసేన అధినేత పవన్ విశాఖ పోలీసులకు జలక్ ఇచ్చారు. వేలాది మంది ప్రతిపక్ష నేతలను రిషికొండ ప్రాంతానికి అడుగుపెట్టనివ్వని విశాఖ పోలీసులకు పవన్‌కళ్యాణ్ దిమ్మదిరిగే షాక్ ఇచ్చారు. శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యేందుకు విశాఖ విచ్చేసిన ఆయన శుక్రవారం రాత్రి నొవోటెల్ మిగతా11లో

## జగన్ దెబ్బ మామూలుగా లేదాయే!

**ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించేలా జగన్ ప్రసంగం**

**బీజేపీలోని టీడీపీ నేతలకు పరోక్ష హెచ్చరికలు**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ప్రత్యర్థులను దెబ్బకొట్టడంలో సీఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వుంటారు... అవసరమొచ్చినప్పుడు రాజకీయ వ్యూహాలకు పదునుపెడతారాయన. ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూ వుంటారనేది అందరికీ తెలిసిన విషయమే. ప్రధాని మోడీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాలతో జగన్ సన్నిహిత సంబంధాలను తెగ్గొట్టడానికి మిగతా11లో



ప్రధాని మోడీకి ఆత్మీయ వీడ్కోలు



9లో

## ఎంపి విజయసాయిరెడ్డిని ఘనంగా సత్కరించిన షట్టిల్, బ్యాడ్మింటన్ అసోసియేషన్

అల్లిపురం, నవంబర్ 12, ప్రభాతవార్త

సీతమ్మధారలో రాజ్యసభ సభ్యులు వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డికి విశాఖ జిల్లా షట్టిల్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గం శాలువా వేసి మేమొంటోస్ అందజేసి దన్యవాదాలు తెలిపారు. గత వారం స్వర్ణభారతిలో జరిగిన నేషనల్ షటిల్ టోర్నమెంట్ విశాఖలో జరుగుటకు సహాయ సహకారాలు అందజేసిన విజయసాయిరెడ్డికి ఈ







సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షటిల్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని,జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు జరగనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షటిల్ మరియు బ్యాడ్మింటన్ ఎక్టిక్యూటివ్ అధ్యక్షులు, ఏసిపి చుక్క శ్రీనివాస్, జీవీఎంసి కార్పొరేటర్,మాజీ అంతర్జాతీయ క్రీడాకారిణి ఉషశ్రీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ నేతృత్వంలో విజయవంతంగా ముగిసిన ప్రధాని పర్యటన

**- రెండు రోజులుగా భద్రత ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణ**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గత రెండు రోజులగా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) కే.వి రాజేంద్రనాథ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా ముగిసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటనతో పాటు రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి





జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కేబినెట్ మంత్రులు, ఎంపీలు, ఇతర వి.ఐ.పిలతో పాటుగా పెద్దఎత్తున ప్రజలు విశాఖకు తరలివచ్చారు. డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి నిరంతరం పర్యవేక్షణలో నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. మిగతా11లో

# మోడీ, జగన్ సభలకు భారీగా తరలివెళ్లిన నాయకులు





గాజువాక, నవంబర్12, ప్రభాతవార్త

విశాఖ ఏయూ ప్రాంగణంలో శనివారం జరిగిన ప్రధాని నరేంద్రమోడీ, సీఎం జగన్మోహన్‌రెడ్డిల సభకు గాజువాక నియోజకవర్గం నుండి భారీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సుమారు 15వేల కోట్ల రుపాయలతో నిర్మాణమయిన ప్రాజెక్టులను ప్రారంభించడానికి విశాఖ వచ్చి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోడీ, సీఎం జగన్మోహన్‌రెడ్డిలు ప్రసంగం వినడానికి పెద్ద ఎత్తున బస్సుల్లో బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు భారీగా తరలివెళ్లారు.



69వ వార్డు నాతయ్యపాలెం, షీలానగర్, హరిజగజగ్గయ్యపాలెం, తుంగ్లాం, చుక్కవానిపాలెం గ్రామాల నుండి 22బస్సుల్లో 1800మంది సభా ప్రాంగణానికి బయలుదేరి వెళ్లారు. వార్డు అధ్యక్షులు, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వెళ్లారు.



67వ వార్డు డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో 15బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు వల్లా పెంటారావు, అప్పలనాయుడు, లక్ష్మీ, రాజు, అన్నపూర్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

87వ వార్డులో వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో 22బస్సులతో బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవింద్, బొండా గోవిందరాజులు, మార్పు శేషు, సీహెచ్‌వీ రమణ, ఆడారి శ్రీనివాస్, సీహెచ్ గంగరాజు, దాక సత్తిబాబు పాల్గొన్నారు.

68వ వార్డు నుండి వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభా ప్రాంగణం వద్ద వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, గుడివాడ లతీష్‌లు కళాకారులతో మాటామంతీ కలిపారు.



61వ వార్డు నుండి కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. అందుకు ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు సుధ తెలిపారు.

58వ వార్డు పిలకవానిపాలెం నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు సభా ప్రాంగణానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో విశాఖ మార్కెట్ కమిటీ డైరక్టర్ చుక్కా వరలక్ష్మీ, నాయకులు గొందెసి సత్య నారాయణరెడ్డి, పిలక వెంకటరమణ, కాకి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



72వ వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీగా తరలివెళ్లారు. సభా ప్రాంగణం వద్ద కూడా ఎవరూ ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డితో కెఎన్ఆర్ సెల్ఫీ

గాజువాక, నవంబర్12, ప్రభాతవార్త



భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ విశాఖపట్నంలో ఐఎన్ఎస్ సర్కార్‌లో మర్యాదపూర్వకంగా కలవడానికి గాజువాక నుండి బీజెపి తరుపున నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వాగతం పలికి ప్రధాని మోదీతో కలిసి వెల్లడానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సెల్ఫీ పొటో తీసుకున్నమని ఎయిర్‌పోర్టు అడ్వైయిజర్ బోర్డు మెంబరు కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, నవంబర్12, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం వడ్లపూడి ప్రాంతానికి చెందిన డోకి నగేష్ గత కొంత కాలముగా తీవ్రమైన కాలేయ ఇన్‌ఫెక్షన్ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కోమటి శ్రీనివాస్, మెడికల్ బాబు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించిన సీఎం రిలీఫ్ ఫండ్ కోసం సంభందిత అధికారులతో మాట్లాడి 10 లక్షల రుపాయలను చేయించారు. శనివారం బాధిత కుటుంభానికి సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాన్ని అందజేశారు.

## ఉక్కు కార్మికులకు సంఘీభావం తెలిపిన బొండా జగన్



గాజువాక, నవంబర్12, ప్రభాతవార్త

ఉక్కు ప్రవేటీకరణకి వ్యతిరేకంగా శాంతియుతంగా చేస్తున్న దీక్షలో అక్రమంగా కార్మికులని అరెస్టు చేయడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. శనివారం స్టీల్‌ప్లాంట్ పోలీస్‌స్టేషన్లో ఉన్న ఉక్కు కార్మికులుని కలిసి సంఘీభావం తెలిపారు. అరెస్టు అయిన వారిలో చలసాని శ్రీనివాస్, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు మస్తానప్ప, విల్లా రామ్మోహన్‌కుమార్, ఉక్కు కార్మికులు మాటూరి రాము, చంద్రశేఖర్, అప్పలరాజు, రామకృష్ణని కలిసి సంఘీభావం తెలిపారు.

## ప్రధాని మోదీని కలిసిన బీజెపి నేత కెఎన్ఆర్



గాజువాక, నవంబర్ 12, ప్రభాతవార్త

భారతదేశ ప్రధాని నరేంద్రమోదీని విశాఖపట్నంలో ఐఎన్ఎస్ సర్కార్‌లో గాజువాక బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చిన గొప్పనేత ప్రధాని మోదీని కలవడం అదృష్టంగా భావిస్తున్నానని 8ఏళ్ల క్రితం ఢిల్లీలో ప్రధానిని పార్లమెంట్ భవనంలో కలిసిన విషయాన్ని మోదీ దృష్టికి తీసుకొని వచ్చానని కెఎన్ఆర్ తెలిపారు.

## అల్లూరి దర్జీల సంఘం ఆర్ధిక వితరణ

గొలుగొండ నవంబర్ 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు దర్జీల సంఘం తోటి సంఘసభ్యుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేశారు. పాతకృష్ణాదేవిపేట గ్రామానికి చెందిన సంఘ సభ్యుడు నీలం చిట్టిబాబు ఇటీవలే మృతిచెందాడు. చిట్టబాబు కుటుంబానికి ఆర్ధిక భరోసాగా దర్జీల సంఘం నిధులు సమకూర్చి శనివారం కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షుడు గండేపల్లి రాజు చేతుల మీదుగా మూడువేలు రూపాయులు అందజేశారు. సంఘంలో ఉన్న వారి కుటుంబాలకు తమ వంతుగా ఆర్ధిక సహాయం అందించే ఉద్దేశంలో సంఘంతో సభ్యులంతా తీర్మాణం చేసి ఈ విధంగా ఏవ్వరికి కష్టం వచ్చినా అల్లూరి సంఘం ముందుడి తగిన సహాయక సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కారక్రమంలో సంఘం సెక్రెట్రీ జోరా ఏసుబాబు, మల్లిఖార్జునరావు సభ్యులు చిట్టిబాబు కుటుంబానికి సహాయంగా నిలిచారు.

## పల్లెల్లో అభివృద్ధి పనులు పరిశీలన



నక్కపల్లి, నవంబర్12, ప్రభాతవార్త

మండలంలోని పెదదొడ్డి గల్లు గ్రామంతో పాటు పలు గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నియమిస్తున్న తడి,పొడి చెత్త తయారీకేంద్రాల నిర్మాణాలు, రైతుభరోసా కేంద్రాలు, జలజీవన్‌మిషన్ పనులు, సచివాలయ భవన నిర్మాణ పనులు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు శనివారం పరిశీలించారు. సకాలంలో ఈ పనులు పూర్తి చేయాలని, ఏక్షణమైనా జిల్లా కలెక్టర్ తనిఖీ చేసే అవకాశాలు ఉన్నాయని, బాధ్యతగా తీసుకొని ప్రతీ ఒక్కరూ పూర్తి చేయడానికి కృషిచేయాలని సూచించారు. అక్కడున్న ప్రజాప్రతి నిధులను సహకరించాలని కోరారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ సీతారామరాజు ఇంజనీరింగ్ సిబ్బందితోనూ, జగనన్న గృహ నిర్మాణాలు, నాడు - నేడు పనులపై చర్చించారు. ఇంజనీరింగ్ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండకూడదని, లోపాలు ఉంటే తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఆయనతో పాటు ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.



## ప్రధాని సభకు తరలివెళ్ళిన మండల వైసిపి



గొలుగొండ నవంబర్ 12, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడి విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సమావేశానికి మండల వైసిపి నాయకులు తరలివెళ్లారు. భారీ జనసమీకరణలో భాగంగా జెడ్పిటీసి సుర్ల వెంటకగిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత ఆధ్వర్యంలో వారి పంచాయితీ సర్పంచ్‌లు జనాన్ని సమీకరించి బస్సుల్లో తరలించారు. 27 గ్రామ పంచాయితీల వైసిపి సర్పంచ్‌లు ఉన్న ప్రతీ పంచాయితీల సర్పంచ్‌లు ముఖ్యనాయుకులు, మహిళా కార్యకర్తలతో తరలారు. మధ్యాహ్నంతో ముగిసే సమావేశాన్ని ఉదయమే గ్రామాల నుంచి బస్సులు బయలుదేరాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి సమావేశంలో పాల్గొనడంతో ముఖ్యనాయకులు జన సమీకరణ భారీగా చేశారు. సర్పంచ్‌లు ఎలమంచిలి రఘురామచంద్రరావు, పందరి సత్యంనాయుడు, పోలిరెడ్డి రాజుబాబు, కసిపల్లి అప్పారావు, జువ్వల దేముడు,జాగు రామకృష్ణ, మాకిరెడ్డి విజయలక్ష్మీ,బిడిజాన రాజేశ్వరి,అల్లు రాజు,పెదిరెడ్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## విజయవంతంగా సిఎం కప్ పోటీలు

నక్కపల్లి, నవంబర్12,ప్రభాతవార్త



నక్కపల్లి జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో శనివారం నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీలు ఎంపిక పి.డి కుందూరు రాజు ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ పోటీలను ఎంఈఓ డివిడిప్రసాద్, హెచ్.ఎం రాణిలలిత ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నక్కపల్లి మండలానికి రాష్ట్రస్థాయి నుంచి గుర్తింపు తీసుకురావాలని, అందుకోసం ప్రతీ ఒక్క క్రీడాకారుడు కృషి చేయాలని ఎంఈఓ డివిడి ప్రసాద్ కోరారు. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన కబాడ్డీ, వాలీబాల్, క్రికేట్ క్రీడాకారులు పాల్గొన్నారు. 40 మంది క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలకు జిల్లా స్పోర్ట్స్ అధారిటి కోచ్‌లు రాంబాబు, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు దేవుళ్లు, చిరంజీవి, రెహమాన్, రవి, నూకరాజులు పాల్గొన్నారు.




## ప్రపంచ నియోనియా దినోత్సవం

పిఎంపాలెం నవంబర్ 12 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నందు శనివారం డా॥ కె.విజయలక్ష్మీ ప్రపంచ నియోనియా దినోత్సవం సందర్భంగా సాన్స్, నియోనియా నివారణే బాల్యానికి భరోసా అనే కార్యక్రమాన్ని కరపత్రాన్ని విడుదల చేస్తూ ప్రారంభించారు. ఈ కార్యక్రమం అన్ని ఆరోగ్య కేంద్రాల లోను, ఆసుపత్రులందు ఈనెల 12వ తేదీ నుండి వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందని డా॥ కె.విజయలక్ష్మీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమోనియా లక్షణాలను త్వరగా గ్రహిద్దాం, పిల్లల బాల్యాన్ని ఊపిరిపీల్చుకోనిద్దాం అనే నినాదాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని, నిమోనియా అంటే ఏమిటి, బిడ్డ యొక్క శ్వాసను ఎలా లెక్కించాలి, నిమోనియా ఎలా వ్యాప్తి చెందుతుంది, నియోనియా సుక్షితంగా ఉండాలంటే ఏమిచేయాలి అను పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా॥ జీవన్‌రాణి, డా॥ పూర్నేంద్ర, డిఇయ ఒఓ బి.నాగేశ్వరరావు, యంపీహెచ్ఓ నాగభూషణం, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకునే కీలకాంశాలు

విశాఖపట్నం నవంబర్ 12, ప్రభాతవార్త

ఆసక్తిగల స్ర్కీన్‌ప్లేతో ప్రేక్షకుల్ని రంజింపజేసే త్రినయని సీరియల్ జీతెలుగులో రాబోయే ఎపిసోడ్స్‌లో మరింత యాక్షన్ ప్యాక్డ్ కంటెంట్‌తో పేక్షకుల్ని ఆకట్టుకోవడానికి సిద్దంగా ఉందని నవంబర్ 14 నుంచి ప్రసారమయ్యే ఎపిసోడ్‌లో టిస్ట్‌లు కధని మలుపు తిప్పేకీలక సన్నివేశాలు ప్రేక్షకుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## ఉద్దండపురం గ్రామంలో పూతరేకుల తయారీ

నక్కపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో అగ్రి అండ్ హార్టికల్చర్ పార్మర్సు ప్రొడ్యుసర్ కంపెనీ సీఇవో గింజాల అప్పారావు ఆధ్వర్యంలో ఎస్‌విఓఎస్ పర్యవేక్షణలో పూతరేకుల తయారీ 10వ రోజు సుమారు 20 మంది మహిళలతో పూతరేకుల తయారీ పూతచుట్టలు చుట్టడం నాబార్డు సఫోర్టుతో ఆత్రేయపురంనుండి ఇద్దరు మహిళలు వచ్చి నేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎస్‌విఓఎస్ నుండి గోవింద్ శ్రీను మహిళా ట్రెనర్ హాజరయ్యారు. ఈ ట్రెనింగ్ అనంతరం 5మంది సభ్యులను జెఎల్‌జి గ్రూపుగా ఏర్పాటుచేసి పూతరేకుల తయారీకేంద్రం ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.

## మోదీ మరోసారి మోసం చేశారు

### సీపీఎం నాయకులు అప్పలరాజు




నక్కపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరిగిన భారీబహిరంగ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి ఆ ంధ్రరాష్ట్ర ప్రజలను నిరాశకు గురిచేసి మోసం చేసారని సీపియం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు తెలిపారు. స్టీల్‌ప్లాంటు ప్రయివేటీకరణ నిలుపుదల చేస్తామని, ప్రత్యేకహోదా, రైల్వేజోన్ విభజనచట్టంలో పొందుపరచిన హామీలు పోలవరం ప్రాజెక్టు రాష్ట్రరాజధాని నిర్మాణానికి వెనుకబడిన ఉత్తరాంధ్రా అభివృద్ధికి సుజల స్రవంతికి నిదులు కేటాయింపులు చేస్తారని ఆశించడం జరిగిందని వీటిపై రాష్ట్ర ముఖ్యమంత్రి పేలవంగా ప్రస్థావించినట్లు తెలిపారు. వీటిపై ప్రధానమంత్రి ఏమీ మాట్లాడకుండా గతంలో ప్రకటించిన పాత ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేసారని సభలో ప్రధానమంత్రిగా కాకుండా భోదకులుగా సూక్తులు వల్లించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపియం మండలకార్యదర్శి ఎంరాజేష్, మండల నాయకులు రాయుడు కనకారావు, చేపలరమణ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌కు శివదత్ స్వాగతం

### పవన్‌కు శివదత్ కరచాలనం

పాయకరావుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త

జనసేనపార్టీ రాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ విశాఖపట్నం విచ్చేసిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో బేటీ అయ్యేందుకు వచ్చిన నేఫధ్యంలో నోవోటెల్‌కి చేరుకున్న పవన్‌కళ్యాణ్, నాదేండ్ల మనోహర్‌కు జనసేనపార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ కలిసి స్వాగతం పలికి కరచాలనం చేసారు. తమనాయకుడు పవన్‌కళ్యాణ్ వస్తుంటే తాను ఎంతో అభిమానం ఆనందంతో ఆయన ముందుకు వెళ్ళగానే తనకు కరచాలనం చేసారని శివదత్ పవన్‌పట్ల తనకున్న అభిమానాన్ని తెలియచేసారు. ఎక్కడ ఆపారో అక్కడే మొదలయ్యిందని శివదత్ అన్నారు.

## మోదీ పర్యటన వల్ల రాష్టానికి ఒరిగిందేమీలేదు

పాయకరావుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త



భారతదేశప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం పర్యటన వల్ల రాష్టానికి ఒరిగిందేమీలేదని పిసిసి సభ్యుడు జగతా శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉదయం జగతాశ్రీనివాస్‌ను పోలీసులు గృహనిర్భందం చేసారు. విశాఖపట్నం వస్తున్న ప్రధానమంత్రి పర్యటనను ఎక్కడ అడ్డుకుంటామోనన్న భయంతో ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. రాష్ట్రఅభివృద్ధికోసం, ప్రత్యేక హోదాకోసం స్టీల్‌ప్లాంటు అమ్మకాన్ని ఆపాలని డిమాండ్ చేస్తే గృహనిర్బందం చేస్తారా అంటూ ప్రశ్నించారు. అరెస్టులతో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోలేరని జగతాశ్రీనివాస్ తెలియజేశారు.

## ఆర్టీసీ డిపోలో అసౌకర్యాల లేమి

### చాటుమరుగు ఇబ్బందులతో ప్రయాణికుల ఇక్కట్లు

### పట్టించుకోని అధికారులు-మూసేసిన టాయిలెట్ తలుపులు



పాయకరావుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త

పాయకరావుపేట ఆర్టీసీ డిఫోలో అసౌకర్యాలు తాండవిస్తున్నాయి. ప్రయాణికులకు చాటుమరుగు ఇబ్బందులు ప్రధానసమస్యగా ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయి. గతకొద్దిరోజులుగా ఈ తరహా సమస్యలను సంభందిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రయాణికులు చెప్పనలవికాని ఇబ్బందులతో సతమత మవుతున్నారు. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట ఆర్టీసి ఢిఫోవద్ద తాగునీరు, మలమూత్రప్రదేశాల కట్టడాలవద్ద శుభ్రపరచేందుకు వినియోగించే కొళాయిల నుండి నీరు రాని పరిస్తితులు గతకొద్దిరోజులుగా నెలకొన్నాయి. దీంతో టాయిలెట్ తలుపులు మూసేసారు. ఇక్కడ డిఫోకు రాజమండ్రి, కాకినాడ, అలాగే అనకాపల్లి ఈ ప్రాంతాలవైపుగా వెళ్ళే ఆర్టీసి సర్వీసులను ప్రయాణికులు వినియోగిం చుకుంటున్నారు. బస్సులకోసం నిరీక్షించే మహిళలకు మలమూత్రవిసర్జన అవసరాలు తీర్చుకునేందుకు ఇక్కడ సౌకర్యాలు వీలుకాకపోవడతో వర్ణనాతీతమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఆర్టీసిద్వారా ప్రభుత్వఆదాయవనరులు మెరుగుపడతున్ననేఫధ్యంలో ప్రయాణికులకు డిఫోవద్ద తాగునీరు, అలాగే చాటుమరుగు ఇబ్బందుల వంటి సమస్యలపై అధికారులు పట్టించుకోవాల్సిన అవసరం ముఖ్యంగా ఉందంటూ పలువురు ప్రయాణికులు తమకు ఏర్పడుతున్న ఇబ్బందులు తెలియచేస్తున్నారు. తక్షణం డిఫోవద్ద నెలకొన్నసమస్యలను పరిష్కరించాలని వీరు కోరుతున్నారు.



## వంజంగి మేఘాల కొండను తిలకించడానికి వచ్చిన ఎస్‌కోటకు చెందిన పర్యాటకుడు దేవి ప్రసాద్ మృతి

### కల్వర్టులోకి దూసుకువెళ్లిన బుల్లెట్




పాడేరు, నవంబర్ 12,ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతి చెందిన పాడేరు మండలం వంజంగి మేఘాల కొండల ప్రకృతి అందాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకుల ఇన్‌ఫీల్డు బుల్లెట్ ద్విచక్రవాహనం అదుపుతప్పి వంజంగి రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టులో ప్రమాదపు సాత్తు పడి ఒక పర్యాటకులు అక్కడిక్కడే మృతి చెందారని పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు స్థానిక విలేకరులకు తెలియజేసారు. ఎస్‌ఐ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.విజయనగరం జిల్లా శృంగవరపుకోట (ఎస్.కోట)కు చెందిన బొబ్బిలిదేవి ప్రసాద్(23), సాయితో పాటు మరో వాహనంలో శుక్రవారం అర్ధరాత్రి 1 గంటల(తెల్లవారితే శనివారం) రెండు ద్విచక్రవాహనంలో వంజంగి మేఘాల కొండ అందాలను తిలకించడానికి వస్తున్నారు. ఇన్‌ఫీల్డు బుల్లెట్ ద్వీఛక్రవాహనంపై ఎస్‌కోట కు చెందిన బొబ్బిలి దేవిప్రసాద్(23), సాయి అనే యువకులు వంజంగి వైపు వెళుతండగా రహదారి మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు లోకి బుల్లెట్‌తో పడిపోయారు. దీంతో కల్వర్టులో ఉన్న రాయి దేవీప్రసాద్ తలకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చోని ఉన్న సాయికి ఎటువంటి గాయాలు తగలేదు. బుల్లెట్‌తో పాటు దేవి ప్రసాద్ బురదలో కూరికుపోవడంతో మృత్యువాత పడ్డాడు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దేవి ప్రసాద్ మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం చేసి కుటుంబసభ్యులకు అప్పగించినట్టు ఎస్‌ఐ లక్ష్మణరావు తెలియజేశారు.

## రుద్రభూమి అభివృద్ధికి సహకరిద్దాం

నక్కపల్లి,నవంబర్12,ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లి రుద్రభూమి అన్ని వర్గాలప్రజలకు ఉపయోగపడే విధంగా దహన సంస్కారాలకు ఇబ్బంది లేకుండా అభివృది ధ చేసేందుకు సిద్ధమయ్యారు. శనివారం ఆ పనులను సర ్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజుల ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, శ్మశాన వాటికను పరిశీలించారు. ప్రధానంగా పేరుకుపోయిన తుప్పలను తొలగించి, అన్ని వర్గాల వారికి సంబంధించి దహన సంస్కారాలు చేసుకునేవిధంగా ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చేద్దామని నానాజీ చెప్పారు. ఈ రుద్ర భూమికి సంబంధించి ప్రధానమైన వాటర్ ట్యాంకను కట్టించేందుకు నాలుగు లక్షలు కేటాయించామని తెలిపారు. అందుకుసంబంధించిన వాటర్ ట్యాంక్‌పనులను పరిశీలించారు. ఆర్‌డబ్ల్యుఎస్ జే.ఈతో పాటు పంచాయితీ కార్యదర్శి పి.వి.పి.రాజశేఖర్, స్వామి ఉన్నారు.

## పీఎంను ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించిన వీసీ

అల్లిపురం, నవంబర్ 12, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు 2023 ఏప్రిల్ నెలలో ప్రారంభమవుతాయని వీటిని ప్రారం భించడానికి రావలసిందిగా దేశ ప్రధానిమంత్రి నరేంద్రమోడీని ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ పివిజిడి ప్రసాద్‌రెడ్డి కోరారు. ఏయూ మైదానంలో ప్రధాని మోధీని ఏయూ వీసీ ప్రసాదరెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా సర్ సిఆర్ రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్, నోబోల్ బహుమతి గ్రహీత సివి రామన్, ఆచార్య సూరి భగవంతం వంటి మహనీయు లందరూ ఆంధ్రవిశ్వ విద్యాలయం అభివృద్ధికి కృషి చేసిన విధానాన్ని ప్రధానికి వివరించారు. శనివారం ప్రధానమంత్రి ముఖ్యమంత్రిల ఆకాంక్షలను సాకారం చేసేవిధంగా ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా ఏయూని తీర్చిదిద్దడం జరుగుతోందని జెప్పారు. ప్రధాని చెప్పిన మేకింగ్ ఇండియా (భారత్‌లో తయారీ) నినాదాన్ని కార్యరూపంలో చూపే దిశగా ఆంధ్ర విశ్వవిద్యాలయం పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వయంగా ప్రధానమంత్రికి ఆచార్య పీవీజిడి ప్రసాదరెడ్డిన పరిచయం చేస్తూ ఏయూలో జరుగుతున్న చారిత్రక అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన లేఖను ప్రధానమంత్రికి వీసీ ప్రసాదరెడ్డి అందజేశారు. భారతదేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే ప్రధానమంత్రి ఆకాంక్షను సాకారం చేసే దిశగా ఏయూ పనిచేస్తుందని దీనికి ప్రధానమంత్రి ఆశీస్సులు కావాలని వీసీ ప్రసాదరెడ్డి కోరారు.



## ప్రధాని నరేంద్రమోడీని ఘనస్వాగతం పలికిన రూపాకుల

అల్లిపురం, నవంబర్ 12, ప్రభాతవార్త

విశ్వజననేత భారత ప్రధాని నరేంద్రమోధీ విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంగా వారికి ఐఎన్ఎస్ డేగ చోళ అతిధి గృహంలో ఘన స్వాగతం పలుకుతున్న బిజెపి నేతలు మాజీ మంత్రి సి ఆదినారాయణరెడ్డి, వి మోహన్‌రావు, జిసి నాయుడు, రాష్ట్ర వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, పొన్నగంటి అప్పారావు, దాట్ల తిరుపతిరాజు ఎన్.సన్యాసిరావు ఈ సందర్భంగా ప్రధాని కలిసి అభినందనలు తెలియజేశారు.

## పీఎం, సీఎం సమావేశ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన తిప్పల నాగిరెడ్డి

గాజువాక, నవంబర్ 12, ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సభలో పాల్గొన్న వారికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని విజయవంతం చేసిన వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులకు,జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎపిడివోలకు, వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు, వార్డు అధ్యక్షులు రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్స్‌కు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, యు సి డి సి ఓలకు ఆర్పీలకు, డ్వాక్రా మహిళా సంఘాలకు ప్రభుత్వ యంత్రాంగాల సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## విజయవంతం వాడబలిజ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం



విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

యూత్ హాస్టల్ బీచ్‌లో శనివారం తీర ప్రాంత వాడబలిజ(మత్స్యకారుల) సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు అర్జాల వి.రమణ మాట్లాడుతూ, తీరప్రాంతాల్లో అత్యధిక వాడబలిజ మత్స్యకారులు ఉన్నప్పటికీ ఒక సామాజిక భవనం లేకపోవడం దురదృష్టకరంగా భావిస్తున్నామన్నారు. గతంలో అనేకమార్లు ప్రజాప్రతినిధులను కలిసినా ప్రయోజనం కలగలేదన్నారు. సంఘం స్థలం కోసం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. సంఘం అడ్వయిజర్ దౌలపల్లి భారతి మాట్లాడుతూ, సంఘం బలోపేతం చేసేందుకు తీరప్రాంతాల్లో వున్న వాడబలిజ కుల సభ్యుల్ని మెగా సభ్యత్వం చేయాలని, ఆలాగే మనలో విద్యావంతులు, ప్రతిభావంతులందర్ని సంఘంలో చేర్పించాలని కోరారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాసుపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, తీర ప్రాంతాల్లో వున్న వాడబలిజ కులస్తుల అన్ని విధాలా అభివృద్ధి, శ్రేయస్కరం జరగడం కోసం సంఘాన్ని ఏర్పాటుచేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అడ్వయిజర్ వంక నాగేశ్వరరావు, చొక్కా చిన్న అప్పారావు, సభ్యులు పేర్ల మసేనమ్మ, గుంటు నూకరాజు, వాసుపల్లి కామరాజు, మైలపల్లి నాగరాజు, సింగుపల్లి జ్యోతి, మూరిపిల్లి రమణ, కొవిరి పార్వతి అత్యధిక సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సుడిగాలి పర్యటన

ముంచంగిపుట్టు, నవంబర్ 12 ప్రభాతవార్త



ఆంధ్రా-ఒడిశా రాష్ట్రా సరిహద్దు ప్రాంతంలో అత్యంత మారుమూల గిరిజన గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఆకస్మికంగా సుడిగాలి పర్యటన చేశారు. ముంచంగిపుట్టు మండలం భూసిపుట్టు పంచాయితీ కేంద్రంలో 104 ద్వారా నిర్వహిస్తున్న వైద్య శిబిరంను పరిశీలించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ముఖ్యంగా గర్భిణుల వైద్యం పై నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యం అందించాలని 104 వైద్యాధికారి గీతాంజలికి సూచించారు. అక్కడ నుంచి పెదబయలు మండలం జామిగూడ పంచాయితీ కేంద్రానికి వెళ్లి స్థానిక గిరిజనులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. జామిగూడ నుంచి కొజిరిగూడ వరకు స్థానిక గిరిజనులతో కలిసి ప్రైవేట్ జీపులో ప్రయాణించారు. ప్రయాణంలోనే రహదారి, తాగునీరు, పాఠశాల భవనాలు,వైద్య సేవలపై గిరిజనులతో చర్చించారు. గుంజివాడ వద్ద రవాణా కష్టాలను తీరుస్తూ వాగుపై నిర్మించిన నూతన వంతెనను పరిశీలించారు. కొజిరిగూడ గిరిజనులు వంర్షాకాలంలో వాగు దాటేందుకు ఇబ్బందులు తొలగిపోవడం పట్ల సంతోషంతో కలెక్టర్ సుమిత్ కుమార్ కు పూలమాలలు వేసి నీటితో కాళ్లు కడిగి ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు. కొజిరిగూడ గ్రామ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో భూసిపుట్టు గ్రామంలో ఆగి తారబు జలపాతంపై స్థానిక గిరిజనులతో మాట్లాడి జలపాతానికి వెళ్లే మార్గం, పర్యాటకుల సౌకర్యాలపై ఆరా తీశారు. భూసిపుట్టు నుంచి తారబు వరకు 3 కి.మీ. రహదారి బాగు చేసి పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని గిరిజనులు తెలిపారు.

### ఆధార్ పేమెంట్ దారులు కమిషన్ వసూలుపై ఆగ్రహం...

ముంచంగి పుటుట మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో బ్యాంకు మిత్రలు, ఆధార్ పేమెంట్ దారులు ఖాతాదాలకు ఆధార్‌తో నగదు చెల్లింపులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఖాతాదారులు నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్న విషయాన్ని తెలుసుకుని పేమెంట్ దారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వద్ద నుంచి సాంకేతిక పరికరాలను కలెక్టర్ స్వాధీనం చేసుకుని స్థానిక ఎస్ఐ రవీంద్రకు అప్పగించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్‌బిఐ గ్రామీణ వికాస్ బ్యాంకులకు వెళితే నగదు ఇవ్వడం లేదని బయట పేమెంట్ చేసే వ్యక్తుల వద్ద తీసుకోమని చెప్తున్నారని, ఎటిఎంలో సైతం నగదు ఉండడం లేదని స్థానికులు కలెక్టర్‌కు తెలియజేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ రెండు బ్యాంకుల మేనేజరులతో మాట్లాడి నిత్యం నగదు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## ప్రధాని బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఆడారి ఆనంద్‌బాబు

అల్లిపురం, నవంబర్ 12, ప్రభాతవార్త



విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన పశ్చిమ నియోజకవర్గం నుంచి ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అభ్యర్ధన మేరకు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వార్డు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు, అనుసంధ సంఘాల సభ్యులు, సీనియర్ నాయకులు పార్టీ కోఆర్డినేషన్ టీంకు మరియు ఆర్ పి, సి.ఓ, సి.ఓ, ఏపిడి సచివాలయం సిబ్బంది, యువతకు ప్రత్యేకంగా పార్టీని వెన్నుముకగా నిలిచిన కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 2వేల మందితో 'పిఎం, సీఎం సభ'కు వెళ్లిన 'కొల్లి'

విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన ప్రధాని మోడీ, సీఎం జగన్ పాల్గొన్న బహిరంగసభకు 39వ వార్డు, లక్ష్మీటాకీస్ జంక్షన్ నుంచి రెండు వేల మంది తరలివెళ్లారు. ముందుగా లక్ష్మీటాకీస్ జంక్షన్‌లో వున్న జనంతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ మాట్లాడారు. ఏర్పాట్లు, వాహనాలు తదితర అంశాలపై కొల్లి సింహాచలంతో వారు మాట్లాడారు. రెండు వేల మందికి కేటాయించిన వాహనాలు సరిపోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా, అక్కడికక్కడ పార్టీ ముఖ్యలతో మాట్లాడి, మరికొన్ని వాహనాలు తెప్పించారు. కాగా.. జై మోడీ, జైజై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో 130కి పైగా వాహనాల్లో సభాస్థలికి జనం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముజీబ్‌ఖాన్, తిత్తి కృష్ణ, బాబ్జి, సతీష్, ఆదినారాయణ, మాధురి, కమల్, సలీమ్, ఇబ్రహిం, తాతారావు, కొల్లి శ్రీనుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని నరేంద్రమోదీకి వినతిపత్రం అందజేసిన ఏపీ ఛాంబర్స్

### -విశాఖ సమగ్రాభివృద్ధికి సంబంధించి వినతిపత్రం

అల్లిపురం, నవంబర్ 12, ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటన సందర్భంగా విశాఖ సమగ్రాభివృద్ధికి సంబంధించి భారత ప్రధాని నరేంద్రమోదీకి ఏపీ ఛాంబర్స్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి నగరం గుండా వెళ్ళే ప్రధాన రహదారి వెంట అనకాపల్లి నుంచి భోగాపురం వరకు ప్రధాన జంక్షన్‌లో ఫైఓవర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిధులు మంజూరు చెయ్యాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఐటీ ఫ్రంట్‌లో 5జీ సేవలను ప్రారంభించాలని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడిఏసి) సబ్‌మెరైన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌ను స్టీటిపీ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని హై స్పీడ్ రెండర్ ఫామ్‌ల సహాయంతో కొత్త యానిమేషన్, గేమింగ్, యాక్సిలరేటర్‌ను ప్రారంభించాలని అభ్యర్థించింది. రైల్వే అభివృద్ధి కోసం ఏపీ ఛాంబర్స్ అరకు రైలు కోసం మరో 5 విస్టాడోమ్ కోచ్‌లు, విశాఖ వరకు ప్యాలెస్ ఆన్ వీల్స్ పొడిగింపు రాజమండ్రి స్టాప్ వంద కోట్ల నిధులతో దువ్వాడ, గోపాలపట్నం రైల్వేస్టేషన్ అభివృద్ధి, మెట్రో రైలు నిర్వహణ, విశాఖలో లక్షలాది ఈఎస్ఐ లబ్ధిదారుల వైద్య ఆసుపత్రి అవసరాలను తీర్చగల సూపర్‌స్పెషాలిటీ ఈఎస్ఐ ఆసుపత్రి ఓపెన్ స్కై పాలసీ కింద మిడిల్ ఈస్ట్‌కు మరిన్ని విమానాల పరిచయం, రద్దీ సమయాల్లో వాణిజ్య విమానాల నియంత్రణ ఇప్పటికే మంజూరు చేయబడిన కేంద్ర ప్రభుత్వ సంస్థలు, స్థాపన కోసం రెండు వేల ఎకరాలు కేటాయించాలని మరి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్) ఆయుష్ యూనివర్సిటీ ఆయుర్వేద క్యాంపస్ సైన్స్ మ్యూజియం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ నిర్వహణ బయోటెక్నాలజీ ఇంక్యుబేషన్ సెంటర్, విశాఖపట్నంతో పాటు అన్ని టైర్ 2 నగరాల్లో రద్దీ కష్టాలు తగ్గించడానికి కేంద్ర నిధులతో స్మార్ట్ సిటీలో మల్టీ లెవల్ పార్కింగ్ మల్టీలెవల్ పార్కింగ్ మల్టీలెవల్ పార్కింగ్ లాజిస్టిక్స్ పరంగా చాలా ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రారంభించాలని ఏపీ ఛాంబర్స్ అభ్యర్దించింది.

## ప్రధాని రెండు రోజుల పర్యటన విజయవంతం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు

ప్రభాతవార్త, విశాఖపట్నం

భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల విశాఖ పర్యటన విజయవంతం అయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు అన్నారు. శనివారం మధ్యాహ్నం నగర పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర ముఖ్యనేతలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాని రాక సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షో విజయవంతం కావడానికి సహకరించిన పార్టీ ఇన్‌చార్జిలు, వివిధ విభాగాల బాధ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి స్థానిక నాయకత్వం శ్రమించిన తీరు ప్రశంసనీయమని సోమువీర్రాజు కొనియాడారు. ప్రధానితో శు క్రవారం రాత్రి జరిగిన కోర్‌కమిటీ సమావేశంలో జరిగిన చర్చ, రాజకీయ అంశాలు ఆధారంగా భవిష్యత్‌లో పార్టీ ప్రగతి గురించి ఆయన వివరించారు. రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యలను సమీక్షించారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, బీజేపీ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ మాధవ్, పార్టీ నేతలు, సీనియర్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగసభలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని మోడీకి నమస్కరిస్తున్న ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, చిత్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా వున్నారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## వాణిజ్యానికి కేంద్ర బిందువు విశాఖ




7వపేజీ తరువాయి

ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. దాదాపు రూ.15వేల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను పర్చువల్ విధానంలో మోదీ ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రా ప్రజలు తమ ప్రతిభను చాటుతునా న్నరని ప్రధాని కొనియాడారు. ఏపీలోని విశాఖకు ఈరోజు మరపురాని రోజు. భారత్‌కు విశాఖ ప్రత్యేకమైన నగరం. ప్రాచీన భారతంలో విశాఖ ప్రముఖ ఓడరేవు, వ్యాపార కేంద్రంగా విశాఖ విరాజిల్లింది. ప్రాచీన కాలం నుంచి విశాఖ పోర్టుకు ఘన చరిత్ర ఉంది. ఎన్నో ఏళ్ళుగా ప్రముఖ వ్యాపార కేంద్రంగా విశాఖ విరాజిల్లుతోంది. వెయ్యేళ్ళక్రితమే పశ్చిమాసియా, రోమ్‌కు విశాఖ నుంచి వ్యాపారం జరిగేది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, విశాఖ మాజీ ఎంపి కంభంపాటి హరిబాబులు నన్ను కలిసినప్పుడల్లా ఏపీ అభివృద్ధి గురించే అడిగేవారు అన్నారు. వికసించిన భారత్ అనే అభివృద్ధి మంత్రంతో భారత్ ముందుకెళ్తోందన్నారు. సమ్మిళిత అభివృద్ధే తమ ఆలోచన అన్నారు. మౌలిక సదుపాయాలతో ఆధునిక భారత్ ఆవిష్కరిస్తున్నామన్నారు.

రైల్వే, పోర్టుల అభివృద్ధి విషయంలో ముందుంటామన్నారు. విశాఖ రైల్వే స్టేషన్‌తో పాటు పోర్టును ఆధునీకీకరిస్తున్నామన్నారు. బహుముఖ రవాణా వ్యవస్థ దిశగా విశాఖ ముందడుగు వేసో _ందన్నారు. మిషన్ గతిశక్తి కింద ప్రాజెక్టుల్లో వేగం పెంచామన్నారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని, సామాన్యమానవుడి జీవితం మెరుగుపరచడమే మత ప్రధాన లక్ష్యమన్నారు. నేడు ప్రతి దేశం ఏదో ఒక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. సంక్షోభంలో ఉన్న ప్రతి దేశం నేడు భారత్ వైపు చూస్తోందని ఎప్పుడైతే పేదవాళ్ళ శక్తి పెరుగుతుందో, ఆధునిక సాంకేతికత వారికి అందుబాటులోకి వస్తుందో అప్పుడే వికసించిన భారత్ కల సాకారమవుతుందన్నారు. సముద్ర తీరాలు మన సమృద్ధికి ముఖ్య ద్వారాలుగా మారాయన్నారు. భారత్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య భూమిక పోషిస్తుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రసంగానికి ముందు ప్రధాని దాదాపు రూ.15వేల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను పర్చువల్ విధానంలో శంకుస్థాపన, ప్రారంభించారు.

రూ.2658 కోట్లతో 745 కిలోమీటర్ల పొడవైన శ్రీకాకుళం-అంగుల్ నేచురల్ గ్యాస్ పైపులైన్, రూ.3778 కోట్లతో రాయపూర్-విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రహదారి, విశాఖ ఎన్‌హెచ్-516సి పై కాన్వెంట్ జంక్షన్-షీలానగర్ జంక్షన్ వరకూ 6 లైన్లు, రూ. 566 కోట్లతో విశాఖ పోర్టు కనెక్టివిటీ కోసం అదనంగా 4 లైన్ల డెడికేటెడ్ పోర్టు రోడ్డు, రూ.152 కోట్లతో విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునీకీకరణ, రూ. 460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ-యుఫీల్డ్ ఆన్‌షాన్ సదుపాయాలు జాతికి అంకితం చేశారు.

## ప్రధాని మోడి బహిరంగ సభకు వేలాదిమందిగా తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కన్నబాబురాజు



ఎలమంచిలి, నవంబర్ 12, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజక వర్గం నాలుగు మండలాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ పట్నంలో నిర్వ హించిన దేశ ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు ఎలమంచిలి శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ)ల మా ఆధ్వర్యం మన్నించి వేలాదిగా తరలివచ్చిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు డ్వాక్రామహిళలకు మిత్రులకు ప్రజలకు యువతకు విద్యార్థులకు ప్రజలకు యువతకు విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## చక్రం తిప్పిన వైసీపీ నేతలు..

### ఆఖర్లో మారిన వేదిక జాబితా

### ప్రధాని మోదీ సభావేదికపై నలుగురికే చోటు

ప్రభాతవార్త, విశాఖపట్నం

అనుకున్నంతా అయింది. చివరి నిముషంలో వైసీపీ నేతలు చక్రం తిప్పారు. చివరి నిముషంలో తమ పంతం నెగ్గించుకుని సత్తాచాటారు. శుక్రవారం రాత్రి వరకూ ప్రధాని పాల్గొనే బహిరంగ సభ వేదికపై ఆశీనులయే వారి పేర్లు మొత్తం తొమ్మిది మందిని ఖరారు చేస్తూ పీఎంవో కార్యాలయం శుక్రవారం పేర్కొంది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ మినహా వైసీపీ అగ్రనేతలు ఎవ్వరూ లేరు. బీజేపీకి చెందిన ఎంపీలు సిఎం రమేష్, జీవీఎల్ నరసింహారావు, ఎమ్మెల్సీలు వాకాటి నారాయణరెడ్డి, పీవీఎన్ మాధవ్ పేర్లు ఉన్నాయి. దీనిపై వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఢిల్లీ స్థాయిలో చర్చలు జరిపింది. బహిరంగ సభ సక్సెస్‌కు కొన్ని రోజులుగా రాత్రీ పగలూ కష్టపడి పనిచేసినా గుర్తింపు ఇవ్వకుండా సభా వేదికపై బీజేపీ నేతలకే అవకాశం ఇవ్వడం సరికాదని, తమకూ అవకాశం ఇవ్వాలని వత్తిడి తీసుకువచ్చినట్టు తెలిసింది. దీంతో ఎందుకొచ్చిన గొడవ అనుకుని నలుగురితో లిస్టు తయారు చేసి పంపినట్టు తెలిసింది. దీంతో శనివారం ఉదయం ప్రధాని సభా వేదికపై ప్రధానితోపాటు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిలు మాత్రమే ఆశీనులయ్యారు. కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ హిందీలో ప్రసంగించగా ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అచ్చ తెలుగులో మాట్లాడారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించి హిందీలో ప్రసంగాన్ని కొనసాగించారు. హిందీ ప్రసంగానికి ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ తెలుగులో అనువదించారు. ప్రధాని ప్రసంగించేటప్పుడు మాత్రమే మాధవ్ ట్రాన్స్‌లేటర్‌గా వేదికపైకి వచ్చారు.

## ప్రధాని మోడీకి ఆత్మీయ వీడ్కోలు

విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త

విశాఖలో రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగు పయనమైన ప్రధాని నరేంద్రమోడీకి ఐఎన్ఎస్ డేగాలో ప్రముఖులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, డీజీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, తూర్పు నావికాదళం కమాండ్ ఇన్ చీఫ్ ఫ్లాగ్ ఆఫీసర్ వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్ గుప్తా, జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సమీర్‌శర్మలున్నారు. అనంతరం ప్రధాని ప్రత్యేక విమానంలో తెలంగాణ వెళ్లిపోయారు.

## మావోల అడ్డాలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ముంచంగిపుట్టు, నవంబర్ 12 ప్రభాతవార్త

ఆంధ్రా, ఒడిశా సరిహద్దులో మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న జాముగూడలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సుడిగాలి పర్యటన చేశారు. రహదారి సదుపాయం లేని ప్రాంతంలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను గిరిజనుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ద్విచక్రవాహనంపై కొద్ది దూరం ప్రయాణించిన కలెక్టర్, ఆపై కాలిబాటన గ్రామాలను సందర్శించి, ప్రభుత్వ పథకాలు తీరు తెన్నులు అడిగి తెలుసుకున్నారు.

## విశాఖ సాక్షిగా కేంద్రం మరోసారి ద్రోహం

### ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ

అల్లిపురం, నవంబర్ 12, ప్రభాతవార్త

విశాఖలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రజల ఆకాంక్షలను ఒక్కటి కనీసంగా కూడా ప్రస్తావించలేదని విశాఖ సాక్షిగా కేంద్రం మరోసారి ద్రోహం చేసిందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అభిప్రాయపడ్డారు. సభలో మొక్కుబడిగా ముఖ్యమంత్రి ప్రత్యేక హెూదా, స్టీల్‌ప్లాంట్ అంశాలు ప్రస్తావించినా ప్రధాని నుంచి కనీస స్పందన కూడా లేదు, ఇది రాష్ట్ర ప్రజలను అమమానించడమే ప్రధాని సభా వేదిక నుంచి ప్రారంభించినవేవీ ఈ ప్రాంత ప్రజలు కోరుకున్నవి కావు, ఫిషింగ్ హార్బర్ విశాఖ రైల్వేస్టేషన్ ఆధునీకరణ వంటివన్నీ వారి కార్పొరేట్ మిత్రులకు సిరులు కురిపించడానికే కొన్ని ఇప్పటికే పూర్తయిపోయినవే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ స్టీల్ ప్లాంట్ అమ్మకం నిర్ణయం ఉపసంహరణ వంటి కనీస ప్రకటనలైనా ప్రధాని నుండి వస్తాయని ఆశించిన కొంతమంది ఆశలను కూడా ఆయన అడియాసలు చేశారు.వెనుకబడ్డ జిల్లాలకు తమ ప్రభుత్వం ఏదో చేసేసిందని ప్రధాని గొప్పలు చెప్పుకున్నారు. కానీ చట్ట ప్రకారం ఉత్తరాంధ్రకు రావలసిన నిధులు ఇవ్వలేదన్న సంగతి దాటేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా చేసిన హడావిడి అత్యంత గర్హనీయం, స్టీల్‌ప్లాంట్ కార్మికులపైనా దీక్షా శిబిరంలోని మహిళలపైనా అమానవీయంగా నిర్బంధం ప్రయోగించడం ఆక్షేపణీయం ఇలా చేయడం ద్వారా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి దాసోహం అయినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వ ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం మొత్తంగా కొట్లాది రూపాయల ప్రజాధనంతో ఏర్పాట చేసిన ఈ సభ వల్ల ఏం ఒనగూరింది అంటే శూన్యమనే చెప్పాలి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా రాష్ట్ర ప్రయోజనాలకై నిలబడాని స్టీల్‌ప్లాంట్ రక్షణకై పోరాడుతున్న కార్మికులు, ప్రజలకు అండగా నిలపాలని, నిర్బంధం ఆపాలని విభజన చట్టం అమలుకై రాష్ట్ర ప్రజలందరి సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వినాయక నగర్ బ్రాంచ్, గాజువాక. 0891-2749372

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 28.11.2022 సోమవారం మ. 12.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వినాయక నగర్ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 236116530000022 | నామగిరి మోహన్ కుమార్, 25-4-31, గొల్లవానిపాలెం, పెదనడుపూరు | 12.8 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనేవారు రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) ధరావత్తు చెల్లించవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:13-11-2022 సం/- బ్రాంచ్ మేనేజర్

## ఇండో టిబిటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో చల్లా సుమంత్



**మాధవధార, నవంబర్ 12 ప్రభాతవార్త**

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం బిఎస్సి చదువుతున్న విద్యార్థి చల్లా సుమంత్ పార మిలటరీలో ఇండో టిబిటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో ఉద్యోగాన్ని సంపాదించాడు. ఈ అబ్బాయి డిగ్రీ చదువుతూ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్‌కి ప్రిపేర్ అవుతూ ఎస్ఎస్‌సి ద్వారా ఈ ఉద్యోగానికి ఎంపిక య్యాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణ రావు విద్యార్థిని అభినందిస్తూ జీవితంలో ఇంకా మంచి స్థానానికి ఎదగాలని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరును తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రాష్ట్ర స్థాయి యోగ పోటీలు

**చోడవరం నవంబర్ 12 ప్రభాతవార్త**




రెండు రోజులపాటు చోడవరం కేంద్రంగా నిర్వహించి తలపెట్టిన 35వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో పతాంజలి యోగ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గల అన్ని జిల్లాల నుంచి 300 మంది ప్రతినిధులు ఈ పోటీలకు హాజరయ్యారు. మొత్తం 7 విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు ప్రారంభించారు. డా.బంగారు కృష్ణ అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం మనశ్శాంతి ఆలోచనల మార్పు ఒత్తిడి తగ్గించుట వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు నిత్యం యోగా అనుసరించాలని కోరారు. చోడవరం యోగ కేంద్రానికి కావాల్సిన స్థలం సమకూర్చుటకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇండియన్ యోగ అసోసియేషన్ కార్యదర్శి మృణాళ చక్రవర్తి రాష్ట్ర జాతీయ యోగ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణదేవన్ రవికుమార్ నాగేశ్వరరావు సాంబశివరావు, షుగర్స్ మాజీ చైర్మన్ డా.బండారు సత్యనారాయణ స్థానిక పతాంజలి యోగ కేంద్రం చైర్మన్ వసుమర్తి అశోక్ ఉషోదయ విద్యా సంస్థలు చైర్మన్ జే.రమణాజీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొని యోగ గురించి మాట్లాడారు. స్థానిక యోగ గురువు రాష్ట్ర అసోసియేషన్ సైన్స్ కార్యదర్శి పుల్లేటి సతీష్ పర్యవేక్షణలో రెండు రోజులు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, గూడూరు మల్ల నాయుడు తదితరులను సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో యోగాసన పోటీలు నిర్వహించారు.



## ఘనంగా అడవితల్లి హారతి

**జి.మాడుగుల, నవంబర్ 12 ప్రభాతవార్త**

అడవితల్లి హారతి కార్యక్రమం, మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, భజనలతో కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని వేదిక, మొండికోట, ఉబలగారువులో ఘనంగా జరిగింది. అలాగే చేపల్లి, పొర్లు, కర్ణికాలంక, గన్నేల్బ, ఆగంపాడు, వన్నెల్బ, జీ.మాడుగుల, గొడుగుమామిడి, సోలభం, గడుతురు, నిమ్మవీధి, బురుగువీధి, జి.నిట్టపుట్టు, నిట్టమామిడి, ఈ గ్రామాల హర్షకులు, భక్తులు, సుమారు, 500 మంది భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**భీమునిపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త**




పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్‌లో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. మొట్టమొదటిసారిగా విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అబుల్ కలాం ఆజాద్ యొక్క గొప్పతనాన్ని కీర్తించారు. కేస్ కృష్ణారావు హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు మాట్లాడుతూ ఆజాద్ హిందీ భాషలోనూ ఉర్దూ భాషలను పెర్షిన్ భాషలోనూ పండితులని హల్ కిలాల్ అనే వార పత్రికకు సంపాదకర్తం వహించారన్నారు. తిరుమల్ శ్రీదేవి మాట్లాడుతూ నెహ్రూ మంత్రి వర్గంలో మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ సేవలు విద్యారంగానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలియజేశారు. ఆయన సహాయ నిరాకరణ ఉద్య మంలో పాల్గొని గాంధీకి ఎంతో చేయూతనిచ్చారన్నారు. భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ను ఆయనకు ఇవ్వడం జరిగింది ఇది ఎంతో గొప్ప విషయమన్నారు. పాఠశాల సిబ్బంది వెంకటేష్, సత్యరాజు, నాగభూషణం, లక్ష్మణ కుమారి, మహాలక్ష్మి, పిటి లక్ష్మీ పాల్గొన్నారు. విద్యార్థులకు ఆదర్శప్రేమి మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కేవీఎస్ కృష్ణారావు, మిఠాయిలు పంచిపెట్టారు.

## నిమోనియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

**ఆనందపురం, నవంబర్ 12, ప్రభాతవార్త**



ఐదు సంవత్సరాలలోపు పిల్లల మరణాలకు ప్రధాన కారణమైన నిమోనియా అని ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య అధికారి డా.షేక్ షాహనాజ్ పాది పేర్కొన్నారు. నిమోనియా దినోత్సవం సందర్భంగా గంభీరం సచివాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమోనియా ఒక ప్రమాదకరమైన వ్యాధి అని 5 సం.లోపు పిల్లల మరణాలకు అతి ముఖ్యమైన కారణం నిమోనియా అన్నారు. నిమోనియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. జలుబు ఎక్కువగా ఉండటం, ఎక్కువసార్లు వేగంగా శ్వాస తీసుకోవటం, శ్వాస తీసుకునే సమయంలో డొక్కలు ఎగరవేయడం, నీరు త్రాగలేకపోవడం, శ్వాస తీసుకునే సమయంలో గురక రావడం, నీరసంగా మత్తుగా ఉండడం నిమోనియా లక్షణాలు అన్నారు. నిమోనియా నుండి రక్షించు కొనుటకు త్రాగునీటి పాత్రలపై మూతలు పెట్టాలని చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, శరీరాన్ని పూర్తిగా బట్టలతో కప్పి ఉంచాలని, చలికాలంలో ఉన్ని దుస్తులను ధరించాలని, పిల్లలకు టీకాలు ఇప్పించాలని, పొగ లేకుండా కిటికీలను తెరిచి ఉంచాలని, ఎల్లప్పుడూ గ్యాస్‌ను ఉపయోగించాలన్నారు. సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు పి.సన్యాసిరావు, ఆరోగ్య కార్యకర్తలు సత్యవతి, అప్పలరాజు, గంగాదేవి సిహెచ్ఓ సాయి గౌతమి వలంటీర్లు పాల్గొన్నారు.

## పేదలకు ఇల్లు మంజూరు సంపూర్ణంగా చేయాలి

**పాడేరు, నవంబర్12, ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిననాటి నుంచి నేటివరకు గిరిజన ప్రాంతంలో ప్రభుత్వపరంగా పేదలకు ఇళ్ళు మంజూరు సంపూర్ణంగా చేయకపోవడం చాలా అన్యాయమని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్ చార్జి డా.వంపూరు గంగులయ్య ఆరోపించారు. పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగులయ్య మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో అక్కడక్కడ కొన్ని పంచాయితీలలో అడపాదడపా 10 నుంచి 15 మందికి లబ్ధిదారులుగా గుర్తించి వాళ్ళ స్థలాలకు వాళ్ళకే పట్టాలు కేటాయించారన్నారు. అసలు స్థలంలేని లబ్ధిదారులకు ఎటువంటి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. అంతేకాకుండా ఇల్లు నిర్మాణానికి ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదని ఆయన ఆరోపించారు. ఇల్లు నిర్మాణాలు చేసినవారికి సకాలంలో ఆర్థిక సహాయం చేయకపోగా వివరీతమైన జాప్యం జరుగుతుందన్నారు. సొంత ఇంటి నిర్మాణం కలగా భావించి పేద ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. చివరికి జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లుగా మిగిలిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ రాయితీతో గృహాలు నిర్మించుకొనుటకు స్థలాలతో పట్టాలు మంజూరు చేసి లబ్ధిదారులకు న్యాయం చేకూరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతంలో కొద్దిపాటి అసంపూర్తి గృహనిర్మాణాలను ఈ నెల 12,13,14 తేదీలలో జనసేనపార్టీ ప్రభుత్వ జవాబు దారితనాన్ని ప్రశ్నిస్తూ సామాజిక తనిఖీలు చేపడుతుందని, లబ్ధిదారులకు అండగా ఉంటామని డా.వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాడేరు మండల జనసేనపార్టీ ఉపాధ్యక్షులు సీసాల భూపాల్, సాలేబు అశోక్, మాదెల నాగేశ్వరరావు, గణేష్ వారద తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి



**పాడేరు, నవంబర్12, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా పాడేరులో జిల్లాస్థాయి ఆంధ్రప్రదేశ్ కాఫీ రైతుల సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అరకు వ్యాలీ డుంబ్రిగూడ, హుకుంపేట, పాడేరు, అనంతగిరి మండలాల నుండి కాఫీ రైతులు నాయకులు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు ఏజెన్సీ జిల్లాలో కాఫీ రైతులు రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల మంది ఉన్నారు. వారికి ఐటిడిఏ నుండి ఇచ్చే ప్రోత్సాక నిధులు ఆరు సం.లో అక్షరాల రూపాయి కూడా చెల్లించలేదు. 520 కోట్లు నిధులను కాఫీ రైతులకు ప్రోత్సాకంగా ఇవ్వవలసి ఉండగా ఆ సొమ్మును వేరే వైపు మళ్ళించడం చాలా దారుణమని దీనికి గిరిజన కాఫీ రైతు సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుంది. 2016 నుండి 2021 వరకు ఉన్న కాఫీ బకాయిలు వెంటనే చెల్లించాలని, కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కాఫీ కొనుగోలు ప్రభుత్వమే చేపట్టాలని, రైతులకు ఇవ్వవలసిన సబ్సిడీలు, డ్రైన్ యార్డ్స్, పల్పర్స్, కాఫీ రైతుల పిల్లలకు స్కాలర్షిప్ వంటివి గతంలో ఇచ్చినట్టే కొనసాగించాలని లేనియెడల ఈనెల 22న ఐటీడీఏ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని, అలాగే కాఫీ రైతులు పండిస్తున్న కాఫీ పల్లా రేటు వంద రూపాయలకు కొనాలని, పార్క్ పరిచ్మెంట్ రూ.500 రూపాయలకు కొనాలని చెర్రీ రూ.250 రూపాయలకు కొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాఫీ రైతుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిన్న బాబు గురుమూర్తి, నాని బాబు, మహేశ్వర రావు అర్జున్, భాస్కర్ రావు, పి.మత్తు హుకుంపేట వైస్ ఎంపీపీ కొండలరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌ని కలిసిన అరకు బీజేపీ అధ్యక్షుడు పాంగి రాజారావు

**పాడేరు, నవంబర్12, ప్రభాతవార్త**



విశాఖ ఐఎన్ఎస్ డేగలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వీడ్కోలు పలికే సందర్భంగా రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో మర్యాద పూర్వకంగా కలిసిన అరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్‌ని అరకు గిరిజన ప్రాంతంలో పర్యటనకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మీడియాకు తెలిపారు. అలాగే బిజెపి రాష్ట్ర కార్యదర్శి మఠం సర్పంచ్ మఠం శాంతకుమారి గవర్నర్ కలిసి పలు సమస్యలు గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్లారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు



**పాడేరు, నవంబర్12, ప్రభాతవార్త**

పాడేరులో గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరులో నెలకొల్పిన గౌరీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహం నుండి పాడేరు పురవీధుల్లో ఊరేగింపు వివిధ రకాల స్వీట్లతో మహిళలు సారె ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అమ్మవారికి సారేతో ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు స్వీట్లతో పాల్గొన్నారు.

## వారపు సంతలో దొంగ నోట్ల హల్ చల్..



**ముంచంగిపుట్టు, నవంబర్ 12 ప్రభాతవార్త**

దోడి పుట్టు పంచాయితీ గోతోర్మందా గ్రామానికి చెందిన కాయగూరల వ్యాపారి అమాయక గిరిజన మహిళలకు కాయగూరలు కొనుక్కునేందుకు రూ.100 రూపాయల దొంగ నోటు ఇచ్చి వెళ్లిపోయారు. తెలియని అమాయక గిరిజన మహిళ ఆ వంద రూపాయల నోటును భద్రంగా దాచుకుని మందుల షాపుకు వచ్చి మాత్రలు కొనుక్కునే సమయంలో మందుల షాప్ యజమాని గుర్తించి అమ్మా ఇది దొంగ నోటు వేరు నోటు ఉంటే ఇవ్వమని చెప్పటంతో ఆమె ఒక్కసారిగా అవాక్కయ్యింది.

## హాస్టల్‌లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

**యలమంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త**



పట్టణంలో కొత్తపేటలో గల బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గల మంచినీటి బోరు నుంచి గత కొన్ని రోజులుగా బురద నీరు రావడంతో విద్యార్థినులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సుమారు గంట పాటు ఇచ్చే మున్సిపల్ మంచినీటి కుళాయి ద్వారా ఒక్కొక్క బకెట్ నీరు పట్టుకుని నిత్యావసరాలు తీర్చుకొనేందుకు ఉపయోగిస్తున్నారు. ఈ విషయంపై హాస్టల్ వార్డెన్ వరలక్ష్మి మాట్లాడుతూ త్రాగునీటి సమస్య ఉన్నందున స్థానిక మున్సిపల్ కమిషనర్‌కి హాస్టల్‌లో మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేసుకున్నామని దీనిపై కమీషనర్ సానుకూలంగా స్పందించారన్నారు. శనివారం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు అక్కడున్న పరిస్థితిని సమీక్షించి ప్రస్తుతానికి మున్సిపాలిటీకి సంబంధించిన బోరును మరమ్మతులు చేయిస్తామని వసతి గృహంలోకి కుళాయి కావాల్సిన యెడల దానికి సంబంధించి చలానా తీస్తే కుళాయి కనెక్షన్ల ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలో గల విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్‌లో గల నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## మోడీ సభకు తరలివెళ్లిన యలమంచిలి వైసీపీ నాయకులు

**యలమంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త**



విశాఖ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభలలో పాల్గొనేందుకు శనివారం యలమంచిలి పట్టణం, మండలం నుంచి సుమారు 13 బస్సులు ఏడుకార్లలో యలమంచిలి మండల, పట్టణ నాయకులు ఎంపిపి బోదెపు గోవింద్, జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాముల ఆధ్వర్యంలో విశాఖ పట్నంకు తరలివెళ్లినట్లు పట్టణ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాధ్‌లు తెలియజేశారు. వీరితో పాటుగా మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సివిక్ యాక్షన్ కార్యక్రమంలో గొడుగుల పంపిణీ

**ముంచంగిపుట్టు, నవంబర్ 12 ప్రభాతవార్త**




మండలంలో కేంద్రంలో గల హెూలీ గ్రౌండ్ వద్ద సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమంలో మండల పరిధిలోగల ప్రజలకు శనివారం గొడుగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమన్ని 198 బెటాలియన్ కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాల మేరకు, ఈ/198 బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ రాజ్‌కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివసిస్తున్న నిరుపేద గెలి చినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కల్పించి, ప్రభుత్వ పథకాలు అం దరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛభారత్, బాల ల, మహిళల రక్షణ తదితర అంశాలపై గిరిజన ప్రజలకు అవగాహన పరచారు. బాలలకు విద్యా భ్యాసంలో మక్కువ కల్పించి, విద్యాభ్యాసంలో ప్రోత్సహించి కుటుంబ అభివృద్ధి బాటలో కుటుం బ పెద్ద నడవాలని ప్రజలతో అన్నారు. యువత ఉపాధి కల్పన కొరకు పోలీసు బృందంతో మమేకంగా ఉండాలని, ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ అవకాశాల నిమిత్తం యువత అవగా హన పొందాలని తెలిపారు. భారత్ అభియాన్ కింద పౌరులకు అవగాహన సదస్సు నిర్వహిం చడమే ఈ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ప్రధాన ఉద్దేశం అని యువతకు తెలియపరచారు. సాధారణ పౌరులు మార్మూల ప్రాంతాలను నివసిస్తూ అభివృద్ధికి నోచుకుని ఉన్న కుటుంబాలను ఉద్దేశించి మండల కేంద్రంలో వారపు సంత నిర్వహణలో భాగంగా ఈరోజు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ని నిర్వహించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు గ్రామాల పేద ప్రజలకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేదలైన గిరి ప్రజలకు 188 మందికి కొడుకులు పంపిణీ చేస్తామని 198 బ్యాచ్ అసిస్టెంట్ కమిషనర్ వెల్లడించారు. మండల పరిధిలో పలుచోట్ల అవగా హన కార్యక్రమం నిర్వహించి రైతులతో మమేకమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంచింగిపుట్టు ఎస్ఐరవీందర్, ఈ/198 ఇనెస్పెక్టట్ ఎస్.ఎన్. యాదవ్ ఈ/198 సభ్యులు పాల్గొన్నారు.

## తల్లాబుతోటలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

**ముంచంగిపుట్టు, నవంబర్ 12 ప్రభాతవార్త**



మండలంలో గల సుజనకోట పంచాయితీ తల్లాబుతోట గ్రామంలో శనివారం ఫ్యామిలీ ఎస్.డాక్టర్ రమేష్ తన సిబ్బందితో వెళ్లి వైద్య సేవలు అందించారు. మొదటి ఓపీ చూసి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రోగుల వివరాలను సేకరించి, మెరుగైన వైద్య సేవలు అందించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డా.రమేష్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితి ఆరా తీస్తూ వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే ఆరోగ్య కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా నడవలేని పరిస్థితిలో ఉన్న రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుబ్రహ్మణ్యం, అశోక్, శ్రీను, లలిత, పద్మావతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

### రహదారి సౌకర్యం లేని ప్రాంతాలలో మోటార్ సైకిల్‌పై పర్యటన -ఆరుగురు టీచర్లపై క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమణ -అనుమతి లేని ఆధార్ సెంటర్‌పై చర్యలు

**పాడేరు, నవంబర్ 12 ప్రభాతవార్త**




మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన పాడేరు మండలం జామిగూడ, పెదబయలు మండలం బూసిపుట్టు పంచాయితీలో పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ముంచింగిపుట్టు ప్రధాన కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు అనుమతి లేని యాప్లతో రైతులను రిజిస్ట్రేషన్ చేయడం గమనించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సైను ఆదేశించారు. అదేవిధంగా ఏపీజీవీబీ, స్టేట్ బ్యాంక్ ఏటీఎంలో నగదు ఉండటం లేదని, ఏపీజీవీబీ కరస్పాండెంట్ ద్వారా నగదు తీసుకోవటానికి సర్వీస్ చార్జీల కన్నా అధికంగా తీసుకుంటున్నారని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే ఆయా బ్యాంకుల మేనేజర్లకు ఫిర్యాదు చేయడంతో పాటు వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అనుమతులేని ఏజెంట్ ఆధార్ అప్డేషన్ కరెక్షన్ తదితర పనులు చేయటం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తపరుస్తూ ఆయనపై కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ముంచింగి పుట్ట నుంచి బూసి పుట్టు చేరుకున్న కలెక్టర్ 104 వాహనం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 104 వాహనం తిరిగే షెడ్యూల్ని ముందుగానే గ్రామస్తులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైన ప్రతి ఒక్కరికి స్కానింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామంలో గర్భిణుల స్కానింగ్ అవసరమైతే ముంచింగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం సందర్శించాలని అవసరమైన ఎక్విప్‌మెంట్‌తో పాటు శిక్షణ పొందిన డాక్టర్ ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జామిగూడా గ్రామం సందర్శించిన కలెక్టర్ పిఐయు ద్వారా రూ.220 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి మార్చి నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కొజ్జారిగూడ, జాడి గూడ, గుంజువాడ, తారకి, జామిగూడ, పిన రావిల్లి, మొదలగు ఆరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయులు వారానికి ఒక్కరోజే వచ్చి వెంటనే వెళ్ళిపోతున్నారని ఆయా గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ, ఏటిడబ్ల్యూఓలు సోమవారం వ్యక్తిగతంగా కలవాలని ఆదేశించారు. వారిపై తగు చర్యలకు ఉపక్రమించారు. అదేవిధంగా కొజ్జారిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మనబడి నాడు-నేడు ఫేజ్ 1 క్రింద 18 లక్షల రూపాయలు మంజూరు కాగా ఎటువంటి పనులు చేపట్టలేదని సర్పంచ్, ఎంపీటీసీ, తదితరులు ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని దానిపై పూర్తి నివేదిక అందజేయాల్సిందిగా ట్రైబల్ వెల్ఫేర్ ఇఇని ఆదేశించారు. కొజ్జారిగూడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్టోబర్ నెలకు సరఫరా అయిన పాలు గుడ్లు ఇతర రేషన్ అర్హుల ఇంటికి అందించాలని, నవంబర్ నెల కోటను కూడా వారి వారి ఇండ్లకు అందించాలని ఆదేశించారు. జామిగూడ పంచాయితీ పరిధిలో గల 14 గ్రామాల్లో 11 గ్రామాలకు రూ.56 లక్షలతో జలజీవన్ మిషన్ కింద నీటి సరఫరా పనులు మంజూరయ్యాయని, అందులో మిగిలిన నిధులతో మిగిలిన మూడు గ్రామాలకు నీటి సరఫరా పథకాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పర్యటనల భాగంగా ఒక ఇంటి బయట ఉన్న వంతల బొజ్జయ్య దీనమైన ఆరోగ్య పరిస్థితిని గమనించిన కలెక్టర్ అతనికి కావలసిన సహాయం అందించాలని ఆదేశించారు. బూసిపుట్టు గ్రామ సచివాలయ భవనం కాంట్రాక్టర్ రాజు ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ సదరు కాంట్రాక్ట్ ను రద్దు చేయడంతో పాటు, అతనికి అప్పగించిన మిగిలిన కాంట్రాక్టులను కూడా రద్దుచేసి వేరొక కాంట్రాక్టర్‌తో పూర్తి చేయించాలని ఆదేశించారు. జామి గూడ నుంచి ఆంధ్ర ఒడిశా బోర్డర్ వరకు సరైన రహదారి సౌకర్యం లేనందున మేర కొంత దూరం జీపులో కొంత దూరం సర్పంచ్‌తో ద్విచక్ర వాహనంపై ప్రయాణించి రోడ్డు పరిస్థితిపై ఆరా తీశారు. ఈ పర్యటనలో సర్పంచ్, ఎంపీటీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

## తెదేపా ఆరోపణలు నిరాధారమైనవి : జెడ్పీటీసీ

**చింతపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ పాడేరు ఇన్‌చార్జి మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి వైసీపీ ప్రభుత్వంపై చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని, రైతుల సమస్యలు పట్టించుకోలేదని అనడం హాస్యాస్పదంగా ఉందని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనన్నారు. అటవీ భూములు సాగు చేసుకొంటున్న గిరిజన రైతులకు ఆ భూములపై హక్కు పట్టాలు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. మీ నాయకుడు 14 ఏళ్ళు పాలించి ఏనాడైనా గిరిజనుల కోసం, గిరిజనుల కష్టల గురించి ఆలోచన చేసిన సందర్భాలు ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. బాక్సైట్ జిఓలు తెచ్చింది ఎవరు, మైనింగ్ జరుగుతుందంటే తెదేపా ప్రభుత్వం హయాంలో ఇచ్చిన అనుమతులు కావా, వైసీపీ హయాంలో ఒక్క మైనింగ్‌కైనా అనుమతులు ఇచ్చిన దాఖలాలు ఉంటే చూపించమన్నారు. కల్ల బొల్ల మాటలు చెప్పి గిరిజన ప్రజలను నమ్మించాలనుకోవడం మీ అవివేకానికి నిదర్శనమన్నారు. రైతులకు రైతు భరోసా, గిరిజన రైతులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, రైతు భరోసా కేంద్రాల ద్వార సకాలంలో రాయితీపై విత్తనాలు పంపిణీ, విత్తు నుండి విక్రయం వరకు ప్రభుత్వమే అన్నీ భరిస్తుందన్నారు. మీరు మసిపూసీ మారేడుకాయని చెపితే నమ్మేందుకు ఎవరూ ఇక్కడ సిద్ధంగా లేరని గ్రహించాలన్నారు. హుందాగా విమర్శలు చేయాలే తప్ప చౌకబారు విమర్శలు చేసి జనంలో చులకన కావద్దని ఆయన హితవు పలికారు. అరకు పార్లమెంటు కార్యదర్శి పాంగి గణబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు వనగల బెన్నిబాబు, బాలరాజు, ఎర్రబొమ్మల సర్పంచ్ లోతా పండయ్య పాల్గొన్నారు.



## ఘనంగా పడిపూజ

**భీమునిపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త**

శ్రీ మణికంఠస్వీట్స్ అండ్ ఎం.ఎఫ్.సి సంస్థల అధినేత ఆదిమూలం బ్రదర్స్ ఆధ్వర్యంలో తగరపువలస గోస్తనీనది పక్కన శివాలయం దగ్గర ఉన్న స్థలంలో పడిపూజ, సన్నిధానం కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ కోసం రూ.12 లక్షలతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. శబరిమల వెళ్ళామనే రీతిలో ఈ సన్నిధానం ఏర్పాట్లు చేశారు. ఈ పూజా కార్యక్రమాన్ని గురుస్వామి ఆకెళ్ళ నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు అయ్యప్పస్వాములు మైమరచి అయ్యప్ప భక్తి గీతాలను భక్తిశ్రద్ధలతో ఆలపిం చారు. వారు భక్తిగీతాల పాడుతుంటే ఆప్రాంతమంతా సందడి చోటుచేసుకుంది. పడిపూజ కార్యక్రమాన్ని శ్యామల నందనాధచే నిర్వహించారు. ఈ పడిపూజ, సన్నిధానం కార్యక్రమంలో 18 మెట్లును ఏర్పాటు చేసి స్వాములు శబరిమల అయ్యప్పమెట్లు ఎక్కే విధంగా ఏర్పాటు చేసి స్వా ములకు దర్శనం కల్పించారు. నిజంగా అయ్యప్పస్వామి ఆలయంలోకి వచ్చామా అనేవిధంగా ఈ కార్యక్రమం ఉండడంతో అయ్యప్ప స్వాములు మరింత పరవశించి అయ్యప్ప పాటలు భక్తి తో ఆలపించారు. పంచామృతాలతో స్వామి వారికి అభిషేకాలు చేశారు. సుమారు 5 వేలు మం ది స్వాములు, భవానీలు, శివ మాలధారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గణపతి, లక్ష్మీ, అయ్యప్ప, శివుడు, కుమారస్వామి మండపాలను ఏర్పాటు చేశారు. మధ్యలో అయ్యప్ప స్వామి వారిని ఏర్పాటు చేశారు. ఈ సన్నిధానం కార్యక్రమంలో రాజమాతంగి ఉపన్యాసకులుగా వ్యవహరించారు. గాయకులు గురుస్వామి ప్రయాగ చక్రవర్తి వ్యవహరించారు. స్వాములకు ఎలాంటి అంతరాయం కలగకుండా వాలంటీర్లు సేవలు అందించారు. లక్ష్మీపురం గురుస్వామి గాడు తాతినాయుడు, గాడు శ్రీను, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, వైకాపా నాయకులు జగ్గుపిల్లి ప్రసాద్, తగరపువలస వ్యాపారులు పాల్గొన్నారు.

## రోగులకు పాలు, పండ్ల పంపిణీ

**నక్కపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త**



రోగులకు తల్లి లంక సన్యాసమ్మ జ్ఞాపకార్థంగా స్థానిక 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టు పండ్లు వారి కుమారులు లంక నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సత్తిబాబులు తదితరులు పంపిణీ చేశారు.

# త్వరలో ఏపీకి వందేభారత్

7వపేజీ తరువాయి



కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. శనివారం విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలోని రైల్వే, ప్లాట్‌ఫాంలు, సౌకర్యాల కల్పన మరింత పెరిగిందన్నారు. రూ.446 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్‌ను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఆధునికీకరిస్తున్నామన్నారు. గత 8 ఉళ్లలో రైల్వే అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. అన్ని రైల్వే స్టేషన్లలో ప్రపంచస్థాయి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 2014కు ముందు ఏపీకి రూ.986 కోట్లు వచ్చాయన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రూ.7032 కోట్లు వచ్చాయన్నారు. మోదీ నాయకత్వంలో వందేభారత్ రైలు కల సాకారమైందన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు కూడా వందేభారత్ రైలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# పీఎం, సీఎం సభ గ్రాండ్ సక్సెస్

7వపేజీ తరువాయి


సుమారు రెండున్నర నుంచి మూడు లక్షల మంది జనం హాజరైనట్టు తెలియజేశారు. లక్షలాది మంది సభకు తరలివచ్చినా... జనం లేరంటూ కొంతమంది చేసిన వ్యాఖ్యలు వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నామన్నారు. ఎవరేమనుకున్నా ఈ సభ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని ఆయన చెప్పారు. అన్నింటికీ మించి మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ సభలో ప్రసంగించిన తీరు అత్యద్భుతమని పుందని ఆయన కొనియాడారు. రాజకీయ ప్రయోజనాల కన్నా.. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని జగన్మోహన్‌రెడ్డి చెప్పిన తీరు హుందాగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలను జగన్మోహన్‌రెడ్డి ఈ సభలో ప్రస్తావించారని పోలవరం, రైల్వేజోన్, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్, విభజన హామీలను ముఖ్యమంత్రి మాట్లాడారని అమర్‌నాథ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర తరఫున అనుకున్న విధంగానే గౌరవ మర్యాదలు అందించామని ఆయన చెప్పారు. మంత్రి మోదీని కలిసినప్పుడల్లా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర అంశాల మీద చర్చిస్తూనే ఉన్నారని, ఎల్లో మీడియా దీనిని అర్థం చేసుకోలేకపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరైన నిర్ణయం తీసుకుంటారన్న ఆశాభావాన్ని అమర్‌నాథ్ వ్యక్తంచేశారు.

**ప్రధాని సానుభూతి పొందేందుకు పవన్ తహతహ**

చాలాకాలం తర్వాత ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడటం మానేసి, ఆయన సానుభూతి పొందేలా బాగా నటించారని మంత్రి అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడటం మానేసి, తమను వేధిస్తున్నారంటూ ప్రధానికి చెప్పి సానుభూతి పొందాలనుకుని వకీలు పద్దరున్నారు. చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ మోదీ ముందు చదవాలని పవన్‌కళ్యాణ్ చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో, దీనవదనంతో బయటికి వచ్చి, ఏదో సంతాప సభలో మాట్లాడినట్లు ఉందని ఆయన ముఖ కవళికలనుబట్టి అర్థం అవుతుందని అన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సాగిన పీఎం, సీఎం సభను తప్పుదోవ పట్టించేందుకు పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ చిలకా గోరింకల్లా బీచ్ వాకకు వెళ్లి రుషికొండ గుట్టలెక్కి ఫోటోలు తీసుకొని ఏం సాధించాలనుకుంటున్నారని అమర్‌నాథ్ ప్రశ్నించారు.

# ప్రధాని మోడీ, సీఎం జగన్ బహిరంగ సభ..

7వపేజీ తరువాయి



సభకు హాజరయ్యే వాళ్ళకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. సభకు వచ్చిన దగ్గర నుంచి మళ్ళీ తిరిగి వెళ్లే వరకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి దాదాపు లక్షన్నర ఆహారపొట్లాలను పంపిణీచేశారు. మోడీ బహిరంగ సభ ప్రారంభించిన తరువాత కూడా భారీ సంఖ్యలో ప్రజలు ఈ సభలో పాల్గొనేందుకు జనం రావడం



విశేషం. మద్దిలపాలెం, వాల్తేరు వైపు వెళ్లే అన్ని మార్గాల్లోనూ వాహనాలను దారి మళ్లించగా.. నగరంలోకి భారీ వాహనాలు రాకుండా ఆంక్షలు విధించారు.

**పోటా పోటీగా జన సమీకరణ..**



గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోడీ, సీఎం జగన్ సభకు జనాన్ని పోటా పోటీగా తరలించారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తుండడంతో పాటు మోడీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసు కోవడంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముఖ్యంగా నగరం నుంచి పెద్ద ఎత్తున జనాన్ని తరలించే బాధ్యతను వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులూ తమ భుజాలపై వేసుకున్నారు. నగరంలో ఎక్కడ చూసినా బస్సులు, ఆటోలు, కార్లు, వ్యాన్లు అన్నీ ఏయూ వైపే వెళ్లాయి. జీవీఎంసీ అధికారులు కూడా డ్వాక్రా మహిళలు, ఆర్పీలు, వాలంటీర్లు, ప్రభుత్వ పథక లబ్దిదారులను సభకు పెద్దఎత్తున తరలించారు.

# జగన్ దెబ్బ మామూలుగా లేదాయే!

7వపేజీ తరువాయి

టీడీపీ, అలాగే బీజేపీలోని చంద్రబాబు మనుషులు నిత్యం పనిచేస్తుంటారు. ఇందులో భాగమే తరచూ జగన్ పాలనపై కేంద్ర పెద్దలు దృష్టిసారించారని, తగిన సమయంలో సరైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించడాన్ని గమనించొచ్చు. ఈ నేపథ్యంలో ఇవాళ్టి ఆంధ్రా యూనివర్సిటీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్ తక్కువగా మాట్లాడినప్పటికీ, అనుకున్న ప్రయోజనాల్ని నెరవేర్చుకున్నారు. జనానికి తాను సంపదలుచుకున్న సంకేతాల్ని దిగ్విజయంగా చేరవేయగలిగారు. ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించేలా జగన్ మాట్లాడిన ఆ మాటలేంటంటే... 'రా ష్ట్రంలో అభివృద్ధి, పరిపాలన వికేంద్రీకరణ, పారదర్శకత మా ప్రాధాన్యం. కేంద్ర ప్రభుత్వంతో మా అనుబంధం రాజకీయాలకు అతీతం. మాకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరో అజెండా వుండదు' అని ప్రధాని మోదీ ఎదుట జగన్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. మూడు రాజధానులకు తమ ప్రభుత్వం కట్టుబడి వున్నట్టు ప్రధాని ఎదుటే స్పష్టంచేశారు. అలాగే ప్రధాని మోదీతో పవన్ భేటీ నేపథ్యంలో జగన్‌ను కట్టడి చేస్తారంటూ ఎల్లో మీడియా విస్తృత ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. అలా ప్రచారానికి తెరదించుతూ.... కేంద్ర ప్రభుత్వంతో తమ అనుబంధం రాజకీయాలు, పార్టీలకు అతీతమని చెప్పడం ద్వారా.. మోదీ సర్కార్‌తో తమకు సన్నిహిత సంబంధాలున్నాయనే మెసేజ్ పంపారు. తద్వారా తననెవరూ ఏమీ చేయలేరని ప్రత్యర్థులకు హెచ్చరిక పంపారు. అందుకు తగ్గట్టుగానే బహిరంగ సభా వేదికపై మోడీ, జగన్ ఉల్లాసంగా ముచ్చట్లు చెప్పుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. తనకు వ్యతిరేకంగా బీజేపీలోని టీడీపీ నాయకులు చేసే శ్రమ వృథా అని జగన్ పరోక్షంగా వారిని సబావేదికపై నుంచి హెచ్చరించారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అండ ఉన్నంత వరకూ జగన్‌ను ఏమీ చేయలేమనే నిరాశనిస్రృహలు సీఎం వ్యతిరేకుల్లో అలుముకున్నాయి.

# డీజీపీ నేతృత్వంలో విజయవంతంగా ముగిసిన ప్రధాని పర్యటన

7వపేజీ తరువాయి

శ్రీకాంత్, రాష్ట్ర ఉన్నతాధికారులు గత వారం రోజులుగా నగరంలో పరిస్థితులను ఏప్పటికప్పుడు అంచనా వేస్తూ, ఎంతో పగడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసి, అనునిత్యం పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి నగరంలో బస చేసి కార్యక్రమానికి సంబందించి భద్రతా ఏర్పాట్లు, సభకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలను చేపట్టారు. ఇతర సభా ప్రాంగణాలను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తూ ప్రధానమంత్రి నగర పర్యటన, రోడ్ షో, సభా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయంతంగా నిర్వహించడంలో సహకరించిన వివిధ శాఖల సిబ్బందికి ఈ సందర్భంగా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్రంతో మా బంధం.. రాజకీయాలకు అతీతం

7వపేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. పదివేల 747 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుం టున్నానన్నారు. ప్రతి కుంటుంబం నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం తరపున మీ సహాయం అందించాలని కోరుతున్నానన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అన్యాయాల్ని గుర్తుంచుకుంటారన్నారు. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా విభజన హామీల్నించి పోలవరం నుంచి ప్రత్యేక హోదా వరకూ విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి రైల్వే జోన్ వరకూ చేసిన అన్ని విజ్ఞప్తుల్ని పరిగణలోకి తీసుకుని పరిష్కరిస్తారని కోరుకుంటున్నామన్నారు. ఈ విజ్ఞప్తుల్ని పెద్దలైన మీరు సహృదయంతో స్వీకరించి పరిష్కరిస్తారని, సదా మీ ఆశీస్సులు అందిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నానని అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

# దటీజ్ పవన్..

7వపేజీ తరువాయి



హోటల్‌లో బస చేశారు. వేలాది మంది పోలీసులు ప్రధాని పర్యటన నేపథ్యంలో బందోబస్తులో తలమునకలై ఉన్నారు. ప్రధాని సభ సక్సెస్ కావడంతో అది తమ ప్రతాపమే అంటూ ప్రభుత్వ పెద్దలు ఆందోత్సవాల్లో మునిగి తేలారు. పోలీసు బలగాలు కూడా ప్రధాని పర్యటన సజావుగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు. రోజుల తరబడి వారు పడిన కష్టాన్ని నెమరువేసుకుంటూ సేదతీరుతున్న సమయంలో హఠాత్తుగా జనసేనాని తన మందీ మార్బలంతో వివాదస్పద ప్రాంతమైన రిషికొండ ప్రాంతాన్ని సందర్శించేందుకు శనివారం సాయంత్రం బయలు దేరి వెళ్ళారు. దీంతో



ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ పోలీసు బలగాలు హుటాహుటిన రిషికొండ చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతున్నారంటూ ఇప్పటికే పవన్ పలు పర్యాయాలు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అయితే రిషికొండను సందర్శించేందుకు తెలుగుదేశం, వామపక్షాల అగ్రనేతలు విశ్వప్రయత్నాలు చేసినా ప్రభుత్వం ఉక్కుపాదం మోపి వారి యత్నాలను అడ్డుకుంది. చివరికి హైకోర్టు న్యాయవాదులను సైతం



రిషికొండ సందర్శనకు అనుమతివ్వలేదు. అయితే అనూహ్యంగా శనివారం సాయంత్రం పవన్ రిషికొండ ప్రాంతాన్ని సందర్శించారు. అయితే కొండ చుట్టూ ఎత్తైన బారికేడ్లు పెట్టి లోపల పనులు చేస్తుండడంతో బయట నుంచి కొండపై జరుగుతున్న పనులను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం పవన్ రుషికొండ, రామానాయుడు స్టూడియో పరిసరాల్లోని బీచ్‌లో వాకింగ్ చేసి కొంత సేపు సేద తీరారు. సమీపంలోని మత్స్యకార గ్రామాన్ని సందర్శించారు. మత్స్యకారులతో సమావేశమై వారితో సమేకమయ్యారు. పవన్ వెంట జీవీఎంసీ కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, జనసేన రాజకీయాల విభాగం ఇన్‌చార్జి నాదేండ్ల మనోహర్, తదితరులు ఉన్నారు.

# 110 ఏళ్ళు దాటినా..

## ఆగని మలేరియా మరణ మృదంగం.. దోమల పట్ల అప్రమత్తతే రక్ష

విశాఖపట్నం, ప్రభాతవార్త

ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ చక్రవర్తి చివరకు దోమకాటుకు గురై మరణించాడని చరిత్ర చెబుతున్న సత్యం. రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా దోమలద్వారా ప్రబలుతున్నట్లు తొలిసారిగా మన హైదరాబాద్‌లోనే గుర్తించి ప్రపంచానికి చాటిచెప్పి దాదాపుగా 112ఏళ్ళు దాటినా నేటికీ మలేరియాకు మాత్రం నూరేళ్ళు నిండలేదు. తరచూ మలేరియా జ్వరంతో ప్రాణాలు విడవడం దేశంతోపాటు చాలా జిల్లాల్లోను పెరుగుతున్న మలేరియా ఉధృతిని సూచిస్తోంది. ఒకవైపు గోరువెచ్చని వాతావరణం, చీకటి పడుతున్న కొలది కొద్దికిద్దిగా చల్లదనం పెరుగుతూ, రాత్రి 10 గంటలయ్యేసరికి పూర్తి చలిపరిస్థితి కలగడంతో ఫ్యానులు లేకుండా నిద్రిస్తుండడం వలన దోమలు విజృంభించే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనివలన మలేరియా తదితర జ్వరగ్రస్తులు ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసేందుకై ఈ ప్రత్యేక కథనాన్ని ప్రభాతవార్త మీముందుంచుతుంది.

**మలేరియా వ్యాప్తి :** మలేరియా దోమలద్వారా వ్యాపించే ఒక రోగం. మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుంది. పరాన్నజీవులు తమ అహారంకోసం తాము నిశిస్తున్న ఇళ్ళలోని మనుషులుపైనే అధారపడతాయి.ప్లాస్మోడియం అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోవాలు ఏకకణజీవులు. కాని వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేస్తున్నాయి.

**మలేరియాలలో ముఖ్యమైనవి:** మలేరియాలో ముఖ్యమైనవి అరు రకాలుగా చెప్పవచ్చు. అవి. 1. ప్లాస్మోడియం పాల్సిఫారం 2. ప్లాస్మోడియం వైవాక్స్ 3. ప్లాస్మోడియం మలేరియై 4. ప్లాస్మోడియం ఒవేల్ 5. ప్లాస్మోడియం సెమీఒవేల్ 6. ప్లాస్మోడియం నోవెస్లీ. వీటిలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం పాల్సిఫారం ఎక్కువమంది ప్రజలకు సోకుతాయి. వీటిలో ప్లాస్మోడియం పాల్సిఫారం అన్నిటికంటే ప్రాణాంతకమైనదిగా వైద్యనిపుణులు అనుమానిస్తున్నారు.

**మలేరియా చరిత్ర ఏమిటి :** 50వేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టిపీడిస్తోన్నట్లుగా చరిత్రలు చెబుతున్నాయి. క్రీ.పూ 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియాలింటి జ్వరాలు వచ్చినట్లుగా అధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు మల అరియ అనే ఇటాలియన్ పదాలనుండి పుట్టినట్లుగా తెలుస్తుంది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండడంవల్ల ఈజ్వరాన్ని మార్స్‌ఫీవర్(చిత్తడి జ్వరం) అనికూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ అల్ఫోన్స్ లావెరస్ అల్జీరియాలో పనిచేస్తున్నపుడు ఎర్రరక్త కణాలలో పరాన్నజీవులను కనుగొన్నాడు. ఈపరాన్నజీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. ఈపరాన్నజీవికి ప్లాస్మోడియం అనే పేరును ఎట్టోర్ మర్ఫేయఫవా మరియు ఎంజల్లో చెల్లి అనే ఇద్దరు ఇటలీ శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఇది జరిగిన తర్వాత సంవత్సరానికి కార్లోసి ఫిన్లే అనే క్యూబా డాక్టరు ఈపరాన్నజీవులు వోమలద్వారా వ్యాపిస్తాయని ప్రతిపాదించాడు. 1898లో సర్‌రోనాల్డ్‌రోస్ భారతదేశంలో పరిశోధన చేస్తున్నపుడు దానిని నిరూపించాడు. అందుకుగాను అతనికి 1902లో నోబెల్‌బహుమతి లభించింది.

**మలేరియా ఎలాసోకుతుంది:** మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటువలన జరుగుతుంది. తన జీవిత చక్రాన్ని పూర్తిచేసుకోవడం కోసం మలేరియా పరాన్నజీవికి మనుషులు అవసరం మనిషికి కుట్టినపుడు లాలాజలాన్ని వదులుతుంది. అలాలాజలంలో స్పోరోజాయిట్స్ ఉంటాయి. అవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. అక్కడనుండి అవి మీరోజాయిట్స్‌గా కాలేయం, ఎర్రరక్త కణాలలో పరిణితి చెందుతాయి. ఇలా పరిణితి చెందిన మీరోజాయిట్స్ వల్ల వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అన్ని దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతిలో అడదోమలువల్ల మాత్రమే మనుషులకు వ్యాధిసోకుతుంది. ఇతరమార్గాలవల్ల ద్వారాకూడా ఈవ్యాధి సోకవచ్చు.

**ఈ పరాన్నజీవులు మనుషులలో ఎలా బ్రతుకుతాయి:** మనుషులలోకి వచ్చిన ప్లాస్మోడియాన్ని స్పోరోజోయైట్స్ అని పిలుస్తారు. మనుషులలోకి ప్రవేశించిన వెంటనే ఇవి కాలేయంలోకి వెళ్ళి అక్కడ తమ సంతతిని వృద్ధిపరుచుకుంటాయి. అప్పుడే అవి మెరోజోయైట్ దశకు చేరుకుంటాయి. మెరోజోయైట్స్ దశలో ఉన్న ప్లాస్మోడియం ఎర్ర రక్తకణాలలో చేరుతాయి. అక్కడ మరలా మరిన్ని మెరోజోయైట్స్‌ని సృష్టిస్తాయి. వాటి సంతతి అలా పెరిగిపోయి ఎర్రరక్తకణాలలో ఏమాత్రం ఇమడలేక వాటిని బద్దలు చేసుకుని బయటకు వచ్చేస్తాయి. సరిగ్గా ఈదశలోనే వ్యాధిసోకిన మనిషి బాగా నీరసంగా కనిపిస్తాడు. జ్వరంకూడా వస్తుంది. ఇలా కొన్నిరోజులు పాటు జరుగుతూఉంటుంది. దీనిని పరోక్షిసం అని అంటారు అనగా హఠాత్తుగా జరిగే దాడి. అయితే పైన చెప్పిన ప్లాస్మోడియంలలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం ఒవేల్ కాలేయంలో ఎక్కువసేపు ఉంటాయి. అవి కాలేయంలో ఉన్నంతసేపు మనిషి బాగానే కనిపిస్తాడు.

# కామ్రేడ్ గుజ్జు రామునాయుడు వర్ధంతి



భీమునిపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త

సిపిఐ-ఎఐటియుసి విశాఖ జిల్లా స్థాయి నాయకులు, కీర్తిశేషులు కామ్రేడ్ గుజ్జు రామునాయుడు వర్ధంతి కార్యక్రమం గుడివాడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్ర హానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం రాము నాయుడు విగ్రహం వద్ద ఏఐటియుసి పతాకావిష్కరణ గుడివాడ గ్రామ సర్పంచ్ చిల్ల జమున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, అల్లు బాబూరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో చేస్తున్నటువంటి అన్యాయాలను అంశాల వారీగా వివరించారు. సిపిఐ జాతీయ పార్టీ మహాసభలు భారతీయ జనతా పార్టీని గద్దె దింపడం కోసం వామపక్ష, లౌకిక, ప్రజా తంత్ర శక్తులను ఐక్యపరిచి కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలు పునిచ్చినట్లు తెలిపారు. చిట్టి వలస లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొండపు ఈశ్వరరావు మాట్లాడుతూ చిట్టివలస జూట్ కార్మికులకు ఇంకా రావలసిన వాటి గురించి జూట్ మిల్ యాజ మాన్యంతో మాట్లాడుతున్నామని అన్నారు. సిపిఐ భీమిలి ఏరియా కార్యదర్శి దుంప శ్రీనివాస రావు మాట్లాడుతూ గుజ్జు రామునాయుడు చేసిన సేవలను కొనియాడారు. సహాయ కార్యదర్శి కానూరు రాంబాబు, చిల్ల అప్పలసూరి(పుల్ల), చిల్లరామ్ పైడి, గుజ్జు ఎర్రయ్య, తూతికసోమరాజు, ఎరుసు అప్పల నరసయ్య, సరగడ ఈశ్వరరావు, ఎక్స్ ఎంపిటీసీ దాసరి అప్పలస్వామి, కానూరి సూర్యనారాయణ, జల్ది సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సేవాపీఠంను సందర్శించిన శబరిమలై మేల్ శాంతి బ్రహ్మశ్రీ



భీమునిపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త

శబరిమలై మేల్ శాంతి బ్రహ్మశ్రీ ఎం.ఎన్. రెజ్‌కుమార్ నంబూద్రి లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠంను సందర్శించారు. శ్రీ అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవాపీఠంలో నిర్వ హిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి వారు నిత్యాన్నదానం (మహ నారా యణ సేవ) కార్యక్రమంలో పాల్గొ ని అయ్యప్ప స్వాములకు, భవానీలకు తీర్థప్రసాదాలను అందజేసి తదుపరి శ్రీ అయ్యప్పస్వాము లను, భవానీలను ఆశీర్వదించారు. దాతలు సహాయ సహకరాలతో నిత్యాన్నదానం కార్యాక్రమం నిర్వహిస్తున్న శ్రీ అయ్యప్ప సేవాపీఠం ధరకర్త గాడు తాతినాయుడును అభినందించారు. తదు పరి నంబూద్రిని తగరపువలస శ్రీ మణికంఠ స్వీట్స్ అధినేత గురుస్వామి ఆదిమూలం నాగరాజు, గురుస్వాములు గాడు శ్రీను, మాల్యాద్రి, కొండ బాబు, కంఠుభుక్త వెంకన్న, పసుమర్ది గోపాల రావు, నీలాపు సూర్యనారాయణ, కనకల అప్పలరాజు, తుపాకుల పైడిరాజు, గాడు సన్యాసి నాయుడు, కాళ్ళ సన్యాసినాయిడు, మజ్జి వెంకటరావు ఆధ్వర్యంలో మేల్ శాంతి ఎంఎన్ రెజ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల భారత అయ్యప్ప ధర్మప్రచార సభ కార్యదర్శి రుద్ర కోటేశ్వరరారావు ఉపాధ్యక్షులు పైల అధిమోహన్ రెడ్డితో పాటు లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు పరిసర ప్రాం తాల్లో ఉన్న గురుస్వాములు భవానీలు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# చినదొడ్డిగల్లు గురుస్వామికి ఘన సన్మానం



నక్కపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన గురుస్వామి దాడి శెట్టి ఈశ్వరరావును ఉపమాక గురు భవానీ పీఠంలో శని వారం ఘనంగా సన్మానించారు. చిన దొడ్డి గల్లు గ్రామానికి చెందిన దాడి శెట్టి ఈశ్వరరావు గురుస్వామితో పా టు పలువురు ఉపమాక దుర్గా భవానీ పీఠాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి ఈశ్వరరావును గురుభవానీ దవరసింగి రాంబాబు దుశ్శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఈశ్వర రావు గురుస్వామి మాట్లాడుతూ నిత్య పూజలందుకుంటున్న అమ్మవారి పీఠాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో తోట సత్తిబాబు, రాజేష్, జి.నాగేశ్వరరావు, కె.కిషోర్, వెలగా రమేష్, దమ్ము కోటి, బద్ది దొరబాబు, ఎ.వెంకటేశ్వరరావు, కొమ్మిరెడ్డి జోగారావు, లింగంపల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీలో పాఠశాలల రాష్ట్ర స్థాయి యోగా పోటీలు

## 13 జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు రాష్ట్ర జట్టుకు ఎంపిక

భీమునిపట్నం, నవంబర్ 12 ప్రభాతవార్త



స్థానిక సెయింట్ ఎన్స్ పాఠశాలలో శనివారం ప్రభుత్వ పాఠశాలలు స్కూలు గేమ్స్ ఫెడరేషన్ పరంగా రాష్ట్ర జట్టు ఎంపిక జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. మెగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి కె.అవినాష్ జిల్లా అధ్యక్షులు రావి శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి యు.రామరమ ఆధ్వర్యంలో జరిగే 13 జిల్లాల యోగా జట్టు పోటీలు రెండు రోజులు శని, ఆది వారం నిర్వహిస్తారు. రాష్ట్ర జట్టును జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా స్కూలు గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి అధ్యక్ష తన జరిగిన పోటీలు ప్రారంభ సభలో వైఎస్సార్ పార్టీ నాయకులు మైలపల్లి భారతి, శిల్పా సరళా రాణి, ఎన్ కరుణాకరరెడ్డి మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, సెయింటెన్స్ పాఠశాల సుపిరి యర్ సిస్టర్ సవిత సెయింట్ ఎన్స్ గ్రూపు కో ఆర్డినేటర్ సిస్టర్ థెరిస్సా మేరి విశ్రాంతి బిఎన్‌ఎఫ్ కమిండెంట్ కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, శిష్టకరణాలు సంఘం జిల్లా మహిళా అధ్యక్షు రాలు మహంతి ప్రశాంతి పాల్గొన్నారు. యోగా ప్రదర్శనలు నిర్వహించారు. 13 జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు యోగా పోటీల్లో పాల్గొన్నారు. మైలపల్లి భారతి శిష్టకరణ మైలపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి కుట్రలను ఎదుర్కోండి : బుద్ధ

చోడవరం నవంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్ రెడ్డి కుట్రలను, నియంత పాలనను ఎదుర్కోనాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ శాసన మండల సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆర్‌టిఎస్ శిక్షణా తరగతులు చోడవరంలో నియోజవర్గం ఇన్ చార్జి బత్తుల తాతయ్యబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు టీడీపీ సభ్యులు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసి వైసీపీ అరాచక పాలన వివరించాలని యువకులందరూ ముందుకు వచ్చి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి యువతకు ఆశలు కల్పించి ఓట్లు దండుకొని వదిలేశారని ప్రభుత్వంలో ఉన్న 2 లక్షల 30 వేలు ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగ సమస్యను నిర్మూలన చేస్తానని ప్రత్యేక హొదా వస్తే 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని నమ్మించి మోసం చేశారని నాగ జగదీష్ అన్నారు. సోషల్ మీడియా వేదికగా యువతీ యువకులకు జగన్ రెడ్డి మోసాల్ని విస్తృతంగా ప్రచారం చేయాలని చోడవరం నియోజవర్గంలో ఇళ్ల పట్టాలు పేరుతో భూములు దోచుకుని ప్రభుత్వానికి అధిక రేట్లుకు అమ్ముకొని వైసిపి నాయకులు దోచుకున్నారని తెల్లవారి లేచి చూస్తే ప్రతి అవినీతి కుంభకోణంలో వైసిపి నాయకులు ఉంటున్నారని విజయ్ సాయి రెడ్డి అల్లుడు తమ్ముడు ఢిల్లీ లిక్కర్ కోణంలో ఈడి అరెస్టు చేశారని దీని వెనుక అసలు వ్యక్తి లిక్కర్ డాన్ జగన్ రెడ్డి విజయ్ సాయి రెడ్డి అని పత్రికలు ఘోషిస్తున్నాయని నాగజగదీష్ అన్నారు. ఆర్‌టిఎస్ శిక్షణా తరగతులు అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో జరుగుతాయని ప్రతి ఒక్కరు కూడా రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని సోషల్ మీడియాను ఉపయోగించుకొని జగన్ రెడ్డి కుట్రలను ఎదుర్కోవాలని తెలుగుదేశం పార్టీ, అనుబంధ సంస్థల సభ్యులు కూడా ప్రతిరోజు సోషల్ మీడియాని అప్ డేట్ చేసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర పార్టీ పెట్టే పోస్టులు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వినియోగించుకోవాలని యువతకు మంచి భవిష్య తెలుగుదేశం పార్టీలోనే ఉంటుందని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేసే బాధ్యత మనదేనని పార్టీ శ్రేణులకు నాగ జగదీష్ దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, వెంకట సత్యనారాయణ (పెదబాబు) మాజీ మార్కెట్ చైర్మన్ పూతి కోటేశ్వరరావు, గోకివాడ కోటేశ్వరరావు, దేవర రవికుమార్ నాలుగు మండలాల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంభీరంలో డెంగ్యూ కేసు నమోదు.. భయాందోళనలో గ్రామస్తులు

ఆనందపురం, నవంబర్ 13, ప్రభాతవార్త



ఆనందపురం మండలం గంభీరం సచివాలయం యాతపేట ఎస్టి కాలనీలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో గ్రామస్తులు భయాందోళన పట్టుకుంది. గ్రామానికి చెందిన సిహెచ్ ఆశ(28) సాధారణ జ్వరంతో పరీక్షలు చేసుకోక డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామంలో పర్యటించి జ్వరాలతో బాధపడు తున్న వారికి పరీక్షలు నిర్వహించారు. గ్రామ పరిసరాల్లో క్లోరినేషన్ చేశారు. సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు సన్యాసిరావు, ఆరోగ్యకార్యకర్తలు ఎం.సత్యవతి, అప్పలరాజు, ఆశా కార్యకర్తలు కొండమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు మెరుగు పర్చుకోండి

### అటల్ టింకరింగ్ లాబ్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ పిలుపు

పాడేరు, నవంబర్ 12, ప్రభాతవార్త



పాడేరు తలారిసింగి జి.టి.డబ్ల్యూ సిహెచ్ బాయ్స్ స్కూల్ నందు అటల్ టింకరింగ్ లాబ్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచుకొని దేశానికి గర్వకారణంగా ఉండేందుకు పాటు పడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ల్యాబ్‌లో అత్యాధునిక టెక్నాలజీతో ఉన్న వర్కింగ్ మోడల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించి వాటి పని తీరును కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ విద్యార్థులను అభినందిస్తూ నూతన ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. స్టెమ్ రోబో సిబ్బందికి కంప్యూటర్స్ ఏర్పాటు చెయ్యమని సూచించారు.ఈ స్కూల్‌లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ లాబ్ జిల్లాలో గల 11 మండలాలకు హబ్‌గా ఏర్పాటుచేయుట జరిగిందని, తద్వారా 11 మండలాలలో గల టీచర్స్‌కు, విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీలో శిక్షణ ఇప్పిస్తామని స్టెమ్ రోబో టెక్నాలజీ నిర్వాహకులు తెలిపారు. ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ చిన్న వయసు నుంచి పిల్లలకు వినూత్న ఆలోచనలు, టెక్నాలజీ, రోబోటిక్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ కొండలరావు, డిఇఓ డా.రమేష్, ఏ.టి.డబ్ల్యూఓ రజని, స్టెమ్ టెక్నాలజీ సిబ్బంది, స్కూల్ హెచ్.ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పైపుల ద్వారా ఇళ్లలోకి నీటిని తరలిస్తున్న పలువురు

యలమంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యంగా యలమంచిలి పట్టణంలో వార్డులలో త్రాగునీటిని సరఫరా చేస్తున్న మున్సిపల్ అధికారులు ప్రతివీధిలోనూ కుళాయిల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా కొన్ని వీధుల్లో మంచినీటిని కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని అక్రమంగా కుళాయిలకు ప్రైవేటుగా పైపులు తగిలించి నీటిని కొందరు ఇళ్లలోకి వారి నిత్యావసరాలకు, కొన్ని చోట్ల అదే నీటిని నిర్మాణంలో ఉన్న భవనాలను తడుపుకునేందుకు కూడా వినియోగించుకుంటున్నారు. శనివారం కొత్తపేటలో గల కుంచం వారి వీధిలో పబ్లిక్ మున్సిపల్ కుళాయికి కొంతమంది నివాసస్తులు ప్రైవేట్‌గా పైపులు అమర్చడం జరిగింది. ఇలా చాలా రోజులుగా జరుగుతున్నాదని దానివలన ఆ వీధిలో ఉండే స్థానిక కాలనీ వాసులు మంచినీటిని పట్టుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ విషయమై స్థానిక మున్సిపల్ డిఈని సంప్రదించగా పైపుల ద్వారా త్రాగునీటిని పట్టుకోకూడదని ఎక్కడైతే కుళాయి ఉంటుందో అక్కడికే వచ్చి మంచినీటిని పట్టుకోవాలని అలా కాకుండా స్వార్థపూరితంగా పబ్లిక్ మంచినీటి కుళాయికి పైపులు తగిలించి ఇంటిలోకి నీటిని తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యలమంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలో శనివారం పురుషోత్తపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వేగి వెంకట నర్సింహమూర్తి(63) అను వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.సన్ని బాబు తెలిపిన వివరాల ప్రకారం కోటవురట్ల మండలం గవరపాలెం గ్రామానికి చెందిన వేగి వెంకట నర్సింహమూర్తి వ్యక్తిగత పనులపై యలమంచిలి వచ్చి తన టివిఎస్ ద్విచక్రవాహనంపై తిరిగి వెళ్తున్నప్పుడు పురుషోత్తపురం వద్ద శుక్రవారం వెనుక నుంచి వాహనం వచ్చి గుద్దేయ్యడంతో తీవ్ర గాయాలైన అతనిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారన్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## నేడు బండిమాంబ అమ్మవారి పండుగ



యలమంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త

ఏటికొప్పాక గ్రామంలో కార్తీకమాసంలో ప్రతీ మూడో ఆదివారం బండితల్లమ్మవారి పండుగ నిర్వహించడం ఎన్నో సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తోంది. నవంబర్ 13న మూడో ఆదివారం కావడంతో గ్రామ పెద్దలు అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యులు వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము మాట్లాడుతూ బండితల్లమ్మ చాలా మహిమ గల దేవత అని, పరిసర ప్రాంతాల నుండి ప్రతీ ఏటా అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తారన్నారు. అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, గ్రామంలో విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం పట్టణంలో జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై కె.సన్నిబాబు, స్టేషన్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

## వీధి విక్రయదారులకు వ్యాపార భద్రత కల్పించాలి

### ఎఐటియుసి అల్లూరి జిల్లా కో-కన్వీనర్ అమర్

పాడేరు, నవంబర్12, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్ద చిరు వ్యాపారస్థుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కో- కన్వీనర్ అమర్ పాల్గొని మాట్లాడుతూ వీధివిక్రయదారుల చట్టం 2014 మే 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన ప్పటికీ ఆ చట్టం మున్సిపాలిటీల వరకే పరిమితం కావడం వలన పంచాయితీల పరిధిలో వీధివిక్ర యదారులు, చిరు వ్యాపారస్తులు, తోపుడుబండ్ల మీద పళ్ళు, కూరగాయలు, ఫ్యాన్సీ, బట్టలు, చెప్పులు తదితర వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారస్తులకు గుర్తింపు లేకపోవటం వలన తీవ్ర అన్యాయం జరుగుతున్నారని అన్నారు. మున్సిపాలిటీల పరిధిలో వీధివిక్రయదారులకు, చిరు వ్యాపారస్తులకు మున్సిపాలిటీలో టౌన్ వెండింగ్ కమిటీ ఫోటో ఐడి కార్డులు ఇచ్చినటువంటి మాదిరిగా మున్సిపాలిటీ లలో వారిని ప్రభుత్వం గుర్తించిన మాదిరిగా పంచాయితీ పరిధిలో కూడా చిరు వ్యాపారస్తులను గుర్తించి వారికి ఫోటో ఐడెంటి కార్డు ఇవ్వాలని వీరిని పంచాయితీ పరిధిలో వీధివిక్రయదారులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలానే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రం కావడం వలన వ్యాపారాలు తొలిగించాలని అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. పంచాయితీ వారికి పన్నులు కడుతున్నప్పటికీ చిరు వ్యాపారస్తులకు పాడేరులో వ్యాపార భద్రత, బతుకు భద్రత, సామాజిక భద్రత లేనటువంటి పరిస్థితి ఉందని కావున వీరందరికీ జనసంచారం ఉన్న ప్రాంతంలో మార్కెట్ ఏర్పాటు చేసి పక్కా షెడ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో వీరందరికీ ఫోటో ఐడి కార్డులు మంజూరు చేయాలని వీరిని చిరు వ్యాపారస్తులుగా, వీధి విక్రయదారులుగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే రాయితీ రుణాలు వీరికి ఇవ్వాలని అన్నారు. వీరికి ఆర్థికంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. పంచాయితీ వారికి పన్నులు కడుతున్నప్పటకి వారి నుండి ఎటువంటి రక్షణ లేకపోవటం వలన వెంటనే పంచాయితీ పరిధిలో కట్టించుకుంటున్న ఆసీలను రద్దు చేయాలని అన్నారు. పంచాయితీ అధికారుల నుండి వేధింపు చర్యలు తక్షణమే ఆపాలని చిరు వ్యాపారస్తులకు పక్క వ్యాపార, బతుకు, సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమస్యలపై ఏఐటియూసి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు ఎస్.వరలక్ష్మి, యూనియన్ పాడేరు మండల నాయకులు మచ్చమ్మ, లక్ష్మి, భవాని, ధనలక్ష్మి, కాసులమ్మ, గోల్లోరి లక్ష్మి, కాంతమ్మ, రంభ, మాధవి, చిలకమ్మ, కొండమ్మ, నాగమని, కాసులమ్మ పాల్గొన్నారు.

## 15 నుండి గ్రామ స్థాయిలో అవగాన కార్యక్రమాలు

పాడేరు, నవంబర్12, ప్రభాతవార్త



రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశానుసారం న్యుమోనియా వ్యాధి నివారణ సాన్స్ కొరకు ఈ నెల 15 నుండి వచ్చే నెల 3వ తేదీ వరకు గ్రామ స్థాయిలో అవగాన కార్యక్రమాలు నిర్వహించడం గురించి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాలకృష్ణ ప్రాజెక్టు, పాడేరు వారి ఆధ్వర్యంలో ఐ.టి.డి.ఏ కార్యాలయంలో శనివారం న్యుమోనియా వ్యాధిపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాష తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్‌ల పరిధి గ్రామాలలో వైద్యాధికారులు, ఆరోగ్యసిబ్బంది ఆధ్వర్యంలో 15 నుండి 3 డిసెంబర్ వరకు గ్రామ స్థాయిలో అవగాన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరుగునని తెలిపారు. న్యుమోనియా ఒక ప్రమాదకర వ్యాధని దీనివలన 0-5 సంవత్సరాల లోపు చిన్నారుల అధిక మరణాలకు అతిముఖ్యమైన కారణమని అందుకే తల్లిదండ్రులు ఇంటి వద్ద నిర్లక్ష్యం చేయరాదని, చిన్నారులకు జలుబు, దగ్గు, అధిక జ్వరం, ఎక్కువసార్లు శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునే సమయంలో డొక్కలు ఎగురవేయడం, శ్వాస తీసుకునే సమయంలో గురక రావడం, నీరంగా మత్తుగా ఉండటం, నీరు త్రాగలేకపోవటం మున్నగు లక్షణాలు పిల్లలలో కనిపించిన వెంటనే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వైద్య సిబ్బందిని సంప్రదించి పి.హెచ్.సి లేదా ఉన్నతాసుపత్రులకు తరలించి తక్షణ వైద్యం అందించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు గ్రామాఖ్య సంఘాలు ఇతర ఎన్.జి.ఓల సహాయంతో ఐక్యంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో పాడేరు అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె లీలాప్రసాద్, జిల్లా డి.ఐ.ఒ డా.ప్రభావతి, జిల్లా డి.టి.సి.ఓ. డా.టి.విశ్వేశ్వరనాయుడు, మినుములూరు పి.హెచ్.సి వైద్యాధికారి డా.వి.ప్రవీణ్ కుమార్, ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణాధికారి గుల్లేలి సింహాద్రి పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన


యలమంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త




మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం విశాఖలో మోడీ పర్యటన వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొదా, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణానికి నిధులు, వెనుకబడిన జిల్లాలకు నిధులు, ఇవ్వకుండా నరేంద్ర మోడీ వైజాగ్ ఎలా వచ్చారో చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి చేయకపోగా, రాష్ట్రానికి అభివృద్ధికరంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను, ఎల్ఐసి, రైల్వే, పోర్టు, వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వాళ్ళకు అమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్న మోడీ రాష్ట్రానికి ఏం చేశారని ఎద్దేవా చేశారు. విశాఖ రైల్వే జోన్ ప్రకటించాలని, లేకుంటే బీజేపీ పతనం తప్పదని హెచ్చరించారు. ఇంత అన్యాయం జరుగుతున్న రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన, వైసీపీ, టీడీపీ, జనసేన వంటి పార్టీలు నోరు విప్పకపోవడం చాలా దారుణమన్నారు. బిజెపి చేస్తున్న దుర్మార్గాలపై, రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు ఐక్యంగా పోరాడితే తప్ప ఈ రాష్ట్రానికి మంచి జరగదని ఆయన అన్నారు. సిపిఎం జి.దేముడు నాయుడు, సి.హెచ్.గంగరాజు, సి.హెచ్. పవన్ కుమార్ బద్ది భాస్కరరావు బంగారురాజు నూకరత్నం, లక్ష్మి పాల్గొన్నారు.

## గిరిజన మహిళా సంఘం మండల అధ్యక్షురాలు సంతాపసభ

చింతపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త



కుట్టు మిషన్లు ఇప్పిస్తామని ఒక స్వచ్ఛంద సంస్థ గిరిజన మహిళల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేస్తే ఆ సంస్థ యాజమాన్యంతో పోరాడి సుమారు రూ.3 కోట్లు వసూలు చేసిన ఘనత గిరిజన మహిళా సంఘం మండల అధ్యక్షురాలు కిముడు దేవి దేనని ముంచింగ్ పుట్టు పుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ అన్నారు. మండలంలోని తాజంగి పంచాయితీ కేంద్రంలోని అడ్డాల వీధి గ్రామంలో శనివారం గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ అధ్యక్షతన ఆమె సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి స్వస్థలం తాజంగి గ్రామం అయ్యినప్పటికీ ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీకి చెందిన యువకుడిని వివాహం చేసుకున్నారన్నారు. అప్పటి నుంచి ఆమె గిరిజన మహిళా సంఘం ముంచింగ్ పుట్టు మండల అధ్యక్షురాలిగా మహిళల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తూ,అతి తక్కువ కాలంలోనే మహిళల యొక్క మన్ననలు పొందారన్నారు. దేవి ప్రత్యక్షంగా మన మధ్య లేకపోయినా ఆమె యొక్క ఆశయాలు నిలబెట్టినప్పుడే ఆమెకు మన మిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. తాజంగి మాజీ సర్పంచ్ పెనుమాల కాంతమ్మ మాట్లాడుతూ దేవి మహిళలకు జరుగుతున్న అన్యాయం పట్ల పోరాడిన గొప్ప నాయకురాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజంగి సూపర్ సర్పంచ్ బాబురావు,వార్డు మెంబర్ సదాశివరావు, ముంచంగి పుట్టు మండలం వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సిపిఎం నాయకులు రాందాస్, గ్రామ పెద్దలు రీమల బాబూరావు, లవ్వాబు లింగన్నబాబు, కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ప్రధానికి వీడ్కోలు పలికిన అరకు జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు



పాడేరు నవంబరు 12 ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీకి అరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, ప్రధానికి వీడ్కోలు పలికిన వారిలో ఆయన కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకోవడం నా జీవిత ధన్యమని ప్రపంచ అధినేతలలో అత్యంత ప్రభావితం కలిగిన నేతను స్వయంగా చూడడం తన అదృష్టమని ఆయన అన్నారు. బీజేపీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచి ఆదరణ లభిస్తోందని మోడీ విశాఖపట్నం పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలు బీజేపీ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని రాబోయే రోజుల్లో బీజేపీ మంచి ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రజలకు ఉపయోగం లేని ప్రధాని పర్యటన : సిపిఎం

### విభజన హామీలు, పోలవరంపై వివరణ ఇవ్వని మోడీ -గవర్నర్లను పావులుగా వాడుతున్న మోడీ, అమిత్‌షా

పాడేరు, నవంబర్12,ప్రభాతవార్త



ప్రత్యేక హొదా, రైల్వేజోన్, కడపస్టీలు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి ఊసెత్తని ప్రధాని వచ్చినందువల్ల రాష్ట్రానికి ఉపయోగం ఏమిటో అర్థం కావడం లేదని, ముఖ్యమంత్రి కూడా కనీసం వాటిపై మోడీని ప్రశ్నించలేదని సిపిఎం జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస అన్నారు. మోడీ ప్రసంగం వింటే రాష్ట్రానికి ఇక చేయాల్సిందేమీ లేదన్నట్లు ఉందని అన్నారు. ఆయన హిందీలో మాట్లాడితే, సిఎం జగన్ తెలుగులో మాట్లాడారని, ఒకరి భావాలు ఒకరికి అర్థమైనట్లు అనిపించడం లేదని, అర్థం కాకూడదనే అలా మాట్లాడారో తెలియడం లేదని అన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని బహిరంగ వేదికపై ప్రధాని దృష్టికి తీసుకెళ్లాల్సిన సిఎం ప్రత్యేక అనుబంధం గురించి మాట్లాడారు తప్ప హొదా గురించి మాట్లాడలేదని విమర్శించారు. పార్లమెంటులో ఆమోదించిన విభజన చట్టం అమలును విస్మరించి మోడీ ప్రసంగం సాగిందని తెలిపారు. విభజన చట్టం, హొదా, పోలవరం ప్రాజెక్టు ముంపులో గిరిజనులకు తీవ్ర అన్యాయంపై కనీస వివరణ ఇవ్వలేదని విమర్శించారు. జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన కూడ చేయలేదు. అటవీ సంరక్షణ చట్ట సవరణ బిల్లు 22ను రద్దు చేయాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్ కరణ చేయరాదని ప్రజలు డిమాండ్ చేస్తున్నా కనీసం స్పందించక పోవడం దారుణం అని ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడని పర్యటనతో డబ్బు, సమయం వృథా చేశారని అన్నారు. పవన్‌కల్యాణ్‌ను సమావేశానికి పిలిచి అరగంట మాట్లాడిన ప్రధాని రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడలేదో స్పష్టత ఇవ్వలేదని, అసలు రాష్ట్ర సమస్యలను ఆయనతో ప్రస్తావించినట్లు లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడిరచడమే ధ్యేయంగా సిపిఎం పనిచేస్తుందని వివరించారు. అధికారంలోకి వస్తే చేస్తానని రాహుల్‌గాంధీ హామీనివ్వడం మంచిదేనని తెలిపారు.

### దక్షిణాది రాష్ట్రాల్లో గందరగోళం చేస్తున్న గవర్నర్లు

దక్షిణాది రాష్ట్రాల్లో ముఖ్యంగా కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో గవర్నర్లు పనికిమాలిన పనులు చేస్తున్నారని, తీవ్ర గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలు, చట్టసభలకు వారు సలహాదారులుగా మాత్రమే ఉండాలని సుప్రీంకోర్టు చెప్పినా నేరుగా పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వారిని మోడీ, అమిత్‌షాలు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ తాలూకా ఏజెంట్లుగా వినియోగిస్తున్నారని పేర్కొ న్నారు. కేరళ గవర్నర్ ప్రతిరోజూ మీడియాతో మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని అన్నారు. దేశంలో పెరుగుతున్న ఆకలి, నిరుద్యోగం, నిరక్షరాస్యత, పిల్లల మరణాలు వంటి సమస్యలపై కేంద్రానికి పట్టడం లేదని, కేవలం ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలను కూల్చడం ఎలాగనే అంశంపైనే వారి దృష్టి ఉందని తెలిపారు. దేశం వెలిగిపోతోందని పదే పదే మోడీ చెప్పే మాటల్లో వాస్తవం లేదని అన్నారు.

## 13వ రోజుకు చేరుకున్న నేవి నిర్వాసితుల ఆందోళనలు

యలమంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త



వేలాది మంది నేవల్ బేస్ నిర్వాసితులు 13 రోజులుగా నేవీ మెయిన్ గేట్ ముందు రోడ్డుపై బైఠాయించి చేస్తున్న ఆందోళన శిబిరానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, సిహెచ్ నర్సింగరావు సందర్శించి తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనదని, మీ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు, మీరంతా ఐక్యంగా పోరాడాలని కోరారు. నిర్వాసితుల భూములు, నదులు, ఇల్లు గ్రామాలు తీసుకొని నేటికి 17 సంవత్సరాలైనా న్యాయం చేయకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగదన్నారు. మత్స్యకారులకు జట్టి లేకపోతే, ఎలా బ్రతుకుతారని ఆయన ప్రశ్నించారు. అప్పుడు రాతపూర్వకంగా అంగీకరించి నేటికీ దాని అమలు చేయకపోవడం దారుణమన్నారు. జీవో నెంబర్ 68లో స్పష్టంగా ఉన్నప్పటికీ నిర్వాసితులకు ఇవ్వాల్సిన చట్ట ప్రకారం చేయవలసిన పనులు చేయకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించి నేవీ నిర్వాసితుల న్యాయమైన సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను ప్రభుత్వాలు అధికారులు చొరవ చూపి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, జి కోటేశ్వరరావు పాల్గొని నిర్వాసితులకు మద్దతు తెలిపి మాట్లాడారు. భూములు, నదులు కోల్పోయిన నేవీ నిర్వసితులందరికీ ఉపాధి కల్పించకపోతే, ఈ ఉద్యమాన్ని సిఐటియు రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మలుస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు, ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకులు, కె నూక రత్నం, జి లక్ష్మి ఎనిమిది గ్రామాల నిర్వాసిత పెద్దలు, వేలాదిమంది నిర్వాసితులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలకలం

### ఆకస్మికంగా ఇద్దరు కాంట్రాక్టు అధ్యాపకులను బదిలీ చేసిన ఉన్నతాధికారులు

యలమంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త



పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు కాంట్రాక్టు అధ్యాపకులను వివిధ కారణాలతో ఉన్నతాధికారులు ఆకస్మికంగా బదిలీ చేసిన సంఘటన పలు అనుమానాలను గురి చేస్తుంది. అయితే కళాశాల విద్యార్థులు మటుకు తమకు బదిలీపై వెళ్లిన వారు తిరిగి రావాలని కోరుతున్నారు. ఇటీవలే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆర్జెడీ శారద ఆకస్మికంగా వచ్చి కళాశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను తనిఖీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వినోద్‌బాబు మీడియాకు సమాచారం ఇచ్చారు. కళాశాలలో ఇటీవల కాలంలో జరిగిన విషయాలలో ఆర్జెడీకి వచ్చిన పలు ఫిర్యాదుల మేరకు ఈ నెల 9న ఆమె ఆకస్మికంగా కళాశాలకు వచ్చి అధ్యాపకులను పిలిపించి ఒక్కొక్కరితో మాట్లాడారు. అనంతరం కళాశాల విద్యార్థినులతో కూడా సమావేశం అయిన అనంతరం కళాశాలలో జరుగుతున్న పరిణామాలు గురించి ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులకు ఇచ్చిన నివేదిక ఇచ్చారు. బోర్డు అధికారులు కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్న జూవాలజీ, కామర్స్ అధ్యాపనులను 10న కళాశాల నుంచి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. ఇదే విషయంపై ప్రిన్సిపాల్ వినోద్‌బాబును ప్రశ్నించగా తాను గత సంవత్సరం నుంచి ఇన్‌చార్జ్ ఆర్ఐఓగా విధులు నిర్వహణతో కళాశాలలో ఎక్కువగా ఉండకపోవడంతో తనకు విషయాలేమి తెలియదన్నట్లు సమాచారమిచ్చారు. ఈ విషయంలో కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్నందున తనకు కూడా బదిలీ ఉత్తర్వులు అందే అవకాశం ఉందన్నారు. ఇదే విషయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంవత్సరం మధ్యలో అధ్యాపకులను బదిలీ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని వెంటనే అధ్యాపకులను నియమించాలని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఇదే విషయంపై ఆర్జెడీ శారదని వార్తా ప్రతినిధి వివరణ కోరగా అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న కళాశాల కనుక బదిలీ అయిన అధ్యాపకులు స్థానంలో వెంటనే బోర్డు అధికారులతో చర్చించి అధ్యాపకులను నియమిస్తామని ఆమె ఫోన్‌లైన్‌లో తెలిపారు.

### మోదీకి బీజేపీ రాష్ట్ర గిరిజన

## మోర్చా అధ్యక్షుడు కురుసా వీడ్కోలు



పాడేరు, నవంబరు12, ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీకి బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వర రావు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకోవడం నా అదృష్టమని ఆయన అన్నారు. బీజేపీ దేశంలో అన్ని వర్గాలకు చేరువ అవుతుందని వ్యక్తం చేశారు.

## ప్రముఖ కిరాణా వ్యాపారి ఇమ్మిడిశెట్టి సూర్యారావు మృతి

పాడేరు, నవంబర్12, ప్రభాతవార్త

పాడేరు పట్టణానికి చెందిన ప్రముఖ కిరాణా వ్యాపారి ఇమ్మిడిశెట్టి సూర్యారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతిచెందారు. సూర్యారావు పార్థివదేహం వద్ద స్థానిక వ్యాపారులు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. శనివారం పాడేరు స్మశానవాటికలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. మైదాన ప్రాంతాల నుండి పూర్వం వచ్చిన కొద్ది మంది వ్యాపారుల్లో సూర్యారావు ఒకరు.

## ప్రధాని సభకు తరలి వెళ్లిన వైకాపా శ్రేణులు

నక్కపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త



విశాఖలో జరిగిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభలకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వైకాపా శ్రేణులు కేటాయించిన వాహనాల్లో తరలి వెళ్లారు. శాసనసభ్యులు గొల్ల బాబురావు ఆధ్వర్యంలో ఈ సభకు పలు గ్రామాల నుంచి కార్యకర్తలు వెళ్లారు.

# జగనన్న కాలనీకి అసంపూర్తి సహకారం



ఇచ్ఛాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త : బిరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెబుతున్న జగనన్న కాలనీకి సహకారం పూర్తిగా అందడం లేదని జనసేన నాయకులు దాసరి రాజు అన్నారు. ఎఎస్‌పేట టిడ్కో ఇళ్లు, పాతాళీశ్వర ఆలయం సమీపంలో జగనన్న కాలనీని జనసేన నాయకులు పరిశీలించారు. 600 ఇళ్లు మంజూరు చేయగా కేవలం 20 శాతం మాత్రమే నిర్మాణదశలో ఉన్నాయని మిగిలినవి పునాదులకే పరిమితం అయ్యాయని ఒక్కో ఇంటికి 5లక్షల రూపాయల వ్యయం కాగా కేంద్ర ప్రభుత్వం లక్షా 80వేల రూపాయల నిధులు మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో నిర్మాణాలు పూర్తి కావడం లేదని, జగనన్న పేరు బదులు స్వతంత్ర సమరయోధుల పేర్లు పెట్టాలని చెప్పారు. టిడ్కో ఇళ్లు 80 శాతం పూర్తయినా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. వారికి చేసిన అప్పులు భారంగా మారాయని, బ్యాంకు రుణాలు పొందిన వారు చెల్లించలేకపోతున్నారని చెప్పారు. ఈ పర్యటనలో దాసరి శేఖర్, దుంగు భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ కమిటీల ద్వారా నాడునేడు పనులు

**– ఎపిఎం కూర్మారావు**




ఆమదాలవలస, నవంబర్ 12 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించే ఉద్దేశ్యంతో చేపడుతున్న మనబడి నాడునేడు పథకంలో తల్లిదండ్రుల కమిటీలు ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మండల విద్యా మరియు సంక్షేమాధికారి, ఎపిఎం పైడి కూర్మారావు తెలిపారు. శనివారం మండలంలో గల రామచంద్రాపురం పంచాయతీ పొన్నంపేట పాఠశాలలో జరుగుతున్న నాడునేడు పనులను పరిశీలించారు. ఇక్కడ జరుగున్న ప్రతి పనిని ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల పేరెంట్స్ కమిటీ దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. ఇంజనీరింగ్ సహాయకుల సూచనల మేరకు నాణ్యత పాటించాలని తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నాణ్యతపాటిస్తూ మన పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా సకల సౌకర్యాలతో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని తెలిపారు. బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, నిత్యం నీటి సౌకర్యంతో ఉండాలని తెలిపారు. జగనన్న గోరుముద్ద భోజన శాలలో చక్కని వెంటిలేషన్ సౌకర్యం ఉండేటట్లు చూడాలని, పాఠశాల పరిసరాలు పిల్లలకు ఆహ్లాదకరంగా ఉండేటట్లు ఉంచాలని సూచించారు. పాఠశాలలో గల పిల్లలంతా ప్రభుత్వం అందించిన జగనన్న విద్యా కానుకలో భాగంగా ఇచ్చిన స్కూల్ బ్యాగు, యూనిఫామ్‌తోపాటు బూట్లు కూడా అందరూ ధరించేటట్లు తల్లిదండ్రుల కమిటీలతో మాట్లాడి చర్యలు తీసుకోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, మధ్యాహ్న భోజన సహాయకురాలు రమణమ్మ, క్లస్టర్ కోఆర్డినేటర్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



మందస, నవంబర్ 12 ప్రభాతవార్త : ఉచిత మెగా కంటి వైద్య శిబిరం శనివారం ఆదిత్య జూనియర్ కళాశాల ఆవరణలో గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు, వికాస తరంగిని ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైజ్ఞాన సమస్త సౌజన్యంతో నేత్ర వైద్యులు జి.అప్పలరాజు, అప్పలనాయుడు, అలాగే ఆప్తాలమిక్ వెంకటరమణ, లతలు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కొర్ల కవిత చేతుల మీదుగా ఉచిత కంటి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి చారిటబుల్ సభ్యులు మార్పు వెంకటేశం, ప్రధాన మన్మధరావు, కొంచాడ సురేష్‌కుమార్, జగదీష్ పండా, బమ్మిడి ఖగేశ్వరరావు, ఖగేష్ పాణిగ్రాహి, ముడిమించి మధుబాబు, సుధారాణి, వికాస తరంగిణి సభ్యులు కాళీచరణ్‌ప్రసాద్, ఎల్.వి.ప్రసాద్ సిబ్బంది ఆర్.సోములు (కోఆర్డినేటర్), ఫీల్డ్ అధికారి దుర్గారావు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ ఉద్యోగుల క్రీడోత్సవాలు




రాజాం, నవంబర్ 12 ప్రభాతవార్త : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బొబ్బిలి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో వార్షిక క్రీడాత్సోవాలు ఉల్లాసంగా జరిగాయి. రాజాం జిఎంఆర్ ఇండోర్ స్టేడియంలో మానవ వనరుల అధికారి రోణంకి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో తల మునకలై పని చేస్తున్న ఎస్‌బిఐ ఉద్యోగులకు ఈ క్రీడలతో కొంత ఆటవిడుపు, ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగి ఈ క్రీడలలో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందని అన్నారు. ఈ క్రీడా కార్యక్రమాల్లో ఉద్యోగ సంఘ ప్రాంతీయ కార్యదర్శి పున్నన్న రాజేశ్వరరావు, కామ్రేడ్ ప్రసాద్‌బాబు, ఎస్.మురళి, పరమేష్, బి.మోహనరావు, ఆర్.రాజేష్‌కుమార్, బాలాజీలతో పాటు ఎస్‌బిఐ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలువురికి ఎంపి పరామర్శ



కోటబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు శనివారం పరామర్శించారు. కోటబొమ్మాళి రెడ్డికవీధికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు. అలాగే నీలంపేట పంచాయతీ సోమనాధపురం గ్రామానికి చెందిన బొడ్డాపు రమణ హైదరాబాద్‌లో ఎస్సైగా పని చేస్తూ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కమలనాధపురం గ్రామానికి చెందిన చింతాడ మురళీమోహనరావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలలో ఈయన వెంట తెలుగు యువత నాయకులు మెండ దాసునాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, ముద్ద రాందాసు, మురపాకల ప్రకాశరావు, బొడ్డు రమణయ్య, బొడ్డాపు రాంబాబు, గుండ లక్ష్మణరావు ఉన్నారు.

# ఎంఎల్‌సి ఓటర్లకు 1109 ధరఖాస్తులు



వీరఘట్టం, నవంబర్ 12 ప్రభాతవార్త : ఎంఎల్‌సి గ్రాడ్యూట్ ఎన్నికల కోసం 1109 ధరఖాస్తులు వచ్చినట్లు తహాశీల్దార్ జె.మాధవి శనివారం విలేకర్లకు తెలిపారు. మొదట విడతగా గడువు ముగిసే సమయానికి మండలం నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఈ ధరఖాస్తులు వచ్చాయన్నారు. మరల రెండవ విడతగా గడువు పెంచిన కారణంగా ఈ నెల 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు కొత్తగా గ్రాడ్యూట్స్ ఓటర్లుగా నమోదు కోసం ధరఖాస్తులు సమర్పించుకోవచ్చని తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవల్సిందిగా మాధవి కోరారు.

రాజకీయాల్లో ఎవరు అందుకోలేని వ్యక్తి

# ములాయం సింగ్ యాదవ్ : గౌతు శిరీష






పలాస, నవంబర్ 12 ప్రభాతవార్త : ములాయం సింగ్ యాదవ్ సంస్మ రణ సభలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎవరు అందుకోలేని స్థాయిలోకి వెళ్లిన మొట్టమొదటి బిసి నాయకుడు అని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్నతో మంచి సంబంధాలు ఉన్న వ్యక్తి. ఆ రోజుల్లో రాజనీతి శాస్త్రంలో ఉన్నతమైన చదువులు చదివిన వ్యక్తి అని కొనియాడారు. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు ముఖ్యమంత్రిగా, 2 పర్యాయాలు లోక్‌సభ సభ్యునిగా, చివరి శ్వాస వరకు రాజకీయాల్లో ఉన్న ఏకైక వ్యక్తి ములాయం సింగ్ యాదవ్ అని పేర్కొన్నారు. అటువంటి వ్యక్తి ఒక బిసి అవ్వడం గర్వించ దగ్గ విషయమని అటువంటి వ్యక్తి ఉత్తరప్రదేశ్‌కు మాత్రమే కాదు భారతదేశ నలుమూలల బిసిల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండబోతున్నారు. అఖిలేష్‌యాదవ్ కూడా తండ్రికి తగ్గ నాయకుడు అవ్వాలని ఆకాంక్షించారు. బిసిలు అందరు ఐకమత్యంగా ఉండాలని సర్దార్ గౌతు లచ్చన్న కోరుకునే వారు. కులాలతో సంబంధం లేకుండా బిసిలు కలసికట్టుగా ముందుకు నడవాలని ఉద్ఘాటించారు. అన్ని పార్టీల బిసి నాయకులను ఒక దగ్గర చేర్చడం ఆనందంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు రఘువీరారెడ్డి, యనమల రామకృష్ణుడు, రాఘవులు, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది... పేరు రాష్ట్రానిది

**– కాలనీ ఇళ్ల నిర్మాణంపై జనసేన విమర్శ**



సంతబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త : పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రాలకు నిధులు మంజూరు చేస్తుంటే తామే ఇస్తున్నట్లు జగనన్న ప్రభుత్వం చెప్పుకుంటుందని జనసేప పార్టీ నాయకులు విమర్శించారు. జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా టెక్కలి నియోజకవర్గంలో జనసేన ఇన్‌చార్జ్ కణితి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కాలనీ ఇళ్లు నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కాలనీ ఇళ్లు ఇంకా ఆరంభం కాకపోయినా 50శాతం ఇళ్లు పూర్తి చేశామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. జనసేన అధినేత పవన్ ఆదేశాలు మేరకు క్షేత్రస్థాయిలో టెక్కలి నియోజకవర్గంలో జగనన్న లేఅవుట్‌లను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నౌపడ, సంతబొమ్మాళి, గోవిందపురం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో జనసేన సైనికులతో కిరణ్‌పర్యటించి కాలనీ ఇళ్లు నిర్మాణాలను పరిశీలించారు. రానున్న రోజుల్లో మండలంలో అన్ని గ్రామాలు తిరిగి లేఅవుట్‌లను పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గువరయ్య, శ్రీను, త్రివేణి, కుమారస్వామి, గురయ్య, గణపతి, చిరంజీవి, పలువురు సంతబొమ్మాళి జనసైనికులు పాల్గొన్నారు.

# సామాజిక ఆసుపత్రిని సందర్శించిన ఎంపీపీ



సోంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త : సోంపేట మండలం బారువ పంచాయతీలో 30 పడకల సామాజిక ఆసుపత్రిలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి తదనంతరం సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహంను సందర్శించి విద్యార్థుల యొక్క వసతి మరియు అక్కడ ఉండే పరిసరాలను పరిశీలించిన సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు. కార్యక్రమంలో ఎంపిపి దాసు మాట్లాడుతూ జగనన్న అదించిన నవరత్నాలలో భాగంగా అమ్మఒడి, విద్యదీవెన, గోరుముద్ద, పథకాలు చదువుతున్న పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పిల్లలకు పెడుతున్న పౌష్టికాహారాన్ని చాలా బాగుందని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీపీతో పాటు హాస్టల్ వార్డెన్ రవి, వైస్ ఎంపిపి గుర్రాల శ్రీను, ఎంపిటిసి తామాడ బుజ్జి, సర్పంచ్ ఎర్ర రజిని తారకేశ్వరరావు, వైస్‌సర్పంచ్ బత్తుల బాబూరావు, భువనేశ్వర్ పాణిగ్రాహి, కర్రి సత్యం, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# గెయిల్ సంస్థ ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



మెళియాపుట్టి, నవంబర్ 12 ప్రభాతవార్త : విశాఖపట్నంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ బటన్ నొక్కి వర్చువల్ విధానంలో ప్రాజెక్టులు ప్రారంభించారు. అందులో భాగంగానే మెళియాపుట్టి మండలం గోకర్ణపురం గ్రామంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్పి జి.ఆర్.రాధిక పాల్గొన్నారు. 2658 కోట్ల రూపాయల నిధులతో గ్యాస్ పైప్‌లైన్‌ను గెయిల్ సంస్థ నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ చీఫ్ జనరల్ నరేంద్ర సింగ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు పరిధిలో పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రత్యక్ష ప్రసారం పూర్తయిన అనంతరం కలెక్టర్, ఎస్పిలు నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు గెయిల్ సంస్థ ప్రతినిధులు, పాతపట్నం సిఐ వినోద్‌బాబు, ఎంపిడిఓ చంద్రకుమారి, తహాశీల్దార్ సరోజిని, స్థానిక సర్పంచ్ రవికుమార్, వైసిపి నాయకులు, పల్లి యోగి, రైతులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పైడిభీమవరం విద్యార్థులు ఎంపిక



రణస్థలం, నవంబరు 12 ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆద్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో పైడిభీమవరం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి పద్మావతి, ఫిజికల్ డైరెక్టర్ జె సుదర్శనం తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన క్రికెట్, స్విమింగ్ పోటీల్లో క్రికెట్ అండర్-17 బాలుర విభాగంలో డి ధనుంజయ్, క్రికెట్ అండర్-17 బాలికల విభాగంలో పి.నవ్య, ఎన్ మేఘన, అండర్-14 బాలికల విభాగంలో ఎస్ అక్షయ,డి హరిక, డి జ్యోతి, సిహెచ్ హేమంత్, స్విమ్మింగ్ అండర్-14 బాలుర విభాగంలో ఎన్ భార్గవ్, అండర్-17బాలుర విభాగంలో బి గణేష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రికెట్‌లో ఏడుగురు విద్యార్థులు, స్విమింగ్‌లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి టి త్రినాధరావు, స్కూల్ హెచ్ఎమ్ టి పద్మావతి, కోచ్ రాము,పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు బి రవికుమార్ అభినందించారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభను కరబర్చి జాతీయ స్థాయిక్రీడల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 13 నవంబర్ 2022

# భారత్ ప్రధాని మోదీని కలిసిన ఎన్ఇఆర్



రణస్థలం, నవంబరు 12 ప్రభాతవార్త : దేశ ప్రధానిని కలిసే అవకాశం రావడమంటే మాటలు కాదు. అటువంటి అదృష్టం కోసం ఎంతో మంది ముఖ్య మంత్రులు, మంత్రులు ఎదురుచూసిన దక్కని అవకాశం ఎన్ఇఆర్‌కు దక్కింది. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలోని బంటుపల్లి పంచాయతీ పరిధిలో గల నడుకుదిటిపాలేం గ్రామానికి చెందిన ఈయన విశాఖ పర్యటనకు విచ్చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీని శనివారం కలిశారు. ఎన్ఇఆర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఆయన ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రాంత ప్రజలకు గత కొన్నేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ బాసటగా నిలుస్తున్నారు. సామాజిక, రాజకీయ, విద్య పరంగా ఈ ప్రాంతవాసులకు ఆయన ఎనలేని సేవలందిస్తున్నారు. ఆయన సేవలే దేశ ప్రధానిని కలిసే అవకాశాన్ని కల్పించాయనడంలో ఎట్టి సందేహం లేదు.

# లోక్‌అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం

**– జూనియర్ సివిల్ జడ్జి విజయరాజ్‌కుమార్**



పాలకొండ, నవంబరు 12 ప్రభాతవార్త లోక్ అదాలత్ ద్వారా సత్వర కేసుల పరిష్కారం కాగలవని, ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కేసులు రాజీ మార్గం ద్వారా పరష్కరించుకునేందుకు వేదిక అని పాలకొండ జూనియర్ సివిల్ జడ్జ్ ఎ.విజయరాజ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పాలకొండ జూనియర్ సివిల జడ్జ్ కోర్టులో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కేసులను రాజీ చేయించి పరిష్కరించారు. రాజీ కావడం వల్ల ఇరువర్గాలకు శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలోఅసిస్టెంట పబ్లిక్ ప్రాసిక్యూటర కె.విజయలక్ష్మి, పాలకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రౌతు సత్యన్నారాయణ, ఎజిపి చందక జగదీష్, సీనియర్ న్యాయవాదులు అల్లెన గోవిందరాజులు, కర్రా రవి, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్ చంద్రమౌలి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సెయింట్ జోసప్ హైస్కూల్‌లో

# ఘనంగా చిల్డ్రన్స్‌డే వేడుకలు



శ్రీకాకుళం టౌన్, నవంబరు 12 ప్రభాతవార్త

పట్టణంలోని డే అండ్ నైట్ బ్రిడ్జ్ వద్ద ఉన్న సెయింట్ జోషఫ్ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం చిల్డ్రన్స్‌డే ఫెస్టివల్‌ను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. స్కూల్ ప్రాంగణమంతా చిన్నారులతో పండగ వాతావరణం నెలకొంది. వివిధ రకాల ఆటపాటలు, క్రీడలు నిర్వహించి ఆనంద డోలికల్లో మునిగి తేలారు. స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తినుబండారాల స్టాల్లు పలువురిని అకర్షితులను చేసింది. స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ మరియా రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది వలె ఈ యేడాది కూడా చిన్నారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల చేసిన వివిధ కళాకృతులను ప్రదర్శనశాలగా ఏర్పాటు చేసి వచ్చిన డబ్బులతో అనాధలకు శరణార్డులకు అందజేస్తున్నట్టు వెల్లడించారు. పండగ వాతావరణాన్ని తలపించే ఇటువంటి మంచి వాతావరణాన్ని కల్పించి చిన్నారులను ఉత్తేజపరచడం తమ స్కూల్ ప్రత్యేకతగా ఆమె అభివర్ణించారు. గణిత ఉపాధ్యాయులు ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏటా అద్భుతంగా నిర్వహిస్తున్న ఈ చిన్నారుల వేడుకలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఫుడ్‌స్టాళ్లు, వివిధ కళాప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పిక్నిక్‌లకు ఏర్పాట్లు పూర్తి



గార, నవంబర్ 12 ప్రభాతవార్త : కార్తీకమాసం మూడవ ఆదివారాన్ని పురస్కరించుకుని తీర గ్రామాలలో శ్రీకాకుళం సీఐ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గార ఎస్సై ఎం.మధుసూదనరావు తెలిపారు. శనివారం మొగదాలపాడు బీచ్‌ను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. పిక్నిక్‌కు వచ్చేవారు సముద్రస్నానాలు చేసేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసేందుకు పోలీసులతో పాటు స్థానిక యువకులు సహాయం ఎంతైనా అవసరమని అన్నారు. అందువలన స్థానికులు సహకరించాలని ఆయన కోరారు.

# బుక్కూరులో అగ్నిప్రమాదం

**– మూడు పూరిళ్లు దగ్ధం**



పాలకొండ, నవంబరు 12 ప్రభాతవార్త : పాలకొండ మండలం బుక్కూరు గ్రామంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో మూడు పూరిళ్లు, ఒక పశువుల శాల అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామానికి చెందిన పొట్నూరు పార్వతీ, బాబాజీ నాయుడులకు చెందిన ఇళ్లు, పశువుల శాల కాలిపోయినట్టు గ్రామస్తుల తెలిపారు. సమాచారం అందుకున్న పాలకొండ అగ్నిమాపక శాఖ గ్రామానికి చేరుకుని మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అయితే ప్రమాదంలో నష్టం ఎంత సంభవించింది అన్నది ఇంకా అధికారుల ద్వారా తెలియాల్సి ఉంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని గ్రామస్తులు చెబుతున్నారు. బాధితులు నిరుపేదలు కావడంతో వారిని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని గ్రామస్తులు, బాధితులు కోరుతున్నారు.



# 'వాల్తేరు వీరయ్య' సెట్స్‌లో మెగాస్టార్‌తో బాలీవుడ్ బ్యూటీ

మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'వాల్తేరు వీరయ్య'..మాస్ యాక్షన్‌కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై భారీస్థాయిలో ఈచిత్రం రూపొందుతోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. కాగా ఈమూవీలో ఒక స్పెషల్ సాంగ్‌లో బాలీవుడ్ యువనటి ఊర్వశి రౌతేలా కన్పించనుంది.. సెట్స్‌లో మెగాస్టార్‌తో కలిసి ఆమె దిగిన ఒక ఫొను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్‌చేశారు.. నాకు ఎంతో ఇష్టమైన మెగాస్టార్‌తోకలిసి వర్క్‌చేయటం హ్యాపీగా ఉంది. అలాగే వాల్తేరు వీరయ్య టీమ్‌కు తన తరపున అభినందనలు చెబుతూ ఊర్వశి చేసి పోస్ట్ వైరల్ అవుతోంది.. ఇదిలా ఉండగా ఈచిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'నేను స్టూడెంట్ సర్'. టీజర్..

తొలి చిత్రం 'స్వాతిముత్యం'తో ప్రశంసలు అందుకున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్.. ఇపుడు నేను స్టూడెంట్ సర్ సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇపుడు విడుదలైన టీజర్ చూస్తుంటే గణేష్ రెండో చిత్రం తన తొలి చిత్రానికి పూర్తిగా భిన్నంగా ఉంది.. గ్రాండ్‌గా జరిగిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు వివి వినాయక్ టీజర్‌ను విడుదల చేశారు. ఐఫోన్ కొత్త సిరీస్ లాంచ్ అనౌన్స్‌మెంట్‌తోటీజర్ ప్రారంభమవుతుంది.. ప్రతి యువకుడిలానే గణేష్ కూడ ఎంతో ఆశపడిన ఐఫోనన కొంటాడు. కానీ ఫోన్ దొంగిలించబడుతుంది.. ఆ తర్వాత ఫిర్యాదు చేసేందుకు పోలీసుస్టేషన్‌కు వెళ్తాడు. అయితే అక్కడ పోలీసు అధికారులే దొంగించారని గణేష్ చెప్పటం సర్ ప్రైజింగ్‌గా ఉంది.. కృష్ణచైతన్య ఒక విలక్షణమైన కథ అందించారు. స్క్రీన్‌ప్లే



అద్భుతంగా ఉంది.. దర్శకుడు రాఖీ ఉప్పలపాటి టేకింగ్ బ్రిలియంట్‌గా ఉంది. టీజర్ కంటెంట్ ప్రజెంటేషన్‌తో అలరించింది. గణేష్ సాలిడ్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. యాక్షన్ ప్యాక్డ్ టీజర్‌లో హీరోయిన్ అవంతిక దాసాని తోపాటు కీలకపాత్రలు పోషించిన సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్‌లతోపాటు సహ ప్రముఖ నటీనటులందరూ కన్పించారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ నాంది సతీష్ వర్మ తన సినిమాలకు కథలను ఎంపిక చేసుకోవటంంతో మంచి అభిరుచి కలిగి ఉన్నాడని టీజర్ ద్వారా తెలుస్తోంది.. నాందిలానే నేను స్టూడెంట్ సర్ కంటెంట్ రిచ్ మూవీగా ఉండబోతోంది. ఈసందర్భంగా ముఖ్యఅతిథి వివి వినాయక్ మాట్లాడారు. సతీష్‌గారి సంస్థలో గణేష్ సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు నేను స్టూడెంట్ సర్ టీజర్‌చాలా బాగుందన్నారు. ఈసినిమాతో గణేష్‌కు మంచి విజయం రావాలని కోరుకుంటున్నానని అన్నారు. అవంతిక దస్సాని చాలా చక్కగా నటించిందని, వాళ్ల అమ్మగారైన భాగ్యశ్రీ మాదిరిగానే ఆమె కూడ మంచి పేరు తెచ్చుకోవాలనికోరుకుంటున్నానని అన్నారు.టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో బెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ, కథన బలంగా నమ్మితేనే ఇలాంటి సినిమాలు చేయగలుగుతామన్నారు. కథలో విషయం ఉందని కాబట్టే నేను నటించానని అన్నారు. రాఖీ ఉప్పలపాటి వంటి అంకితభావంతో పనిచేసే దర్శకుడు దొరకటం మా అదృష్టం అన్నారు. కార్యక్రమంలో నిర్మాత 'నాంది' సతీష్ వర్మ మాట్లాడుతూ, తన మొదటిసినిమా నంది చాలా సక్సెస్ అయిందని, ఇపుడు ఈచిత్రం కూడ మంచి కంటెంట్‌తో రాబోతోందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాఖీ ఉప్పలపాటి, కృష్ణచైతన్య, హీరోయిన్ అవంతిక దస్సాని, తదితరులుమాట్లాడారు. జెమినీ సురేష్, రవి శివతేజ,శశి, కళ్యాణ్ చక్రవర్తి,శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు.

# 'అలిపిరికి అల్లంత దూరంలో'...

కాస్కేడ్ పిక్చర్స్ పతాకంపై నూతన నటుడు రావణ్ నిట్టూరు హీరోగా రమేష్ డబ్బుగొట్టు,రెడ్డి రాజేంద్ర .పి నిర్మిస్తున్న చిత్రం అలిపిరికి అల్లంత దూరంలో.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈచిత్రంలో శ్రీనికిత, అలంకృత షా, బొమ్మకంటి రవీందర్, అమృత వర్షిణి సోమిశెట్టి లహరి, గుడివాడ కీలకపాత్రలు పోషిస్తున్నారు. యూనిక్ రాబరీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.అలాగే మా తిరుపతి పాట చార్ట్ బస్టర్‌గా నిలిచింది.. ప్రమోషనల్ మెటీరియల్ నుంచి బజ్‌ను క్రియేట్ చేసిన ఈ చిత్రం ఈనెల 18న థియేటర్ల లో విడుదల కానుంది. దర్శకుడు మారుతి ఈచిత్రం



థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం మీడియాతో మాట్లా డారు.. హీరో రావణ్ మాట్లాడుతూ, ఇది తన తొలి చిత్రమని తెలిపారు. తనకు నాటక రంగంలో అనుభవం ఉందని, దర్శకుడు ఆనంద్.జె ఈ కథను చెప్పి నేను ఆపాత్రకు సరిపోతానని నన్ను ఎంపిక చేశారన్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు. ఈచిత్రానికి పనిచే యటం ఆనందంగా ఉందన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. సినిమా అంతా తిరుపతి లోనే చేశామన్నారు. అక్కడే ఎందుకు ఎక్కవ చేశామో సినిమా చూస్తే తెలుస్తుందన్నారు. హీరోయిన్ శ్రీనికిత మాట్లాడుతూ, దర్శక, నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నా రు. చాలా కష్టపడి పనిచేశామని అందరూ థియే టర్లలో సినిమా చూడాలని అన్నారు. నిర్మాతలు రెడ్డి రాజేంద్ర, రమేష్ డబ్బుగొట్టు, దర్శకుడు ఆనంద్.జె, ఫణికళ్యాణ్ తదితరులు మాట్లాడారు.



సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా యశోద.. శ్రీదేవి మూవీస్‌న పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ, హిందీ భాషల్లో సినిమా విడుదలైంది.. అన్ని భాషల్లో అన్ని వయసుల ప్రేక్షకుల నుంచి సినిమాకు పాజిటివ్ స్పందన వచ్చింది.. ఫస్ట్‌డే ఆరున్నర కోట్ల గ్రాస్ వసూలు చేసింది. సమంతతోపాటు మిగతా పాత్రలకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ముఖ్యంగా సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్‌లో సమంతతోపాటు కన్పించిన కల్పికా గణేష్, దివ్యశ్రీపాద, ప్రియాంకా శర్మ పాత్రలు కథలో కీలకం.. తమపాత్రలకు వస్తున్న స్పందన తమకు ఎంతో సంతోషాన్ని కల్గించిందని ఆ ముగ్గురూ చెప్పారు. సినిమాకు తమ క్యారెక్టర్లకు పాజిటివ్ స్పందన లభించిన నేపథ్యంలో శనివారం ఈ ముగ్గురూ మీడియాతో మాట్లాడారు..

# 'ప్రేక్షకులకు చెప్పాల్సిన కథ 'యశోద''

**కల్పికా గణేష్, దివ్యశ్రీపాద, ప్రియాంకా శర్మ**

కల్పికా గణేష్ మాట్లాడుతూ, మనం కూర్చుని పిలాసఫీ చెబితే ఎవరూ వినరు.. దాన్ని ఎంగేజింగ్‌గా చెప్పాలి.. యశోద పర్ఫెక్ట్ ప్యాకేజ్ అని చెప్పాలి. ఎంటర్‌టైన్‌మెంట్ క్యూట్ రొమాన్స్, ఎమోషన్స్ ప్రతిదీ ఉంది.. పాటలు మాత్రమే మిస్సింగ్.. ఈ కథనుప్రేక్షకులకు చెప్పాలి..అందుకే కొన్ని ప్రాజెక్టుల్లో లీడ్ రోల్స్ చేస్తున్నప్పటికీ, ఈసినిమాలో ప్రెగ్నెంట్ లేడీ రోల్ చేయటానికి అంగీకరించామన్నారు.. మహిళలకు మాత్రమే కాదు. మగవాళ్లకు పిల్లలకు కూడ సమాజంలో ఏం జరుగతుందో తెలియాలి.. క్యారెక్టర్ చిన్నదా;? పెద్దదా? అని ఆలోచించలేదు.. కథ కోసమే సినిమాచేశా అని అన్నారు. చిన్నచిన్న పాత్రలు కథను ముందుకు తీసుకెళ్తాయని అన్నారు. సమంత సినిమా కోసం కష్టపడ్డారని, ఇపుడు వస్తున్న స్పందన సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మీరు ప్రయాణం సినిమాచూశారు కదా.. దానికి ఈ క్యారెక్టర్ మరో వెర్షన్ అపి చెప్పాలి.. సినిమా షూటింగ్ చేశాక..తెలుగు డబ్బింగ్ చెప్పాను.. తమిళ డబ్బింగ్ కూడ చెబు తానని ఫైట్ చేశా.. వాయిస్‌టెస్ట్ చేశారు. కానీ కుదరలేదు అని అన్నారు.

దివ్య శ్రీపాద మాట్లాడుతూ, సమంత నేను బాగా చేశాను అని అన్నారు. నాకు అది బెస్ట్ కాంప్లిమెంట్. సినిమాచూస్తే.. క్యారెక్టర్ల పేర్ల అన్నిటికీ కృష్ణుడి కనెక్ట్ ఉంటుంది.. సరోగసీ కాన్సెప్ట్ కొత్తది కాదని, చెప్పటానికి పేర్లు ఆ విధంగా పెట్టారేమో.. షూటింగ్ విషయానికొస్తే.. సిలికాన్ బెల్లీతోచేయటం కష్టం.. అండి. ఇటువంటి కథతోసినిమా తీస్తున్నారనేది ఎగ్జయిటింగ్ పార్ట్.. క్యారెక్టర్ కోసం చాలా ఇన్‌పుట్స్ ఇచ్చారు. లీలకు కృష్ణ అంటే ఎంత ప్రేమ అనేదిచాలా వివరించారు. లల ఎంత ఇన్నోసెంట్ అనేది నేను ఫీల్ అయ్యానో.. అలా ప్రేక్షకుడు కూడ ఫీల్ అవ్వాలి.. సమంత ఇంకా భవిష్యత్తులో చాలా చేయగలరు.. సమంత మాత్రమే కాదు.. ఈసినిమాచూశాక మిగతా ఫీమేల్ ఆర్టిస్టులకు ఇటువంటి సినిమా చేసే చాన్సులు వస్తాయని, ఇటువంటి కథలు రాస్తారని ఆశిస్తున్నాను.. యశోద కథకు వస్తే. సినిమా ఎండ్ కార్డ్స్‌లో న్యూస్‌క్లిప్పింగ్స్ చూపిస్తారు సినిమాకు అదే మూలం అన్నారు..

ప్రియాంకా శర్మ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ చేసేటపుడు గర్భవతులుగా కన్పించటం కోసం మేంతా సిలికాన్ జెల్లీ ఉపయోగించాం.. దాలతో షూటింగ్ చేయటం కష్టమే. కథ విన్నపుడు ఎగ్జయిట్ అయ్యాను.ఇటువంటి క్యారెక్టర్ ఎపుడూ చేయలేదు.. అందు కని, ఎలా చేయగలను? న్యాయం చేస్తానా? లేదా? అని కొంత ఆలోచించాను.. రెండు రోజులు ఆలోచించిన తర్వాత ఓకేచేశా.. ఈ కథను నా దగ్గరకు పుష్పగారు తీసుకొచ్చారు. సినిమా విడుదలైన తర్వాత ఇటువంటి కథ చేయలేదు.. అని రిగ్రెట్ ఫీల్ అవ్వకూడదన్నారు. నాకు ఆ మాట నచ్చింది. ఓకే చేసేశా.. ఇటువంటి కథలు అరుదు. యశోద లాంటి కథల్లో నటించే అవకాశం అరుదుగా వస్తుంది.. సమంత విషయానికొస్తే బాడీ డబుల్ (డూప్) ఉపయోగించే అవకాశం ఉన్నా స్వయంగా చేశారు. ఆమె డెడికేషన్‌కు హ్యాట్సాఫ్..అని అన్నారు.




# 'మీట్ క్యూట్' టీజర్ రిలీజ్

నాచురల్‌స్టార్ నానిసమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్న ఎంథాలజీ 'మీట్ క్యూట్'..తో స్ట్రీమింగ్ రంగంలోకి అడుగుపెడుతున్నారు. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ సిరీస్ హక్కులను సోనీ లివ్ పొందింది.. త్వరలో స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్‌లో ప్రసారం కానుంది. శనివారం మీట్ క్యూట్ టీజర్‌ను రిలీజ్ చేశారు.. అపరిచితుల క్యూట్ మీటింగ్స్, ఆహ్లాదకరమైన సంభాషణలు, భావోద్వేగాలని టీజర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది.



ప్రేమ, కోపం, ఆశ, భయం, ఆశ్చర్యం, హార్ట్ బ్రేక్, నమ్మకం, సంతోషం ఇలా అన్ని భావోద్వేగాలు ఆకట్టుకునేలా ఉన్నాయి.. చిన్న చిన్న గొడవలు వలన రిలేషన్ షిప్స్ ఫెయిల్ కావు. ఫైట్ చేయటం ఆపేసినపుడు ఫెయిల్ అవుతారు.. అనే డైలాగ్‌తో టీజర్ ముగించటం క్యూరియాసిటీని పెంచింది. దీప్తి గంటా తన మొదటి ప్రయత్నంలోనే రచయిత్రిగా, దర్శకురాలిగా, గ్రేట్ ఇంపాక్ట్ చూపించారు.. ఆమె రచనలో చాలా పరిపక్వత కనపడింది. సిరీస్‌లో కథలన్నీ అందరూ రిలేట్ చేసుకునేలా , అన్నివర్గాల రపేక్షకులకు కనెక్ట్ అయ్యేలా రూపొందించారని టీజర్ చూస్తే తెలుస్తోంది. ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా ఉంది.. సత్యరాజ్, రోహిణి మొల్లేటి మెయిన్ పిల్లర్స్ కాగా,, ఆదాశర్మ, వర్ష బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్, రుహాని శర్మ, సునైనా, సంచిత పూనాచా హీరోయిన్లుగా, అశ్విన్‌కుమార్, శివ కందుకూరి, దీక్షిత్ శెట్టి, గోవింద్ పద్మ సూర్య, రాజా తమ పాత్రలో కథనాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. మీట్ క్యూట్ లాంటి సిరీస్ కోసం ప్రేక్షకులు చాలాకాలంగా ఎదరుచూస్తున్నారు. ఈ ఎంథాలజీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించబోతోంది.. టీజర్‌తో సిరీస్ చూడాలనే ఉత్సుకతను మరింగా పెరిగింది. ప్రీమియర్ డేట్‌ను త్వరలో తెలియజేయనున్నారు.

# ప్రేక్షకులు నచ్చిందంటున్నారు...

## 'నచ్చింది గాళ్ ఫ్రెండూ' సక్సెస్‌మీట్‌లో యూనిట్

ఉదయ్ శంకర్, జెన్నీ హీరోహీరోయిన్లుగా నటించిన కొత్తచిత్రం 'నచ్చింది గాళ్ ఫ్రెండూ'.. ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. గురుపవన్ దర్శకత్వం వహించారు. గత శుక్రవారం ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ టాక్ అందుకుంది. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. నిర్మాత అట్లూరి నారాయణరావు మాట్లాడారు.. మా సినిమాకు




ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. చిన్న చిత్రమైనా వైవిధ్యమైన కథా,, కథనాలతో రూపొందించటం వల్లే మంచి పేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ప్రదర్శనలు పెంచుతున్నామన్నారు. సపోర్ట్‌చేసిన అందరినీ థాంక్స్ అన్నారు. దర్శకుడు గురుపవన్ మాట్లాడుతూ, చిన్న సినిమాను పెద్దహిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. అన్ని కేంద్రాల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.ఆద్యంతం సినిమా ఆసక్తికరంగా సాగిందన్నారు. థియేటర్లలోచూసి ఎంజాయ్ చేయాల్సిన సినిమా అన్నారు. హీరోయిన్ జెన్నీ ఫర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, తెలుగులో తాను చేసిన తొలి చిత్రమిదన్నారు.. ఈచిత్రంలో చేసిన సంధ్య పాత్ర బాగుందని చెబుతున్నారని, పెర్ఫామెన్స్‌తో పాటు గ్లామర్ చూపించే క్యారెక్టర్ చేయటం ఆనందంగా ఉందన్నారు. హీరో ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ, కంటెంట్ బాగుంటే చిన్నచిత్రాన్నైనా ఆదరిస్తారని ప్రేక్షకులు మరోసారి నిరూపించారన్నారు. ఇందులో థ్రిల్లర్ ఎలిమెంట్స్ బాగున్నాయని అంటున్నారని అన్నారు.

# 'చెడ్డిగ్యాంగ్ తమాషా' టీజర్

## సినిమా తీయటం అనేది మనిషి పుట్టుకతో సమానం: నాగ్‌అశ్విన్

అబుజా ఎంటర్‌టైన్ మెంట్స్, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వెంకట్ కల్యాణ్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో గాయత్రి పటేల్ హీరోయిన్‌గా నటించింది.సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం చెడ్డిగ్యాంగ్ తమాషా.. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని సెన్సార్‌కు వెళ్లబోతున్న సందర్భంగా చిత్రం టీజర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ పాల్గొని టీజర్‌ను విడుదల చేశారు.. కార్యక్రమంలో నాగ్ అశ్విన్ తల్లి డాక్టర్ జయంతిరెడ్డి,




డాక్టర్ ఉషా, ఇన్‌సెక్యూర్ డైరెక్టర్ లక్కీ, నటుడు లోహిత్ కుమార్, కోయ కిశోర్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. నాగ్ అశ్విన్ మాట్లడుతూ, నిర్మాత క్రాంతి కిరణ్‌గారు యంగ్ టీమ్‌తో చేసిన ఈచిత్రం చాలా బాగుందన్నారు. అలాగే ఒక సినిమా తీయటానికి చిన్న సినిమా పెద్ద సినిమా అంటూ తేడా ఉండదని, కంటెంట్ బాగుంటే ప్రతిసినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని అన్నారు. క్రాంతి కిరణ్‌గారు చెప్పినట్టు ఒక సినిమాను పూర్తిచేసి విడుదల చేయటం అంటే మనిషి పుట్టుకతో సమానం అన్నారు. ఒక తల్లి గర్భం దాల్చి నవమాసాలు మోసి జన్మించే వరకు పడే తపనే సినిమా అన్నారు. ఈ సినిమా టీజర్‌ను చూస్తుంటే యంగ్ టీంతో మేం తీసిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమా గుర్తుకు వస్తుందన్నారు. ఆ సినిమా లాగే ఈ చిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, ఈసినిమాకు కార్తీక్‌తో నటీనటులు, టెక్నీషియన్లు అందరూ చాలా డెడికేటెడ్ గా వర్క్‌చేశారన్నారు. ఇందులోని పాటలు అందరినీ ఆకట్టకుంటున్నాయని అన్నారు. హీరోయిన్‌కు ఇది తొలి సినిమా అయినా చాలా బాగా నటించారన్నారు. దర్శకుడు వెంకట్ అటు హీరోగా, ఇటు దర్శకుడిగా రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ చాలా బాగా చేశాడని అన్నారు. మంచి కథతో సినిమా అని అన్నారు. హీరో, దర్శకుడు వెంకట్ కళ్యాణ్ ఆమట్లాడుతూ, ఇది నా 15 సంవత్సరాల కల అన్నారు. సినిమాపై ఉన్న ప్యాషన్‌తో నటుడు అవ్వాలనే మా అమ్మ కోరికతో ఇండస్ట్రీకి వచ్చానన్నారు. ఇపుడు నెరవేరిందన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆ చిత్రం అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు లోహిత్‌కుమార్, హీరోయిన్ గాయత్రి పటేల్, సంగీత దర్శకుడు అర్జున్, డాక్టర్ ఉషా తదితరులు మాట్లాడారు.

## జగన్ ఆరాచక పాలనను అంతం చేయాలి!



– టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కరణం శివరామకృష్ణ

**బొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ ఆరాచక పాలన చేస్తున్నదని దీనిని అంతం చేసేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలో రోళ్లవాక గ్రామంలో శనివారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కరణం శివరామకృష్ణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పుటి నుంచి టిడిపి నాయకులు కార్యకర్తల పైన అక్రమాలు, అరెస్టులు, దౌర్జన్యాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అలాగే వ్యవసాయ పోటాష్ ధరలు, విపరీతంగా పెరిగాయని ఆయన గుర్తు చేశారు. ప్రజలపై ధరలు భారం మోపుతూ ముఖ్యమంత్రి జగన్ జె టాక్స్ రూపంలో జేబులు నింపుకుంటున్నారని కరణం ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వేంద్రాం మాజీ సర్పంచ్ లెంక రామరావు, సీనియర్ పార్టీ నాయకులు తాళ్ళపూడి అప్పలనాయుడు, తాళ్ళపూడి పెద్ద సూరిబాబు, తాళ్ళపూడి కృష్ణారావు, తలచుట్ల అప్పలరాజు, లెంక చిన్నంనాయుడు, లెంక సత్యనారాయణ, పైల శ్రీనివాసరావు, ఇల్లాపు సత్యనారాయణ, తాళ్ళపూడి సత్యనారాయణ, తాళ్ళపూడి చిన సూరిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలి వెళ్లిన వైసిపి శ్రేణులు



**శృంగవరపుకోట, నవంబర్ 12 ప్రభాతవార్త :** విశాఖలో జరిగిన ప్రధానిమోదీ, సిఎం జగన్ బహిరంగ సభకు శనివారం నాడు మండలం నుంచి పెద్దఎత్తున వైసిపి శ్రేణులు తరలి వెళ్ళారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో పలు వాహనాలపై సుమారు 500కు పైగా వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా సభకు బయలుదేరిన వైసిపి నాయకులు కార్యకర్తలు వాహనాలకు ఎమ్మెల్సీ రఘురాజు జెండా ఊడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జైజగన్ అంటూ వైసిపి నేతలు, కార్యకర్తలు బయలు దేరారు. మొత్తం మీద ప్రదాని మోడీ, సిఎం జగన్ సభను విజయవంతం చేసేందుకు మండల వైసిపి నేతలు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ సంతోషికుమారి, పలువురు సర్పంచ్, ఎంపిటిసిలు, వైసిపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం ప్రయాణీలకు శాపం

**పాచిపెంట, నవంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణాశాఖ అధికారులు నిర్లక్ష్యం వలన పాచిపెంట మండల ప్రయాణీకులకు శాపంగా మారింది. మన్యం పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మమండలం పాచిపెంటకు సాలూరు ఆర్టీసీ డిపో నుంచి పనుకువలస, కర్రివలస మీదగా పాచిపెంటకు ఒక బస్సు లేకపోవడం వలన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాచిపెంట నుంచి సాలూరుకు గతంలో నాలుగు ఆర్టీసీ బస్సులు ఉదయం ఐదు నుంచి రాత్రి పది గంటల వరకు నడిపేవారు. గత కొన్ని సంవత్సరాలుగా పాచిపెంట, సాలూరు ప్రదాన రహదారిలో కనీసం ఒక బస్సు నడపకపోవడం వలన ప్రయాణీకులు ప్రైవేటు వాహనాలపై ఆధారపి వస్తున్నారని ప్రయాణీకులు వాపోయారు. గతంలో సాలూరు డిపోనకు అఇక ఆదాయం పాచిపెంట, సాలూరు బస్సులు నడపడం వలనే ఆదాయం వచ్చేదని పలువురు ప్రయాణీకులు తెలిపారు. అలాంటి సర్వీసులను ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంతో నిలిపి వేయడం వలన ఆర్టీసీకి తీవ్ర నష్టం ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడం లేదని పలువురు తెలిపారు. ఈ రహదారి గుండా నిత్యం ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు వందల సంఖ్యలో ప్రయాణీస్తుంటాయి. అలాగే జాతీయ రహదారి పి.కోనవలస జంక్షన్ నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రయాణీకులు వచ్చేందుకు బస్సులేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. గత రెండేళ్ళ క్రితం సాలూరు డిపో నుంచి పి.కోనవలస, కర్రివలస మీదుగా పాచిపెంటకు ఒక ఆర్టీసీ బస్సు నడిపి మధ్యలో నిలిపివేశారు. సంబంధిథ అధికారులు స్పందించి పనుకువలస, పి.కోనవలస, కర్రివలస మీదుగా బస్సును పునరుద్దరించాలని పలువురు కోరుతున్నారు.

## సమిష్టిగా ఆలయాన్ని అభివృద్ధి చేద్దాం!



**గరుగుబిల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిధిలో శనివారం 112 మంది సభ్యులున్న తోటపల్లి దేవాలయ అభివృద్ధి సేవాట్రస్టు సమావేశం జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పాలినాయుడు అద్యక్షతన నిర్వహించమైంది. ఈ సందర్భంఆ మాట్లాడుతూ పూర్వం చిన తిరుపతిగా పేరుగాంచిన తోటపల్లిలోని దేవాలయం ఇప్పుడు ఇలా ఉండటం చాలా బాధాకరమైన విషయమని వెంకటేశ్వరస్వామి భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు అందరూ కలిసి సమావేశంలో కార్యవర సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లాలో తోటపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పర్యాటక రంగంలో కూడా అభివృద్ధి చేసుకోవాలని కమిటీ సభ్యులు అందరూ కూడా దేవాలయం అబివృద్ధికి ఎళ్ల వేళలా కృషి చేస్తామని ప్రతినపూనడం జరిగింది. రిజిస్ట్రేషన్ కూడా చేయడం జరుగుతుందన్నారు. ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్ డి.పాపినాయుడు మాట్లాడుతూ మానవ జీవితానికి ఆద్యాకత ఒక వరంలాంటిదనానరు. ఆనందానికి ఆరోగ్యానికి ప్రశాంత జీవనానికి ఇది గొప్ప మార్గమనానరు. పవిత్ర హృదయంతో దేవునికి చేసిన సేవ మాన జీవితానికి పరిపూర్వమైన ఆయుస్సునిస్తుందన్నారు. గత మూడు నెలలుగా అందరూ పడే శ్రమ ఈ రోజు దైవ సన్నిదిలో ఒక కార్యరూపం ద్చాలం నిజంగా అభినందించదగ్గ విషయమన్నారు. ప్రతీ ఒక్కరూ ఉదార స్వభావంతో దేవుని కార్యక్రమాలు చేయుటకు తమవంతు సహయసహకారాలు అందించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఎం.సింహచలం, ఆవాల కన్నయ్య, శ్రీరామచంద్రమూర్తి, అందవరపు కోటేశ్వరరావు, అంబటి రాంబాబు (సర్పంచ్), బి.నాగేశ్వరరావు, ఎం.శ్రీరాములు మాస్టార్, గుడ్ల హరిప్రసాద్, ఆర్ఐ ఎం.వాసుదేవరావు, ట్రస్టీలు పాల్గొనడం జరిగింది.

## పేదలకు అందనంత దూరాన జగనన్న ఇల్లు



**సాలూరు, నవంబర్ 12 ప్రభాతవార్త :** జనసేన అదినేత పవన్‌కల్యాణ్ పిలుపు మేరకు పట్టణ నాయకుడు రేగు మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యకర్తలు శనివారం ఉదయం పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న చంద్రంపేట వద్ద ఉన్న జగనన్న కాలనీ లేఅవుట్, టిట్కో ఇళ్ల దగ్గర ఇళ్ల నిర్మాణాలు వాటి సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అర్హులన పేదలకు టిట్కో ఇళ్లు మంజూరై చివరి దశలో ఉండగా ప్రభుత్వం మారడం వలన ఆగిపోవడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వం సుమారు నాలుగేళ్ళు పూర్తి చేసుకుని దగ్గరవుతుంది. కానీ ఇప్పటికీ పేద ప్రజలకు ఇల్లు అందించిన దాఖలాలు లేవని విమరిశంచారు. టిట్కో ఇళ్లకు నీలం రంగులు వేశారు తప్పితే రోడ్లు, కరెంటు, మంచినీరు, డ్రైనేజి లాంటి మౌళిక వసతులు కల్పించడం లేదని లబ్దిదారులకు ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం లబ్దిదారులకు ఇళ్లు వస్తుందో లేదో తెలియని పరిస్థితిలో ఉందన్నారు. అలాగే జనగన్న లే అవుట్ పేదలకు ఇచ్చిన ఇల్లు నిర్మాణం ప్రభుత్వమే చేపడుతుందని చెప్పి ఇప్పుడు మాట మార్చడం దారుణమన్నారు. వెంటనే పేదలందరికీ ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జన సైనికులు శివ, పరుశురాం, నవీన్, శ్రీను, సంతోష్,చంటి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో పలు కేసులకు పరిష్కారం



**కురుపాం, నవంబర్ 12 ప్రభాతవార్త :** జాతీయ లోక్‌అదాలత్ సందర్భగా జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఇ. ఆంజనేయులు చెక్‌బౌన్స్ కేసులు గురించి, ప్రాంశసరీ నోటు గురించి, మనోవర్తి అనేది భర్త నుంచి భార్యకు మాత్రమే కాకుండా పిల్లలు విడిచిపెట్టిన తల్లిదండ్రులకు, వికలాంగులకు, దత్తత తీసుకున్న పిల్లలకు కూడా మనోవర్తి హక్కు ఉందని తెలిపారు. లోక్ అదాలత్‌లో 25 క్రిమినల్ కేసులు, 87, ఎస్.టి.సి, కేసులు మొత్తం 112 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ బరాటం చంద్రమౌళీశ్వరరావు, జి.వెంకటరావు, ఎల్విన్ పేట సి.ఐ సత్యనారాయణ, కురుపాం ఎస్.ఐ, సి.హెచ్. ప్రసాద్, ఎల్విన్‌పే ఎస్.ఐ ఎస్.షణ్ముఖరావు, పోలీసులు, అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలు పరిశీలన

**రామభద్రపురం, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని ఆరికతోట, గొల్లలపేట, రామభద్రపురంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఇటీవల కాలంలో వర్షాలకు దెబ్బతినన పంటలు క్యాబిజి, స్వీట్‌కార్న్, బీర, బెండ, పత్తి తదితర పంటలు పరిశీలించి ఎకరాకు 30 వేల పెట్టుబడిపెట్టి పంట చేతికిందే దశలో నష్టపోయిన పంటలు వెంటనే సంబందిత అధికారులు గుర్తించి పరిహారం ఇవ్వాలని రైతుసంఘ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు లెంక ఈశ్వరరావు, రైతు సంఘం నాయకులు తాడ్డి రామకృష్ణ, నష్టపోయిన రైతులు మామిడి అప్పన్న, వర్రీ సూరినాయుడు, క.చిన్నయ్య, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారిణి



**గజపతినగరం, నవంబర్ 12 ప్రభాతవార్త :** పురిటిపెంట సచివాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారిణి నిర్మలాదేవి శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు, అలాగే రికార్డులను, రిజస్టర్‌లను పరిశీలించారు. సిబ్బంది విధి నిర్వహణలో బాద్యతగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జనార్థన్‌రావు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత



**గంట్యాడ, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గంట్యాడలో ఎయిడ్స్ నియంత్రణ మండలి సంస్థ విజయనగరం వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖవ్యాధులు ఎయిడ్స్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు జానపద పాటలతో కళాకారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు తరలి వెళ్లిన వైసిపి శ్రేణులు



**నెల్లిమర్ల, నవంబరు 12 ప్రభాతవార్త :** విశాఖలో శనివారం జరిగిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిల బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. గ్రామానికి సుమారు రెండు బస్సుల వంతున ప్రతి గ్రామం నుంచి వైసిపి నాయకులు ప్రత్యేక బస్సుల ద్వారా కార్యకర్తలను, నాయకులను విశాఖకు తరలించారు. విశాఖ వెళ్లిన వారిలో దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు,నగర పంచాయతీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు,కారుకొండ వెంకట కృష్ణారావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఆర్‌అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు,తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, మొయిద పిఎసిఎస్ చైర్మన్ అట్టాడ కనకారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నగరపంచాయితీ కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ పండ్ల దుకాణాలపై దాడులు

– ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** నగరంలోని ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా శుక్రవారం సాయంత్రం నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఉద్యోగులు ఫుట్‌పాత్ దుకాణాలపై దాడులు నిర్వహించి, ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. రాజీవ్‌స్టేడియం నుంచి గంటస్తంభం జంక్షన్ వరకు రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న కూరగాయలు, పండ్ల దుకాణాలపై దాడులు నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆదేశాలు మేరకు హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ కంటుభుక్త వెంకట సూర్యసత్యనారాయణ ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావేటి బాలకృష్ణ, హెల్త్ విభాగం సూపర్‌వైజర్లు కూరగాయలు, పండ్ల వ్యాపారుల దుకాణాల వద్దకు వెళ్ళి ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని, గుడ్డసంచి కవర్లను వాడాలని సూచించారు.

## ఇది మైనార్టీల ధగా ప్రభుత్వం



**విజయనగరం (ప్రభాత వార్త) :** జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మైనార్టీల ధగా ప్రభుత్వమని రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాష దుయ్యబట్టారు. శనివారం అశోక్ బంగ్లాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిమ్‌ల సమస్యలపై పోరాడుతున్న రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అక్రమ అరెస్టును ఖండించారు. విశాఖపట్నం జిల్లా మద్దిలపాలెం కార్యొపరేటర్ మైనార్టీల భూములు అక్రమంగా కాజేసి ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారన్నారు. ప్రశ్నిస్తే అక్రమంగా జైల్లో వేయడం వలన ప్రశ్నించడం ఆగిపోతుందా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు రషీద్, పార్లమెంట్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్, నాయకులు షేక్ జానీ, ఎస్ఎం సుకూర్, జాఫర్, కిశోర్, షమీమ్ ఖాన్,షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
ఆదివారం, 13 నవంబర్ 2022

## గుంకలాం ఇళ్ల లేఅవుట్‌ను పరిశీలించనున్న పవన్ కళ్యాణ్



**విజయనగరం (ప్రభాత వార్త) :** వైసీపీ ప్రభుత్వం 'పేదలందరికీ ఇళ్లు' పథకంలో 28 లక్షల ఇళ్లు నిర్మిస్తామని ఆదేశాలు ఇచ్చినా ఇప్పటికీ క్షేత్ర స్థాయిలో పేదలకు ఇళ్లు దక్కని పరిస్థితి నెలకొంది. జగనన్న కాలనీలు పేరిట జరిగిన అక్రమాలు, పేద లబ్ధిదారులను వంచించిన తీరును ప్రజలందరికీ తెలియచెప్పేలా జనసేన పార్టీ 'జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్లు' పేరుతో జనసేన కార్యక్రమం చేపట్టింది జగనన్న మోసం హ్యాష్ ట్యాగ్ ద్వారా కాలనీలు, గృహ నిర్మాణ స్థితిగతులను సామాజిక మాధ్యమాల్లో చూపించబోతున్నారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని జనసేన చేపట్టింది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈనెల 13వ తేదీన విజయనగరం జిల్లా గుంకలాంలో పేదలందరికీ ఇళ్లు పథకం అమలు తీరును పరిశీలిస్తారు. 397 ఎకరాల్లో భారీ ఎత్తున ఇళ్లు నిర్మిస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు వైసీపీ ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసి, పైలాన్ ఆవిష్కరించారు. గుంకలాంను నగర పంచాయతీ చేస్తామని, రోడ్లు, విద్యుత్, త్రాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పిస్తామని ప్రకటించారు. 13వ తేదీ ఉదయం పవన్ కళ్యాణ్ గుంకలాం చేరుకొని అక్కడి ఇళ్లను పరిశీలిస్తారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమేరకు కార్యరూపం దాల్చాయి, పథకం అమలు తీరును లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకుంటారు.

## జనసేన అధినేత పవన్ పర్యటనను స్వాగతిస్తాం!



– డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** గుంకలాం జగనన్న కాలనీ లేఅవుట్‌ను పరిశీలించేందుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యటనను తాము స్వాగతిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శనివారం సాయంత్రం గుంకలాం లేఅవుట్‌లో జరుగుతున్న గృహనిర్మాణాల పనితీరును అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద లేఅవుట్‌గా పేరొందిన గుంకలాం జగనన్న కాలనీలో లబ్దిదారుల గృహనిర్మాణాలు ఆశాజనకంగా జరుగుతున్నాయన్నారు. అయితే ఇక్కడ గృహనిర్మాణాలు జరగలేనట్లు గాలి కబురు విన్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగనన్న కాలనీని పరిశీలించేందుకు వస్తే తనకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. అలాగే సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. జగనన్న కాలనీని పరిశీలించేందుకు వస్తున్న పవన్‌కల్యాణ్ స్థానికంగా ఉన్న పరిస్థితులను గమనించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని, అవాస్తవాలు చెప్పి రాజకీయ లబ్ది పొందేందుకు మంచిది కాదన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నామని తెలిపారు. అయితే ఇళ్ల నిర్మాణాలు జరగనట్లు ప్రజలు మభ్యపెట్టే విధంగా పవన్‌కల్యాణ్ పర్యటనకు వస్తున్నట్లు భావిస్తూ లేనిపోని అవాస్తవాలను మాట్లాడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, గృహనిర్మాణసంస్థ పి.డి రమణమూర్తి, డి.ఇ రంగారావు, వైఎస్సార్‌సిపి నాయకులు ఆశపువేణు, ఎస్.వి.వి.రాజేష్, మామిడి అప్పలనాయుడు, నడిపేన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**బాడంగి, నవంబర్ 12 ప్రభాతవార్త :** బాడంగి జడ్పీ పాఠశాలలో బొబ్బిలి నియోజకవర్గ స్కూల్‌గేమ్స్ సెక్రటరీ నల్ల వెంకటనాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న పాఠశాల స్థాయి స్కూల్‌గేమ్స్ క్రీడాకారుల ఎంపికలను స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ పాఠశాల అభివృద్ధికి దాంతో పాటు పిల్లల క్రీడాభివృద్ధికి ఎంతో ప్రోత్సహాన్ని అందిస్తుందని మండలస్థాయి నియోజకవర్గస్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు ఎంపికలు జరిపి జాతీయ స్థాయికి అక్కడి నుంచి ఒలింపిక్ స్థాయికి ఎదిగేటట్లు ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని తెలిపారు. క్రీలకు నిర్వహణకు సహకరించిన వారికి పాఠశాల తరపున హెచ్.ఎం త్రినాథరావు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం చేశారు. క్రీడా పోటీలను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. వివిధ క్రీడాంశాలకు 620 మంది విద్యార్థులు పాల్గొని అండర్ -17,14 ఏజ్ గ్రూపులో కబడ్డీ, వాలీబాల్, బాడ్మంటన్, ఖోఖో, త్రోబాల్, బాల్‌బ్యాడ్మింటన్, టెన్నికాయింట్, చెస్ ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శంబంగి వేణు, జడ్పీటీసీ, ఎంపిపి, ఎంపిపి ప్రతినిధి మధు, వైస్ ఎంపిపిలు, స్థానిక ఎంపిటిసి, సర్పంచ్ నాలుగు మండలాల ఎంఇఒలు బీమవరం హెచ్.ఎం తెంటు సత్యంనాయుడు, గేమ్స్ సెక్రటరీ ఎల్.వి.రమణ, చీఫ్‌కోచ్ ఎస్.అప్పలనాయుడు, అన్ని మండలాల పిడిలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుని పరామర్శించిన కొండపల్లి



**గంట్యాడ, నవంబర్ 12 ప్రభాతవార్త :** మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు శనివారం నర్సీపటనం తన స్వగృహం వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుత పాలక ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల తలుగుదేశం పార్టీ అద్యక్షులు కొండపల్లి బాస్కర నాయుడు, రంది చిన్నరామునాయుడు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభకు ఆర్టీసీ బస్సులు తరలింపు!

–ప్రయాణీకులు ఇక్కట్లు



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** విశాఖపట్నంలో శనివారం జరిగిన ప్రధాని మోడీ బహిరంగసభకు పెద్దఎత్తున ఆర్టీసీ బస్సులను తరలించడంతో ప్రయాణీ కులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. విజయనగరం జోన్‌తో పాటు కాకినాడ జిల్లా నుంచి కూడా 1311 బస్సులను ప్రధాని బహిరంగసభకు కేటాయించడం వలన అన్ని బస్సుస్టేషన్లోలో ప్రయాణీకులు నిరీక్షణకు గురయ్యారు. జనాలను బహిరంగ సభకు బస్సుల్లో తరలించడం వల్ల బస్సులు రద్దు ముందుస్తు సమాచారం లేకపోవడంతో, ప్రయాణీకులు ఇక్కట్లుకు గురయ్యారు.

# టి20 తుదిసమరం నేడే

## మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాక్ వర్సెస్ ఇంగ్లండ్



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ తుదిసమరానికి సిద్ధం అయింది. ఆదివారం మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ వేదికగా పాకిస్థాన్, ఇంగ్లండ్ జట్లమధ్య ఫైనల్‌పోరు జరగనున్నది. నెలరోజులపాటు ప్రపంచస్థాయిలో క్రికెట్ ఫాన్స్‌ను అలరిస్తూ వచ్చిన టి20 ప్రపంచ కప్ ఫైనల్‌పోరుపై ఇపుడు రెట్టింపు ఉత్కంఠ నెలకొంది. 1992 నాటి సీన్‌ను రిపీట్‌చేస్తుందని పాకిస్తాన్‌జట్టుపై ఫ్యాన్స్ ధీమాచెపుతుంటే ప్రతీకారం తీర్చుకునేందుకు ఇంగ్లండ్‌జట్టు సిద్ధం అవుతోంది. ఆదివారం మధ్యాహ్నం 1.30 నుంచి మ్యాచ్ జరుగుతుంది. ఏజట్టుగెలిచిన టి20 ప్రపంచకప్‌ను రెండోసారి గెలిచిన జట్టుగా నిలుస్తుంది. రెండుసార్లు టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా ఇప్పటివరకూ వెస్టిండీస్ మాత్రమే ఉంది. ఇక ఇపుడు పాక్, ఇంగ్లండ్‌జట్లలో ఒకటి విండీస్‌తో సమం అవుతుంది. టి20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ జట్టుది విచిత్రమైన కథ. భారత్‌తోజరిగిన తొలి మ్యాచ్‌లో పాక్ ఆఖరి బంతికి ఓడిపోయింది. తర్వాత జింబాబ్వేతో జరిగినమ్యాచ్‌లోను ఓడింది. పాకిస్థాన్‌పై సొంత అభిమానులు, మాజీలు సైతం తీవ్ర విమర్శలుచేసారు. అక్కడినుంచి అనూహ్యంగా పుంజుకున్న పాకిస్థాన్ వరుసగామూడు విజయాలు సాధించింది. నెదర్లాండ్స్ రూపంలో లక్‌కలిసి రావడంతో సెమీస్‌కుచేరింది. ఇక సెమీస్‌లో న్యూజిలాండ్‌పై నెగ్గినపాక్ మూడోసారి ఫైనల్‌లో ప్రవేశించింది. ఇంగ్లండ్ పరంగాచూస్తే టైటిల్‌ఫేవరేట్‌గానే బరిలోకి దిగింది. ఐర్లాండ్‌చేతిలో ఓటమితో సెమీస్ అవకాశాలు సంక్లిష్టంచేసుకుంది.

తర్వాత మిగిలిన మ్యాచ్‌ల్లోనెగ్గి సెమీస్‌చేరింది. ఇక సెమీఫైనల్‌లో భారత్‌పై పది వికెట్ల తేడాతో నెగ్గి రికార్డుసృష్టించింది. ఇపుడు ఇరుజట్లలోను ఓపెనర్లే కీలకం. సెమీస్‌కు ముందువరకూ ఏమాత్రం ప్రభావంలేని పాక్‌ఓపెనర్లు సెమీస్‌లో దుమ్మురేపారు. ఫామ్‌లోకి వచ్చిన బాబర్ ఆజమ్ మహ్మద్‌రిజ్వాన్‌లు అర్ధసెంచరీలతో పాకిస్థాన్‌ను గెలిపించారు. ఫైనల్‌లో కూడా రాణిస్తే ఇంగ్లండ్‌కు గట్టిపోటీ ఇచ్చేఛాన్స్ ఉంది. బౌలింగ్‌లోనూ పాక్ జట్టు బలంగా ఉంది. షాహీన్ అఫ్రిది తిరిగి ఫామ్‌లోకివచ్చాడు. నసీమ్‌షా నిలకడగా రాణిస్తున్నాడు.

ఆల్‌రౌండర్లు నవాజ్, షాదాబ్‌ఖాన్‌లతో పాటు యువ సంచలనం హ్యారిస్ అహ్మద్ భారీ షాట్లు ఆడితే ఇంగ్లండ్‌కు తిప్పలు తప్పవు. ఇంగ్లండ్ జట్టులోనూ ఓపెనర్లు అలెక్స్ హేల్స్, జాస్ బట్లర్‌లు కీలకం అవుతున్నారు. భారత్‌పై సెమీస్‌లో వీరు నాటౌట్‌గా నిలిచి జట్టును గెలిపించారు. వీరితో పాటు స్టోక్స్, లివింగ్‌స్టోన్, మొయిన్ ఆలీలుకూడా కీలకమే. సెమీస్‌కు దూరంఅయిన వుడ్ మళ్లీ జట్టులోకి రావచ్చు.

ఇక జట్లపరంగా ఫైనల్ మ్యాచ్‌కు జోస్ బట్లర్, అలెక్స్ హేల్స్, స్టోక్స్, ఆలీ, లివింగ్ స్టోన్, బ్రూక్స్, సాల్ట్,కరణ్, వోక్స్, వుడ్ ఆదిల్ రషీద్‌లున్నారు. ఇక పాకిస్థాన్‌పరంగా బాబర్ ఆజమ్, రిజ్వాన్, హ్యారిస్, ఇఫ్తికర్ అహ్మద్; షాన్ మసూద్, షాదాబ్‌ఖాన్, నవాజ్, ఇమాద్ వసీం, షాహీన్ అఫ్రిది, నసీంషా, రవూఫలు ఉంటారని అంచనా.



## ఖతార్ వేదికగా ప్రపంచ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు

**దోహా:** ప్రపంచ క్రికెట్ అభిమానులను నెలరోజులపాటు అలరించిన టి20 ప్రపంచకప్ ఆదివారంతో ముగుస్తోంది. టోర్నీ ఛాంపియన్ ఎవరో ఆదివారం తేలిపోతుంది. ఈ మహాసంగ్రామం ముగిసిన వెనువెంటనే మరో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌పోటీలు ప్రారంభం అవుతున్నాయి. వారంరోజులకే ప్రపంచంలో అత్యంత పాపులర్ గేమ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌పోటీలు కతార్ వేదికగా జరుగుతున్నాయి. ఈనెల 20వ తేదీన ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ప్రారంభం అవుతోంది. డిసెంబరు 18వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. క్రికెట్ ప్రపంచకప్ కేవలం 16 జట్లు మాత్రమే పాల్గొంటే ఫుట్‌బాల్ పోటీల్లో 32 జట్లు తలపడుతున్నాయి. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఖతార్ ప్రపంచకప్‌కు తొలిసారి ఆతిథ్యం వస్తోంది. తొలిమ్యాచ్ ఈక్వెడార్‌జట్టుతో ఖతార్‌జట్టు తలపడుతుంది. ఆతిథ్యదేశం హోదాలో ఖతార్‌ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. మొత్తంగా ఏడు అత్యాధునిక స్టేడియాలను ఖతార్‌నిర్మించింది. 32 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో యూరోకప్ ఛాంపియన్ అయిన ఇటలీ అర్హత సాధించలేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కెరీర్ చరమాంకంలో ఉన్న పోర్చుయగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోతోపాటు అర్జంటీనా స్టార్ లియోనెల్ మెస్సీకి ఇదే చివరి ప్రపంచకప్ అయ్యే అవకాశం ఉంది. రిటైర్మెంట్‌కు ఇద్దరూ చాలా సమీపంలో ఉన్నారు. దాంతో వీరు తమ చివరి ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనచేసి జట్టు విజయంలో కీలకపాత్రపోషించాలన్న పట్టుదలతో ఉన్నారు. ఇక టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఫ్రాన్స్ బరిలోకి దిగుతోంది. ఈసారి మాత్రం టైటిల్‌ఫేవరేట్‌గా బ్రెజిల్ రంగంలోకి వస్తోంది. బ్రెజిల్‌తోపాటు ఇంగ్లండ్, స్పెయిన్, అర్జంటీనాలు టైటిల్ పోరులో పోటీపడుతున్నాయి. 20వ తేదీ భారత కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు ప్రారంభం అవుతాయి. తర్వాతరోజునుంచి రోజుకు మూడు నాలుగు మ్యాచ్‌లు జరుగుతాయి. ఫైనల్ పోటీలు డిసెంబరు 18వ తేదీ జరుగుతుంది.

## ఐసిసి ఛైర్మన్‌గామళ్లీ గ్రెగ్‌బార్క్‌లే



**మెల్‌బోర్న్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా న్యూజిలాండ్‌కు చెందిన గ్రెగ్‌బార్క్‌లే మరోసారి ఎన్నికయ్యాడు. శనివారంజరిగిన ఐసిసి సర్వసభ్య సమావేశంలో కొత్తఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. ఈ పదవికోసం జింబాబ్వే క్రికెట్‌బోర్డు ఛైర్మన్ తవెంగ్వా ముకుహ్లాని కూడా పోటీపడ్డారు. అయితే చివరిలో ఆయన ఐసిసి రేసునుంచి తప్పుకున్నారు. దాంతో గ్రెగ్ బార్క్‌లే ఎన్నిక ఏకగ్రీవంగాముగిసింది. ఆయన ఈ పదవిని చేపట్టడం వరుసగా రెండోసారి. ఈ పదవిలో గ్రెగ్‌బార్క్‌లే రెండేళ్లపాటు కొనసాగుతాడు. గ్రెగ్ బార్క్‌లే 2020 నవంబరులో తొలిసారి ఐసిసి ఛైర్మన్‌గా పగ్గాలు చేపట్టారు. బిసిసిఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ ఐసిసి ఛైర్మన్ అవుతాడని అంతా భావించారు. అయితే గతనెలలో గంగూలీ అనూహ్యంగా బిసిసిఐ పదవిని కోల్పోవడం తర్వాత జైషాకు గంగూలీకి గ్యాప్‌పెరగడంజరిగింది. గంగూలీ ఐసిసి పదవిరేసులో లేదని కూడా ప్రకటించారు. పలితంగా గ్రెగ్ బార్క్‌లే మరోసారి ఛైర్మన్ కావడానికి లైన్‌క్లియర్ అయింది.

ఐసిసిలో మొత్తం 17 క్రికెట్‌బోర్డులకు సభ్యత్వం ఉంది. గ్రెగ్‌బార్క్‌లే ఏకగ్రీవం అనుకున్న తరుణంలో ఊహించని విధంగా తెవంగ్వా ముకుహ్లాని ఛైర్మన్‌రేసులోకి వచ్చాడు. ధనికబోర్డు బిసిసిఐతోపాటుక్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ అండ్ వేల్స్‌క్రికెట్‌బోర్డులు బార్క్‌లేకు మద్దతిచ్చాయి. అదేసమయంలో ఆఫ్ఘనిస్తాన్, ఐర్లాండ్, ఎలంక, జింబాబ్వేబోర్డులు తెవంగ్వాకు మద్దతిచ్చాయి. ఇక న్యూజిలాండ్, పాకిస్థాం, బంగ్లాదేశ్, వెస్టిండీస్ బోర్డులు తటస్థంగా నిలిచాయి. చివరకు బిసిసిఐ, ఇసిబి, సిఎల మాటే నెగ్గింది. చివరినిమిషంలో తవెంగ్వా రేసునుంచి తప్పుకున్నారు.

## టి20 ఫైనల్‌కు మారిన ఐసిసి రూల్స్

### వర్షం వస్తే పది ఓవర్లకు కుదింపు

### వరుణుడు తగ్గకుంటే రెండుజట్లూ విజేతలే

**మెల్‌బోర్న్:** క్రికెట్ ఫాన్స్ నెలరోజులనుంచి ఎంజాయ్‌చేస్తున్న టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో వర్షం కురిసే అవకాశం ఉండటంతోమ్యాచ్ నిబంధనలు కూడా సవరించేందుకు ఐసిసి యోచిస్తోంది. ఆదివారం పాకిస్థాన్ ఇంగ్లండ్‌జట్లమధ్య జరిగే ఫైనల్‌లో విజేతపైనే ఉత్కంఠ నెలకొన్న తరుణంలో వర్షం వస్తే పరిస్థితి ఏమిటన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఫైనల్‌మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉందని వర్షం పడే సూచనలు 85శాతం ఉన్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. నాకౌట్ దశలో జరిగే మ్యాచ్‌లకు రిజర్వ్‌డేను కేటాయిస్తారు. దీనితో ఫలితం వచ్చే అవకాశాలుంటాయి. రిజర్వ్‌డేకూడా వర్సంలో కొట్టుకుపోతే అప్పుడు ఇరుజట్లను సంయుక్త విజేతగా ప్రకటిస్తారు. అలాగేచేస్తే ఇప్పటివరకూ టి20ప్రపంచకప్‌పై ఉన్న జోష్ తగ్గుతుంది. దీనివ్ల టోర్నీ చివరిలో కళతప్పినట్లవుతుందని భావించిన ఐసిసి శనివారం ఫైనల్‌మ్యాచ్‌కోసం నిబంధనలు సవరించింది. ఈరూల్స్ కేవలం మ్యాచ్‌కే పరిమితం. ఐసిసి సవరించిన రూల్స్‌లో రిజర్వ్‌డే రోజు వర్షం తగ్గకపోతే మరో రెండుగంటలు అదనంగా కేటాయించారు. ఈ రెండుగంటలు ఎలాంటి వర్షం లేకుంటే పది ఓవర్ల మ్యాచ్‌ను నిర్వహించి విజేతను ప్రకటిస్తారు. అదికూడ ఆసాధ్యపడకపోతే ఇరుజట్లను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారని ఐసిసి వెల్లడించింది. వర్షం అడ్డంకి ఉన్నా సాధ్యమైనంతవరకూ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించాలనే పట్టుదలతో ఉన్నామని, వర్షంతో మ్యాచ్ జరక్కపోతే 14న మ్యాచ్‌కొనసాగిస్తామని, అప్పటికీ వర్షం కొనసాగితే మరో రెండు గంటలు అదనంగా ఇస్తామని, అప్పటికీ ఫలితం లేకపోతే ఇరుజట్లను విజేతలుగా ప్రకటిస్తామని టోర్నీ నిర్వహకులు చెప్పారు.

## ద్రవిడ్‌కు రెస్ట్, కోచ్‌గా లక్ష్మణ్



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ సిరీస్‌నుంచి భారత్‌నిష్క్రమించిన నేపథ్యంలోకోచ్‌రాహుల్ ద్రవిడ్ విశ్రాంతి తీసుకోనున్నారు. వెల్లింగ్టన్‌వేదికగా ఈనెల 18నుంచి న్యూజిలాండ్‌తోజరిగే మూడు టి20 మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌కు ఆయన దూరంగా ఉన్నారు. ఆయన స్థానంలోమాజీక్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తారు. జాతీయ క్రికెట్ అకాడమి నిర్వహిస్తున్న లక్ష్మణ్ గతంలోకూడా భారత్‌క్రికెట్‌కు తాత్కాలిక కోచ్‌గా వ్యవహరించారు. ఈ ఏడాది ప్రనారంభంలో జరిగిన ఐర్లాండ్, జింబాబ్వే సిరీస్‌లకు గతనెలలో దక్షిణాఫ్రికాతోజరిగిన వన్డే సిరీస్‌లకు కోచ్‌గాపనిచేసిన అనుభవం ఉంది. ఫిబ్రవరిలో అండర్19 ప్రపంచకప్‌సాధించిన జట్టుకు లక్ష్మణ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. న్యూజిలాండ్ సిరీస్ ముగిసాక లక్ష్మణ్ కోచ్ బాధ్యతలనుంచి వైదొలుగుతారు. నవంబరు 30 న్యూజిలాండ్‌తోమూడో వన్డే పూర్తిచేసుకునేభారత్ వెంటనే బంగ్లాదేశ్‌కువెళుతుంది. డిసెంబరు నాలుగు నుంచి ఆ జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్ ఆడుతుంది. మరోవైపు ద్రవిడ్‌తోపాటు కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, కెఎల్‌రాహుల్ కూడా న్యూజిలాండ్ సిరీస్‌కు దూరంగా ఉన్నారు.

# వాణిజ్యం

## చందా కొచ్చర్‌కు బాంబే హైకోర్టు షాక్


**ముంబై, నవంబరు 12:** బాంబే హైకోర్టులో ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్‌కు ఎదురు దెబ్బ తగిలింది. పదవీ విరమణ తర్వాత కొచ్చర్ వేసిన పిటిషన్‌ను బాంబే హైకోర్టు నిరాకరించింది.

అంతేకాకుండా 2018లో ఆమె సంపాదించిన 6.90 లక్షల షేర్ల విషయంలో జోక్యం చేసుకోవద్దని జస్టిస్ ఆర్ఐ గహ్లా సింగిల్ బెంచ్ కొచ్చర్‌ను కోరినట్లు పిటిఐ నివేదించింది. దీంతోపాటు గతంలో ఆమె ఏదైనా షేర్లకు సంబంధించి ట్రాన్సాక్షన్, ఇతర వ్యాపార లావాదేవీలు నిర్వహించి ఉంటే, ఆరు వారాల్లోగా అఫిడవిడ్ సమర్పించాలని గహ్లా అన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ చాగ్లా మాట్లాడుతూ కొచ్చర్ రాజీనామా సమయంలో వెల్లడించని వాస్తవాలు ఇతర అంశాలపై పూర్తి అవగాహన బ్యాంకుకు లేదన్నారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించిన వాస్తవాలు విచారణ నివేదిక అందించిన తర్వాత మాత్రమే వెల్లడయ్యాయని అన్నారు. కాగా ఐసిఐసిఐ కుంభకోణంలో చందాకొచ్చర్ విడియోకాన్ గ్రూప్‌నకు 3,250 కోట్ల రూపాయల రుణం మంజూరులో క్విడ్‌ప్రోకో ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. విడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కు చందాకొచ్చర్ నేతృత్వంలోని బ్యాంకు ప్యానెల్ మంజూరుచేసిన 300 కోట్ల రూపాయల రుణ మొత్తంలో రూ.64 కోట్లు విడియోకాన్ ఇండస్ట్రీస్ నువవర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బదిలీ అయినట్లు ఇడి ఆరోపించింది. ఈ



కేసులో ఆమె భర్త దీపక్‌కొచ్చర్‌పై మనీలాండరింగ్ కింద కేసులు నమోదయ్యాయి. 2019లో సిబిఐ కేసు నమోదు చేయగా 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కూడా కేసు నమోదు చేసింది.

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ




**ముంబై, నవంబరు 12:** బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం ఎంతో మందికి నమ్మకమైన పొదుపు సాధనం అని నిస్సందేహంగా చెప్పొచ్చు. సమీపంలోనే బ్యాంకు శాఖకు వెళ్లి డిపాజిట్ చేసుకోవడమే కాకుండా, అవసరమైనప్పుడు వెంటనే వెళ్లి తీసుకోగల సౌలభ్యం ఎక్కువ మందికి అనుకూలం. ఇప్పుడు ఆన్‌లైన్ లోనూ డిపాజిట్ చేసుకోవడం, రద్దు చేసుకోవడాన్ని చాలా బ్యాంకులు అనుమతిస్తున్నాయి.

ఎక్కువ వడ్డీరేట్లు ఏ బ్యాంకుల్లో ఉన్నాయో చూద్దాం. డిసిబి బ్యాంకు రెండేళ్ల డిపాజిట్‌పై అత్యధికంగా 7.50శాతం ఆఫర్‌చేస్తోంది. బంధన్ బ్యాంకు 7శాతం, సిటీ యూనియన్ బ్యాంకు 7శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 7శాతం, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 6.95శాతం వార్షిక వడ్డీరేటును అందిస్తున్నాయి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద ఒక యేడాదిలో రూ.1.5 లక్షల ఆదాయంపై పన్ను లేకుండా చూసుకోవచ్చు. కాకపోతే ఈ మొత్తాన్ని చట్టంలో పేర్కొన్న సాధనాల్లో ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రయోజనంతో కూడిన ఐదేళ్ల ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్‌డిపాజిట్లను దాదాపు అన్ని బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయి. కాకపోతే ఐదేళ్ల వరకు ఈ డిపాజిట్‌ను వెనక్కి తీసుకోవడానికి అనుమతి ఉండదు. డిసిబిబ్యాంకు 7.25శాతం, సిటీ యూనియన్ బ్యాంకు 7శాతం, ఏయూఫైనాన్స్ బ్యాంకు 6.95శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 6.75శాతం, ఎస్ బ్యాంకు 6.75శాతం చొప్పున ఐదేళ్ల ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డిలపై వార్షిక రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. కాకపోతే ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఏవైనా కానీ, వాటిపై రాబడి పన్ను పరిధిలోకి వస్తుంది. ఇక ఆర్‌బిఐ నియంత్రణల పరిధిలోని ఏ బ్యాంకు సంక్షోభంలో పడినా, ఒక్కో డిపాజిట్ దారునికి ఒక బ్యాంకు పరిధిలో రూ.5 లక్షలు బీమా కింద వస్తుంది.

## న్యూఢిల్లీ, నవంబరు 12: అదానీ ఓపెన్ ఆఫర్‌కు కొత్త తేదీ ఖరారు !

**న్యూఢిల్లీ, నవంబరు 12:** ఎన్డీటివిలో 26శాతం వాటాల కొనుగోలుకు సంబంధించిన ఓపెన్ ఆఫర్ కొత్త తేదీలను అదానీ గ్రూప్ స్టాక్ ఎక్ఛేంజీకి సమాచారమిచ్చింది. నవంబరు 22న ఈ ఓపెన్ ఆఫర్ ప్రారంభమై డిసెంబరు 5న ముగియనుంది.



అక్టోబరు 17న ప్రారంభమై నవంబరు 1 వరకు ఓపెన్ ఆఫర్ ముగియాల్సి ఉంది. ఎన్డీటివి ప్రమోటర్లకు చెందిన ఆర్ఆర్‌పిఆర్‌కు గతంలో విశ్వప్రదాన్ కమర్షియల్ ఇచ్చిన రుణాన్ని వాటాలుగా మార్చుకుంటున్నట్లు తెలిపింది. వాటాలుగా మార్చుకునే విషయంపై ఎన్డీటివి ప్రమోటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై రెండు గ్రూపులు సెబి, ఆదాయపు పన్ను శాఖ వరకు వెళ్లాయి. చివరికి అదానీ సంస్థకు లైన్ క్లియర్ అయింది. దీంతో 26శాతం వాటాలను దక్కించుకునేందుకు ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఈ క్రమంలోనే తాజా తేదీలను అదానీ గ్రూప్ స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియచేసింది. రూ.4 ముఖ విలువ కలిగిన 1.67 కోట్ల షేర్లను కొనుగోలు చేయనున్నట్లు జెఎం ఫైనాన్షియల్ తెలిపిది. ఒక్కో షేరు ధరను రూ.294గా నిర్ణయించారు.

## బులియన్ మార్కెట్ కళకళ


**ముంబై, నవంబరు 12:** దేశీయ బులియన్ మార్కెట్లలో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.400, 24 క్యారెట్లు రూ430 మేర



పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.49,050గా నమోదు కాగా, 24 క్యారెట్ల ధర రూ.53,510గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధరరూ.48,200, 24 క్యారెట్ల ధర రూ.52,580గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.48,350, 24 క్యారెట్ల ధర రూ.52,750గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,200, 24 క్యారెట్లు రూ.52,580గా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,630, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,200, 24 క్యారెట్లు రూ.52,580గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,200, 24 క్యారెట్ల ధర రూ.52,580ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.48,320, 24 క్యారెట్లు రూ.52,610ల మేర పలుకుతోంది. వడోదరలో 22 క్యారెట్లు రూ.48,230, 24 క్యారెట్లు రూ.52,610, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.48,250, 24 క్యారెట్లు రూ.52,630, జైపూర్‌లో 22 క్యారెట్లు రూ.48,350, 24 క్యారెట్లు రూ.52,750 మేర పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్లు రూ.48,350, 24 క్యారెట్లు 52,750 రూపాయలుగా, కోయంబత్తూరులో 22 క్యారెట్లు రూ.49,050, 24 క్యారెట్లు రూ.53,510 మేర ఉంటోంది. మధురైలో 22 క్యారెట్లు రూ.49,050, 24 క్యారెట్లు రూ.53,510, విజయవాడలో 22 క్యారెట్లు 48,200 రూపాయలుగా, 24 క్యారెట్లు 52,580 రూపాయల మేర నమోదైంది.

## 31% పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

**న్యూఢిల్లీ, నవంబరు 12:** కేంద్ర ప్రభుత్వ మొత్తం ప్రత్యక్ష పన్ను వసూళ్లలో విపరీతమైన పెరుగుదల నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 10 నవంబరు 2022 వరకు గణాంకాలను విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 31శాతం పెరుగుదల ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబరు 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 31శాతం పెరిగి రూ.10.54 లక్షల కోట్లకు చేరుకున్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్నులో మెరుగైన పనితీరు ఈ వృద్ధికి దోహదపడిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రీఫండ్‌ల సర్దుబాటు తర్వాత నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.8.71 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో వ్యక్తిగత, కార్పొరేట్ ఆదాయపు పన్ను ఉంటుంది. సాధారణ బడ్జెట్‌లో యేడాది మొతానికి నిర్దేశించిన లక్ష్యంలో ఇది 61.31 శాతం. ఏప్రిల్ 1 నుంచి నవంబరు 10 మధ్య కాలంలో రూ.1.83 లక్షల కోట్ల విలువైన రీఫండ్‌లు జారీచేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. నవంబరు 10 వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు స్థూల వసూళ్లు రూ.10.54 లక్షల కోట్లు. గతయేడాది ఇదే కాలంలో స్థూల వసూళ్లతో పోలిస్తే ఇది 30.69 శాతం ఎక్కువ. స్థూల కార్పొరేట్ పన్ను, వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు వరుసగా 22.03 శాతం, 40.64శాతం పెరిగాయి.




## పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా..



**ముంబై, నవంబరు 12:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి స్థిరంగా ఉంది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 95.78 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర 88.86 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రూడాయిల్ ట్రేడింగ్ తగ్గుముఖం ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు శనివారం పెట్రోల్ డీజిల్ ధరలను జారీచేసింది. ఢిల్లీలో పెట్రోల్ లీటరు ఒక్కింటికి రూ.96.72, డీజిల్ ధర రూ.89.62పైసలుగా నమోదైంది. ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35కు తగ్గింది. అదేవిధంగా డీజిల్ ధర రూ.97.28 నుంచి రూ.94.28కి చేరింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89లుగా ఉండగా, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్‌ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82గా నమోదైంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04గా ఉండగా, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర 96.67రూపాయలుగా నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.